శ్రీ

సునందనీపరిణయ నాటకము

ఇది

బళ్ళారిలో వకీలుగానుండిన

కీ. శే. బ్రహ్మశ్రీ కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడినది.

కే. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

నాల్గవ కూర్పు.

బళ్ళారి.

ఆంధ్రాముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1924

వెల రు. 1—4—0

జ్ఞాపిక.

ఈ గ్రంథము "పురాశాభంగమును గలిగింతును." అనునీతిం దెలియఁజేయుం గాత్రన పురాశాభంగమనియు, సునందనియొక్క పరిణయ వృత్తాంతమును దెలుపుటచే సునందనీపరిణయ మనియుఁ బేర్కొనంబడియె. గ్రంథశీర్షికయందుఁ గథా ప్రారంభమునకుఁ బూర్వమున మొదటిపేరును, కథాప్రవేశ మయినపిదప గ్రంథాంతమువఱకును రెండవపేరును జూడఁగలరు. కావున నా రెండు నీగ్రంథమునకుఁ బర్యాయ నామము లని తెలియవలయును.

ప్రతాపుఁడు	=	కళింగదేశపురాజు.
జయదేవి	=	[illegible]ని భార్య.
సునందని	=	ప్రతాపుని కూఁతురు
జయపాలుఁడు	=	ప్రతాపుని కొమారుఁడు.
సుమతి	=	ప్రతాపుని మంత్రి.
ఉగ్రసేనుఁడు	=	ప్రతాపుని సేనాధిపతి.
కుబేరుఁడు	=	సుమతి కుమారుఁడు.
జయమాలి	=	సుమతి కూఁతురు.
కలకంఠి	=	సునందని చెలికత్తె.
మంగళాంగుఁడు	=	అంగదేశపు రాజు.
సుదేవుఁడు	=	మంగళాంగుని కొమారుఁడు.
మణికంధరుఁడు	=	మంగళాంగుని మంత్రి.
వామనాచార్యులు	=	పురోహితుఁడు.
చండోఁడు కాముగాఁడు కోపిగాఁడు	}	ఎఱుక దొంగలు
చంచోఁడు వెఱ్ఱోఁడు పిచ్చోఁడు	}	ఘాతుకులు.
జీవాజిసింగు రామసింగు లక్ష్మణసింగు ప్రతాపసింగు	}	భటులు.

ARGUMENT.

Pratapa, king of Kalinga, with his wife Jayadevi, with Jayapala his son, Sunandini his daughter, and with Sumati his minister goes a-hunting. Sumati, a veay avaricious villain has been long plotting, to do away with Pratapa's dynasty and himself become the ruler. For this end he had procured the Services of Ugrasena, the commander-in-chief who had promised to work hand in glove with the minister, as he (Ugrasena) was madly in love with Jayamali. Sumati's daughter whom Sumati used as a bait for Ugrasena. Now in the Forest, Sumati with the help of Ugrasena has Jayapala, the son of Pratapa, kidnapped. Jayapala is ordered to be murdered. But Just at the nick of time some dacoits come upon the scene and liberate him. To the mourning Pratapa and Jayadevi, Sumati preaches the hollowness of mundane pleasures, and works upon their feelings, so cleverly as to make them resolve to abnegate their kingdom in favour of Sunandani and themselves to do penance in the Forests. The villainous minister returns to the Capital with Sunandani and schemes an ingenious plot. He instructs his son Kubera to court Sunandani and thus he hopes to change the dynasty to his own line. But it always the unexpected that happens. Sunandini spurns the advances of Kubera and while recreating herself in the suburbs of the town, finds a handsome prince sleeping under the shade of a tree. The prince was, " Sudeva " of Anga country, who had travelled to very near the limits of the Kalinga capital on a wild goose- chase and was taking rest. Sudeva wakes up to find a beautiful damsel staring at him. Cupid enters then and the lovers exchange confidences. Sunandini relates the story of her missing brother and her parents pining in the Forest. Sudeva promises to find out her brother and sets out on that enterprise. All these proceedings are witnessed by Sunandini's play-mates who had come along with Sunandini and who were watching Sunandini hidden in a clump of trees. Jayamali was one of the playmates and she falls in love with Sudeva at sight of his handsome appearance and directly resolves to win her object through her scheming father. Now the plot thickens around our villainous Sumati. He has to contend against unexpected factors. His scheme through Kubera had proved futile. Sunandini had come across Sudeva another prince, whom his daughter was bent upon

winning for herself. In this fix he orders the ever faithfull " Ugrasena " to catch hold of Sudeva and imprison him which is done. Now another section of the party sent to capture "Sudeva" come upon Jayapala (who was wandering in the Forests unable to find his way home) mistake him for Sudava and imprison him also " Sunandini, " seeing that her lover had not returned at the appointed time is heart-broken and voluntarily leaves the kingdom and goes in search of him. Now a horrible idea strikes our minister. He resolves to starve Sunandini in the Forests which news, he argues, would certainly hasten the death of the son-bewailing pratapa. This he believes would place the kingdom in his own hands. Secondly he hopes to acquire the Anga country also, by coercing the imprisoned Sudeva to marry his daughter. But there was "Ugrasena" an unpleasant obstacle. So he orders some ruffians to intoxicate him and mutilate him in a Farest which is done. But Providence again fools all the Minister's attempts. Sunandini in the robe of a hermit wandering in the Forests come across the mutilated and fast expiring Ugrasena and hears from his lips the deep treachery of Sumati and all his deeds. So she comes to know that Sudeva was imprisoned in the Kalinga capital itself and runs up there. In the meentime the ruffians who had been ordered to murder Jayapala and who had not done so carry the news to Pratapa after a long time. Pratapa returns to his capital. Just then "Sunandini" in the garb of a sanyasi also arrives. Sumati's whole treachery is revealed and he is duly punished—avarice is defeated—Sudeva and Jayapala are set free and Sunandini is given in marriage to Sudeva.

ఈ నాటకమాడను 7-8 ఘంటల కాలముపట్టును. ఇప్పటి కాలమువారికి 4-5 ఘంటలకం పైన హెచ్చుగ నాటకము లాడుట సహ్యమని తోఁచదు గనుక యీక్రిందవివరించిన రీతిగ నాతనగుదు, మూడవయాంకములోనుండు 1-వ రంగమున్ను పంచమాంకమునందలి నాల్గవరంగమున్ను కొంతతగ్గించు కొనవచ్చును. కొన్ని పద్యములు వదలనగును.

సూత్రధారుఁడు: దేవతాప్రార్థన.

ప్రథమాంకము.

రంగము 1. అరణ్యమునందు ప్రతాపుని సుతుఁడగు జయపాలుని దొంగ లెత్తుకొని పోవుచున్నారు.
(నిశ్శబ్దముగ జరుగును)

రంగము 2. జయపాలుఁడు కానరామి, తలిదండ్రులగు ప్రతాపుడు జయదేవియున్ను అత్యంతమైన దుఃఖమునొందుచున్న సునందనియున్ను విలపించుచుండ, వారి మంత్రియగు సుమతి వారికి వేదాంత బోధచే

శించును. ప్రతాపపురాధీశుడయిన సునందునికి రాజ్యపట్టంబుగట్టుమని యానతిచ్చి, సుమతి, సునందనితో రాజ్యమునకుఁబంపి తాను తన భార్యతో తపస్సు చేయుటకు నరణ్యమునకు వెడలును.

రంగము 3. సుమతి తన బుద్ధిబలముతో రాజును కానసంబునకుఁబంపితినని యుప్పొంగుచు, తనకొమారు డయిన కుబేరునకును రాజపుత్రి యయిన సునందనకిని వివాహమొనర్చి రాజ్యము తానే పరిపాలింపవలెనని దురాలోచన చేయుచుండును. సుమతికిని కుబేరునకును జరిగిన పరిణయ సంభాషణ. కుబేరుఁడు తన్ను సునందని కొంటుల నయిన మోహించి వరించులాగొనరించె దనని తండ్రికి మాటయిచ్చి పోవును.

ద్వితీయాఙ్కము.

రంగము 1. ఎఱుకలు ఒక లుబ్ధకునికినిదోఁచి యడవిలో దోఁచినధనముఁబంచుకొనుచుండ 'బాలుని రోదనధ్వని వినిపించును. అది యేమయినది చూడ నాయెఱుకలు పరుగిడుదురు.

రంగము 2. ఘాతకులు జయపాలునిఁజంప యత్నించుచుండగా ఎఱుకలు నివారించి జయపాలునిఁ దాముగొనిపోదురు.

రంగము 3. ప్రతాపపురి సేనాధిపతియయిన యుగ్రసేనుఁడు మంత్రి కూఁతురయిన జయమాలిని మోహించి యా మంత్రి చేయు రాజద్రోహములకు సాహాయ్యపడితినని తనభుజబలము యెంతటి కార్యమైనను నిర్వహించుననియు “తనతండ్రికిఁగాను సేనొనరించితినని” జయమాలి తన్ను త్వరగమే వరించుననియు దానిం జాడఁబోవలెనని మాటలాడుచు మంత్రి మందిరంబునకుఁబోవును.

రంగము 4. జయమాలి తాను తనమామయులచే చేయరానిపనులు ఉగ్రసేనునితో చేయించితినని వాని నప్పుడే నిరాకరించుటకు తగదని మాట లాడుచుండ ఉగ్రసేనుఁడు ప్రవేశించును. వారిరువురకు నయిన సంభాషణ.

రంగము 5. సునందని తనతమ్ముఁడు దొరకమికిని తన తలిదండ్రులకు సంభవించిన దుఃఖమునకును చింతించుచుండ కుబేరుఁడు ప్రవేశించి తన్ను పెండ్లిచేసికొనుమని వేడును, సునందని వానినిఁ దప్పించుకొని పోవును. కుబేరుఁడున్మాదుఁడై ప్రేలుచు వెళ్ళిపోవును.

తృతీయాఙ్కము.

రంగము 1. సుదేవుఁడను అంగదేశపు రాజకొమారుఁడు వేటలో దోవతప్పి ప్రతాపపురి పట్టణమునందలి యుపవనమున విశ్రమించి నిద్రించుచుండును. వనవిహారము సేయుచున్న సునందని కొకవిధ మయిన మనోవికారంబు గలుగును. సునందని తన చెలికత్తెల కా సమాచారంబు దెలుపక యేకదేశంబపేక్షించి పోవును. జయమాలి కలకంఠులు ఒక పొదరింటిలో దాగి సునందని చర్య చూచుచుందురు. సునందని తనకుగలిగిన మారవికారంబునకు చింతించుచు చెట్టుక్రింద పరుండిన సుదేవునిఁజూచి మోహించును. వారిరువురి సంభాషణ. సునందనీ వ్యసన వృత్తాంతంబు విని సుదేవుఁడు తానెటులనయిన జయపాలుని పోకడవృత్తాంతంబు ఆరునెలలకో ఆరుదినములకో తెత్తునని సునందనికి మాటయిచ్చిపోవును. పొదరింటిలో దాగిన జయమాలి

సుదేవునిజూచి మనమున మోహించి దానిని వెలిపేయక సునందనిని గలసికొని మాటలాడుచు మందిరంబునకు వెళ్ళెను.

రంగము 2. జయమాలి సుదేవునిపై మోహముపట్టలేక ప్రలాపించుచు తనతండ్రికి వనమందు జరిగిన సకలవృత్తాంతంబు తెలియఁజేయుచు సుదేవునకు దన్నిచ్చి వివాహము సేయుమని వేడికొనును. సుమతి ప్రయత్నించెదనని చెప్పిపోవును.

రంగము 3. సుమతి ఉగ్రసేనుని పిలిపించి సుదేవుని వృత్తాంతంబు తెలిపి వాఁడు జయపాలుని వెదక ప్రయత్నింపనటుల చేయుటయెట్లని యాలోచించును.

చతుర్థాంకము.

రంగము 1. సుదేవుఁడరణ్యములో నలసి నిద్రించియుండ ఉగ్రసేనుని భటులగు రాజసింగ్, ప్రతాపసింగనువారు వానిని బట్టికొనిపోయి చెఱనుంతురు.

రంగము 2. జయపాలుఁడు తన్ను సాకిన యెఱుకలను తప్పించుకొని అడవిలో నిద్రించుచుండ మఱికొందఱు ఉగ్రసేనునిభటులు జీవాజిసింగు లక్ష్మణసింగనువారు జయపాలునిజూచి సుదేవుఁడు వాఁడేయని పట్టుకొనిపోయి చెఱనుంతురు.

రంగము 3. సునందని సుదేవునకై చింతించి గడువుమీఱెనని యడిని సుదేవుని వెదకుటకై సన్యాసి వేషంబునఁబోవుట నిర్ధారించును.

రంగము 4. సుమతి తనబుద్ధిబలముచే నన్నియు సాధించితినని గర్వించి తనరహస్యములన్నియుఁ దెలిసిన యుగ్రసేనుని చంపు మాటలాడును.

పంచమాంకము.

రంగము 1. చెఱకావువారు జయపాలునిఁజూతురు. తామానాఁడు ఆ బాలుని ఎఱుకలకిచ్చి చంపితిమని ఉగ్రసేనునకు అబద్ధములు చెప్పితిమి వాఁడిది తెలిసినచో తమ్ము ప్రాణముతీయునని భయపడి అడవిలో తపస్సుచేయుచుండు ప్రతాపునకా సమాచారంబు దెలుప అతఁడు ఉగ్రసేనునిఁజంపి తము రక్షించునని నిర్ధారించి ప్రతాపునివద్దకుఁబోయి యతనిని పిలుచుకొని రాను వెళ్లుదురు.

రంగము 2. సుమతి ఉగ్రసేనుని ఖడ్గనరికించి అడవిలో త్రోచిపోవును. ఉగ్రసేను డలుచుచుండును. సన్యాసి వేషముధరించిన సునందని వానికి నీరిచ్చి యూఱడింప ఉగ్రసేనుడు మంత్రిమాటలు విని రాజునకు తానొనరించిన ద్రోహంబులన్నియుఁ వ్రాసియిచ్చును. దానిఁగొని సన్యాసి పట్టణముఁ జేరఁబోవును.

రంగము 3. సుమతి నిద్రించి పలవరించుచు మరల లేచుచు వెఱ్ఱికలలుగాంచును.

రంగము 4. ప్రతాపుఁడు తనసభలో మంత్రితో మాటలాడుచుండ సన్యాసి వచ్చును. కొన్నిమాటలాడి ఉగ్రసేనుని జాబిచ్చును. దానిని సుమతి చదవలేక క్రిందపడును. సుమతి కాలుసేతులు ఖండించవలెనని రాజు సెలవిచ్చును. చెఱనుండి సుదేవుని విడిపింపనాఁడు సభకువచ్చును. దురాశయొవరికిఁ గూడదని సుమతి హితవచనము చెప్పి తనశిక్షయనుభవింప వెళ్లిపోవును.

"సునందనీ సుదేవుల వివాహము"

శ్రీరామసాహాయ్యము.

కృతికర్తసేయు దేవతాప్రార్థన.

శా. "శ్రీరాముని చేతి, చారుగలియుర్, శ్రీమింపనూంగాటి, మే
తొ రా వాగముతే!" యటన్న; "నిల, నూరా, మీమనం తెంతయుం,
కోరామిం గను మించి వాగములగ్రిం లో;" యంచు మేలంబుగా
సారాముని యాడ, నవ్వివారి చే నర్హాంతము స్తోత్రంబగా.

పుష్పమాలికాబంధము.

చ. బాకపతపోరహారకుత! యతుయ! పల్లవమానసా! శ్రీ
కాంత! మురిహారి! దీనయున్, యవ్యయ! కోరితి; నీతి ఖ్యాతిగా.
నరవ! కసేర! వారధన పద్రపవాక్కులు బాలు చేలుగా,
దూరహార! యార నేగ, మునిముఖ్యముతాస్పద! నందనందనా!

నాగబంధము.

చ. నవహరి! ప్రేమ దీనంగను వామది సజ్జనతీమతంబు నే
యుత; వినయా! దయాంరపయా! పకమత్తమహారిలాననా!
వరదమునా! సుధీర! సుము తా! మునివర్ధన! క్షిరతీమ! శ్రీ
ధర! ధారి! మాన మీర, శ్రితదాత! సుబుద్ధి! సుదీనవాహనా!

నాగపాశబంధము

చ. వరరథరాము! శ్రీ! నతదాత! దురత్యయ! శ్రీతిం ప్రోవనా!
సురలరసేర! యా! యజ! తుంబురనభ్య! మహాదినారదా
పటువతిలింతనా! శమితపాతక! నిర్జరనాథ! యా, వరా
శానరము, దినాయమున్, సుచి, మహోమతివర్ధిత! ప్రార తీతి.

రథబంధము.

క. శ్రీవా! రామా! రామా, మానద! చింతింతు దీనుదయమున్ బుద్ధిలో!
నీ పాదపంకజమునిం ప్రోవర; దీనాయా సాంగనారతి! రాగమతీ!

చక్రబంధము.

శా. సత్యశ్రీనిధి! దుష్టశాసన! సురారాధంగదా! సత్వజా!
నిత్యా! నిర్మల! రామనామ! నయదా! నీంగ స్గదే కష్టముల్
గత్యావాస! విశాలఖేదన! మహీగా! ముక్తిదా! సత్ప్రియా!
జాత్యాభాస! హరీ! నిను న్నాగదంగాం జాతుర్యముల్ లేదరా!

గో మూ త్రి కా బం ధ ము.

క. భూరిహార! మునిజనమతిధర! శరణాగతరత! శివశంకరధామా!
వరవరదా! నిను సన్నుతి; స్మరహార! మృగధర! ముకుర! శంకరశివా!

మ. అందరు, ఛాత్రులరు, స్మరించినారు, లాహార్యాదిసత్వాశ్రితక్,
నిజ సార్థ కీ విభుండలంది వినుతి సేవించి చే రందఁగా,
గజశైలావన! నీమహత్వముల సదా గావింపఁగా నేర, యే
విభవంబుల నెన్న శక్యమే, జగతిలో? విశ్వేశ్వరా! ప్రోవరా.

చం ప క మా లి క.

పరశివ ప్రాభవంబు లగుశాస్త్రవిచారులఁ జేరి, పెక్కునా
టితముల విద్యల న్గులతి సారము తెల్ల గ్రహించి మించి, నా
కృతకృతి పరాశ్రయంబిఁ గనుగొనపుసంపద లున్నఁ గాని, మీ
విరచన నిన్ను బ్రాతృపరతిబంధన నిల్పి, నిరంతరంబు చే
విరళ భజింప కున్నఁ, గొవసాగదు గ్రంథ మటన్న, భారతీ!
పరవిని శాస్త్రము ల్చదువ, నజ్ఞనసంగతి మున్న, దైన, చే
పరములు పావనంబవను సై యనఁ జేయఁ గొదంగితిం గృతిశా!
సరసిజగర్భురాణి! నిను సన్నుతి సేసెద; సత్కృపామతిశా
పరగున వచ్చి, వాదుభవసత్క్రియ లందుడు పొచ్చరింపుమక్
పరభవ యుండి, సంతతము పన్నతి నిచ్చుచు నన్నుఁ గాచి, కీ
పరులనువారివాగ్విశేషణాలిము లంటఁగ నీక మాన్పవే;
పరసుధారసం బొలుక, సాకెదు వారసనాగ్రసీమ వా
క్పరణుల గల్గినట్లు, వరసారసలోచన! వాణి! నిల్పవే;
పరశమవర్ణసంకలితశబ్దము లిచ్చుచు నన్నుఁ బ్రోవవే;
కరిసముద్రి న్నతా దశఁతు, శారద! నీతిపిశారదా! నిరుతా.

పం డి తు ల య భి ప్రా య ము.

మండపాక - పార్వతీశ్వర శాస్త్రులవారు :—

శ్రీశర్వుండగుమల్లి నాథకవి కీర్తింతెంచ దేవంశమున
నాథద్రంబగు వంశమందుజనితుండై కీర్తిభూభాగమునా
దిక్కిభాగంబు మనిందుమండఁడగు నతోర్కాలాచలశ్రీనివా
సాభిఖ్యాద్యుఁడనల్పకల్పితకథాత్యంతాద్భుతంబౌ దురా
శాభంగాఖ్యమునంతనీపరిణయాంచన్నాటకంబీద్యమై

కోర్కెల్ భూసురావళి నర్చి ముద్రితముగా సొంపొందఁగాఁ జేసె శ్రీ
ప్రాభాగస్త్యేద్న తిఁగన్న చెన్న భరిలో సంధిల్లి భావంబులే
కీభావంబెవయుంగ సంతసిలి తత్కృత్యోత్తముం బిచ్చె ఏ
ద్యాభోగాంధుసుతక్ష్మవీశ్వరుని తత్కావ్యంబుఁ గన్గొంటి సం
కేథంగింగనుఁ గన్న చెన్నఁ బసునన్నై స్త్రిన్ని రయోనీతులెం
తో భాసిల్లు కవీశ్వరీయులును నవలో వలబుఁ గల్గించె లే
కే భావ్యక్రమునందు నాటకములిట్లే నాటకంబైన నా
నా భావంబులఁ గల్ల వాకథల నానందంబు నొందించె నే
లా భంగంబుల్ గల వెన్ని గ్రంథనను యశోలాభంబెల్లాంబు త
ల్లాభంబెల్ల తెలుఁగులం గవుల కీర్తిసంబుఁ గల్గించు నా
నా భావత్కృప తైక తృష్ణ భిమానాస్యంబు [illegible] సంబు స
త్స్వఛిన్న ప్రతిభాఫలంబు ప్రతిభోయత్తంబు యత్నంబు య
త్నాభోగంబున సర్వభోగములు సంప్రాప్తంబులౌట బ్రమే?
యాభూమీసురుఁ (డాంధ్ర)సంస్కృతచయంబుం డేకాక [illegible]
ప్యోక్షిజ్ఞుండయి న్యాయవాదవిదుదం బొల్పించి బళ్ళారిలో
ద్యోభూషంబటులా ప్రతిష్ఠఫలదుం డై సాహసావంతుండునై
నీభారంబు మమీయనంగరిపు సేనిం బ్రోచు దుర్ [illegible] తం
భూభూరి ద్రవిణంబు పాత్రముల కేయర్పించుచుఁ దుష్టచే
ష్టాభావంబుగ సంచరింపుచు స్వకీయన్యాయవాదిత్వమెం
తో భవ్యంబుగ మిత్రకార్యములు సాధుల్ మెచ్చ సాధింపుచున్
లాభాలాభసమానమానసమునన్ లాలించునంచున్ ప్రభుల్
స్వాభరస్తదసుకార్యసిద్ధి కివరింపం దల్ప్రియాసిద్ధిలో
నే భూతంబులకైన బాధకముగా [illegible] దువారి
డై భాషించుట కైన నేఁడిబుడి లేనట్లుండి యుక్ [illegible]
యాభం ద్వారత్రయంబుల కార్యసిద్ధిఁ జనిధీరుల్ మెచ్చు నట్లుద్యుతం
బా భాసిల్ నిజవాగ్విభూతిస్మృతి సాహాత్మ్యం జెనీపా [illegible] తం
దే భోగంబును లేని యుట్టిచరితం బే గ్రంథమందున్న దో
నా భీష్మ [illegible] లకీర్తి శివమయి మైనా నాజవాక్షోదకం
[illegible] భాగీరథీ తేవఁ బావనరసంబై దేవ దేవాంకితం
[illegible] రత్న్యవళారసమిత్రుఁడ సుప్రఖ్యాతింబో సంగించున
ట్టే భాగ్యంబులయిక్క యిక్కరణి నేర్పేపొంప గల్పింపఁగా
[illegible] భంబెద్దియు లేని చాగ్రకులవేలుక్ లక్షలుద్దార్పఁ [illegible]
శ్రీ [illegible] కి జేకలిట్టి కృతులే చేయింత్రుగా కందుదు
[illegible] భద్రాశ్రితమందపాకకులజా గ్రత్సాంద్రకీర్తి గ్రజు.

దీక్షాస్వప్నదనాజ్ఞభాద్రపదమందీప ద్వయుం పెరిదమిక.

మచ్చ - వేంకటకవి:—

తే. గీ. శ్రీయుతంబుకోలాచలశ్రీనివాస, విరచితంబగునందనీపరిణయంబు
నాటకంబునందితబుధకూటకంబు; హాటకాంబరకృపనందయిదిజవిలీ.

చ. ఇదివఱకెవ్వరోసుకవులిద్ధపుసంస్కృతహాటకభావలం
దుఁదనరునాటకంబులు దెనుంగొనరించిరటంచువిందుమీ
విదితగుణుండువారివలెపేలొకభాషఁదెలుంగొనర్పకిం
పొదవస్వశక్తి నూత్నకృతినుర్వినొనర్చిరుతింపఁజెల్లదే.

చ: అదియునుగాక గ్రంథమునసాతఁడుబంధకవిత్వమింపునన్
బొదలనొనర్చెనీసొగసుముప్పటిహారలనాటకంబులం
బొదవదుగాననీకవికులోత్తముసత్కృతిచేతనాంధ్రభా
ష్యదతికినూత్నభూషణముజొప్పడెనంచుఁదలంచెదన్మదిన్.

సుసర్ల - దక్షిణామూర్తి శర్మ:—

క. శ్రీకోలాచలకులకల, శాకూపారరుపలాప్తచవివితిసొబఁగో
నీకబ్బుము; నామనమిట, వాకొంటివ్విసుముశ్రీనివాసకవీశా.

గీ. సరసుధర్మాభియుక్తముసరసభావ, వివిధవృత్తాళిలలితమువిధిబలప్ర
దత్తకర్మదయఫలనిదానమహిమ, మూర ! కవిశ్రీనివాసనీయదికృతియఁ.

గీ. బుద్ధిరయెంతసుమతిదైవఘటబలంబ, వెంకయ్యుగ్రునిదైవఁగానంతమైన
విధిబలముసకుసమమానె? విశ్వమంది, టంచునీకృతనీలివచించుభళిర !

క సు క నే.

గీ. దేశరాడ్భూషలంగడతేటిసట్టి
వారిసంస్తవమరజెదు దారివిధిరయ
నీకుఁజూపించినట్టులేనీదుబుద్ధి
విద్యమనరణఁజేసెఁగవిశకీర్తిఁ
గోరి "విధిమాయబాఁటగఁజేసితరము" ? ||

రాజామంత్రిప్రగడ భుజంగరావుగారు:—

చంపకమాలామాలిక.

జిలిబిలిముద్దుగుల్కఁగతిఁజిల్కలపల్కులఁ బోల్పదంబులన్
జిలజిల దేనెసోనలనజాల్పడఁగొల్పెదుకోమలార్థముల్
జిలజిలనోమలారఁదెరఁజేరలజాల్గఁగపారసంబులున్
గిలకిలసవ్వలంగులుకు కేళినిజధ్వని తెల్పుభావముల్
బలెబలెయంచుఁదీములఁ బందువుసేయఁగమెచ్చునొప్పుల్
చిలచిలబూవుఁదేనియలఁజిమ్మనగ్రోవినిజిమ్ము ప్రవృత్తులున్
దల తెలవారమేనఁబరు తెమ్మెరలామనిఁగ్రమ్మరీతులన్

పలపలఁ గ్రాలి క్రాఁగినమునుఁ జెక్కుటద్దము జెక్కుటద్దపు పాకముల్
కళకళ జెక్కు బెల్లములకళ్కులఁ జెక్కెడునయ్యలంకృతుల్
కంధులు వెల్లిగొల్లలుగ వర్తిలుమల్లెలజల్లి గయ్యలుల్
కలువులు మానఖండము నెఱా నెఱా సమ మెల్లలుంబులన్
పొలుపులు బాలకీర్తులను ముద్దులమాటలఁ గట్టుకల్పనల్
పలికెడి భావమానములు తాలులనోలలపాడుగానముల్
ఘలుఘలుమంచు మంచు విడుఁ గజ్జెలగజ్జల చెల్వు శాకముల్
పులకలఁ బెంచు సంధులను బొంక ము గుంకముఁ గోరుపంకముల్
వలపులుగుల్కు పల్కులను వన్నెలు చిన్నెలు వన్ను సంధులన్
చెలఁగ సభా సభాసదులుఁ జిత్తరుబొమ్మలరౌత్తునట్లుగా
పాలపడి మాడబాపభినయంబులుసల్పు సదల్పరూపకం
బాలరరచించు చోభరుడు మోసిన చేయి యసంగదో లా
ఫలకుల శ్రీనివాసకవిచాతురి మీరరచించు నాటకం
బులమధు బాలపాచరితమున్ సుఖమంజరి యొకసునందనీ
లలనవివాహమున్ ఆవిలాలసవృత్తి నిలాతివృత్తులన్
జెలియఁగఁ జేరన్నాతిపల చేఁటను వీటును బాదపట్టయో
పలుకుల వేరగానగునె నాటకమున్ రతి నాడలరానులన్
తలపవలంప వారుదులు శామరతంపరలాగ జూపుదిన్
ధరిధరియంతు హేలబ్రరిబాసిలలక్కవరాది చేశరా
జ్యాలపతి రాజమంత్రి ప్రగడావ్వయసార్థకవర్తమానస
త్కులజఘుజంగరావుబహదూర్ జమిదార్ కవిత్రాణి జెర్వెడుఁజా.

గుంటూరు వెంకటసుబ్బరాయ శాస్త్రులవారు:—

సీసమాలిక.

శ్రీకవితావరిపాకభావుకవాక్కు - లైనకోలాచలశ్రీనివాస
శాస్త్రిగారివలనరసభావములమీఱ - రచియింపఁబడినవ్యగ్రంథజాత
మునసుఖమంజరియును సునందనిపరి - ణయమును బాలపనాటకంబు
తనువావిఁజదువు హోనసుపదమునుసుధా - రసధారలనవారిఁ బ్రావుమున్
పదువున వీరరసవహావారవహవారి - యందలిరసములచందమరయ
శృంగారమునుగన్న గంగానుమందుము - న్నంగనలైయుంగలావ్వకున్నె?
కరుణరసముఁ గన్నఁ గోకిలనమవెన్న - కరణినిమదిమున్న కరుగకున్నె?
వీరరసముఁగన్న విరటుకనూజుండు - కోరమెనముగిరి పోరకున్నె?
హాస్యరసముఁగన్న పతిథీరుఁడునుఁబొంగి - పొరలనవ్వునపేలదొరలకున్నె?
రౌద్రముఁగనఁగనరానిమునెలియుంబల్ - నాటిపీరులశిబాల్ మీటకున్నె?

అద్భుతమునుగన్న నలవిభాతయుతిచ్చు - పడిమయూమీఁద బ్రేకియుతయున్నె!
ఘనభయానకముఁగన్న నువాళ్ళగంధైన - దూలదూలలదూరఁబోవటొన్నె?
భీభత్సమునుగన్న భీరువృత్త బృహరాము - తోదనెత్తుటదీవులాడకున్నె?
శాంతరసముఁగన్న నెంతజీవిటుఁడైన - నిమురచ్చరముంబోమునకున్నె?
యనుగతిమితిఁదోఁచెదలరూపకంబుల - యందలిరుచుల చేమందువింత
నాటకోరుచివృత్తులామహాలంకృతు - లాశావ్యకన్యకయంచెకలభ.
నలుగులవియున్నె యంచుఁగొనంబులెంచి - దూచితా, వేతివేంకటసుబ్బరాయ
శాస్త్రిగుంటూరుపురిమిషట్ శాస్త్రిశాల - ప్రథమపండితుఁడిట్టిబ్రస్తుతించు

పుంగనూరు స. వి. సుబ్రహ్మణ్యశర్మ గారు:—

వ॥ తియ్యనితేనెలొలుకు పులకఁదంపుఁ బలుకులంబోలెఁ బవులఁదేలి దీపులబోయతింప వింపుని పలుకులంగోవల మదీయహితంబె యాటుకవులు తమయనుఁగుఁ గమ్మనైమ్మిం గమఁగొని నాటయుంగతయు లరుటయుకాక చదువఁజనువనెమ్మనమ్మును ఘనమ్ముగ సంతసంపు మూర్చిటం దరిఁగోరక తొల్ప్పితోఁగుదుఁ దుమపొదకున్నయది.

నిడుదవోలు సుందరం పంతులవారు:—

వ॥ భావ్యానవద్యగద్యపద్యాత్మికముసు, భావతు పెలాదయమున కాశరంబుకు, దులాళ్యాగరా శేఖవివతులగు సరపాతులకుఁ గర్కుశకీనాశపాశ పద్యకంబునకు భవదీయవిరచిత మందరీ చరితయునాటకము, నందుపైఁ దమపలన నింపొంగ బొందుగాఁ వ్రాయబడిన యుంతన్యాసముసు, భాండాదము పఠంక రించెను. గ్రంథమంతయు సాంతముగఁ జదివితిని. అందలి యుక్తి చాతుర్యమును, దవల్పకల్పనాకౌశ మును, సుగమకథానందర్భసుద్ధియు, జాతుల పదపుంజరంజితరచనా చమత్కృతియు, ముద్రణ ద్వార్థగౌరవ కయ్యావిశేషంబులును, విశేషించి, తమకుంగల లోకానుభవంబును, నారయ వీగ్రంథరాజంబు తన్న మిన్నయని మన్నింపఁదగు వన్నెగల నీతరగతినిఁగోకటున్నదన్న మతినున్నగానెన్నుచున్నాడు. శ్రీనివాస కృతముగుచది శ్రీనివాసము గాకుండునెటు?

బ్రహ్మశ్రీ - శతఘంటము వేంకటరంగ శాస్త్రులుగారు:—

తమరు వ్రేమముగ నాకంద మద్రాసురశాలాధికృపనుగ్మలమునగఁ బంపిన భవద్విరచిత సుందరీ చరితయనాటకము కతిపయదినములకుఁబూర్వము నాకుఁ జేరినయది. కార్యాతి పాతవశమున నావల్ల మును సమగ్రముగఁ జదువనయితి గాకున్నను నక్కడక్కడఁ జూచి స్థాలీపులాకన్యాయమునగ భవదీయ రచనాచమత్కారమున కెంతయునలరితి. చిత్రకవిత్వమును వివిధవృత్తములను అలికపదబంధనంబులైనయు రసోచిత కయ్యాచాతుర్యంబు నివ్వటిల్ల ద్రాక్షాపాకమాధురీధురీణప్రకారంబు పెంపార రచియించుట యందుఁ దమకల వడిన నైపుణ్యముంగని యెంతయు సంతసించుచున్నాఁడను. పాలనాధికార్యసేవంబు నను, న్యాయాధికరణకార్యకాల నిర్వహణంబునను గాలముఁగడపుచుండియుఁ బామాన్యభాష యందింత నేర్పుతు గడించినందు లకీసంతసం బద్భుతా మ్రేడితంబయ్యె.

కోపూరు సుబ్బరామయ్యగారు:—

గ్రంథమంతయూ, వృత్యమప్రాసాంత్యనియమాది మధ్యాంత్యయమకై, భావవాక్యసంఘట్టన, రసప్రాధాన్య, శబ్దస్ఫురణ, ద్విప్రాస, శబ్దచిత్ర, బంధకవిత్వాదులచే, రసికజన మనోరంజకమై విరా

లక్షణ. 19వపుట. (మధురగతిరగడ) అన్వర్థమై అంత్యనియమముచే రాణిల్లెను. 215-వపుట (సీసపద్యము) సర్వతః ప్రాతసీసమని తప్పగ జెప్పనొప్పు. గ్రంథమున్న, ప్రాసప్రాకంబు చేరలేదు, కథ [illegible] మనదగి నీతిబోధకమైయున్నది. నూతనవృత్తప్రయోగముచే ఛందశ్శాస్త్రజ్ఞత వెల్లడి యగుచున్నయది [illegible] సరసించబడినసుకవి ప్రాసంబులను ప్రాసంబులిందు పూజ్యమగుటచే నియ్యది పూజ్యమగుచున్నయది.

HIS HIGHNESS THE RAJAH OF VENKATAGIRI K. C. I. E.,

DEAR SIR,

I am desired by His Highness the Rajah of Venkatagiri K. C. I. E. to acknowledge with thanks a telugu drama nicely composed by you called "సునందనీపరిణయము" which you were kind enough to send him 2 months ago. His Highness went through the work twice carefully. He thinks that this is the first original telugu drama ever came out of the press and he appreciates your work as well as its moral. He says that though he is not a good authority to comment upon such dramatic works, yet the style is very good and the beautiful wording of వృత్తములు it contains will undoubtedly please the audience that attend it. He says on the whole it is a very good work and there is no doubt that it will make a valuable addition to the telugu literature.

అనంతపురం మహాంకాళి నారాయణరావుగారు:—

తే. గీ. మిత్రరత్నమనీవుపంపినకృతిన్న, యమునుజేరంగవచ్చెనిక్కముగనీకు
నవ్వావడితినిరెంటినీయవసరమున, నల్పమైననుకీర్తుగాయనితలంతు.

చ. మొదలుసునందనీకృతిసమున్నత ప్రేమనునీవుబంపగా
[illegible]బంపనువందనంబులకా
మదమునగాదు కార్యభరమున్నదనై మొదలారకుండియా
పిదపవిళంబమాయెననినెచ్చ నయోర్పితి నేమిసేయుదుకా.

క. పాటిగనీవిపుడంపిన, నాటకమే చెల్వుఘనగుణంబున నాకా
కౌటిల్యమోర్చితివని, యోటుతలంపగమహాశయులకె వెగుణముల్.

తే. గీ. ఎఱింగి లిని బాంధవుండనిఱుంతవరకు నిప్పుడెఱింగితినిన్ను మహేచ్ఛగాగ
సహజపాటవమేరువజ్రంపురాయి రావువడినప్పుడేకదారాయిగాదు.

క. పదపద్ధతిలక్షణయుత మది గావున ప్రేలుమదుపవనునై రెమివరికిఁ
దుదప్రదఱ[illegible] ముదలించుమనీక విత్వములుబుధమిత్రా.

తే. గీ. లలిపెనెట్టుఘనులంపరీక్షలకు వేని కేనినిదివతనీయము గానొనర్ప
గావలయువందుపవ్వుడు శేవలంబు న్యాయమొనరించినట్టినాకునంబు.

పెనుగొండ రొద్దం హనుమంతరావుగారు:—

ఈవల నాధునికకవులుగొందరు కొన్ని నాటకములను వ్రాసియున్నారు. వారియుద్యమములు మిగుల శ్లాఘనీయములుగానున్నయవి: ఆ నాటకములు భాషాంతరీకరణములగుటవలననో, లేక తార జాంతరములవలననో వానిభాష నాటకభాషాస్థితికి నిలువక మిగుల నిమ్నోన్నత భూయిష్ఠంబై యున్నయది.

ఈ సునందనీపరిణయ నాటకమునందలిభాష యట్టుగాక, నాటకభాషాస్థితికి నిలుపంబడి తత్సమయ సందర్భ సముచిత రసభూయిష్ఠశబ్ద సమాస వాక్య గద్య పద్యాభిరామంబై మిగుల రమణీయంబై యున్నదనుటకు సందియములేదు.

శ్రీ

సునందనీపరిణయము.

ప్రథమాంకము.

నాంది.

సూత్రధారుఁడు:—

ఉ. శ్రీసతి ధాత్రిఁ జేరె నికఁ జేరఁగఁ బోయెద నేనటంచుఁ దా
వాసిచెలంగ శేషగిరి వాసముఁ జేయుచు నుండి యచ్చటన్
ఖాసిలునిందిరం గలసి భక్తులఁ బ్రోవఁగ నిల్చునెన్నఁడా
వాసవవంద్యుఁ డిచ్చుత మవారిగ సౌఖ్యము నిజనాళికిన్.

నాంద్యంతమున సూత్రధారుఁడు.

గీ. భాగవతముగాదు, భారతనైపుణి
గాదు రామువార్తగాదుమునుల
చిత్రచరిత గాదు చెవియొగ్గివినవల
దనుచుఁ ద్రోయఁబోకుఁడయ్యదీని.

ఏమి యిది వేళ మీఱినను నటి రాక యున్నది? దాని తెలివి దానిమందయానమునొద్ద శుశ్రూష సేయుచున్నది కాఁబోలు. స్త్రీలు జడమతులు గదా?

నటి:—నాయకా! వచ్చితి. కోపము వలదు.

సూత్ర:—మఱచితివో మగువా! నేఁడొకనవీననాటకంబు ప్రదర్శింపఁ బండితులు మనలఁ గోరరే?

నటి:—నిజము. నిజము. నవీననాటకం బెచ్చటనుండి తెచ్చెదము? వినినకథలే వినుట కెవరొప్పుదురు? మనవారున్న కథలను దలక్రిందు సేయనే సమర్థులుగాని నవీనకథలను గల్పింప వారి కెక్కడ లేని సంకటంబు సంభవించు. శబ్దసంపద లేనివా రందమా? ఘుంఘుమారుతంబునకుం జిక్కి భంగపడెడు సముద్రభంగములభంగిఁ బదములపైఁ బదములు పైఁబడి వారి వదనంబుల వెడలుచుండును. అలంకారవేత్తలు గారందమా? ప్రపంచంబునగల యుపమోత్ప్రేక్షా ద్యలంకారంబులకు వారి గ్రంథంబులు పుట్టినిండ్లైయుండు.

సూత్ర:—ఇంతే! ఎంతటి మతియుతులయినను మనవారు నూతనవిషయంబు నిష్ప్రయోజనం బని రోయుదురు. అది నీ వెఱుఁగవే?

నటి:—నిజము అర్థకామంబులవిషయం బెంత నూతనంబైయున్నను మాన్యతం బని త్రోసిపుచ్చుదురు

ఆమాట విభ్రమేల? ప్రస్తుతము సేయందగిన కార్యంబెద్ది? ఏ నాటకంబు ప్రదర్శింపం బూనితిరి? అది నూతనంబై యుండవలయుంగదా?

సూత్ర:—నూతనంబగు "సునందినీపరిణయ" మనంబడు "దురాశాభంగము" ప్రదర్శింప బూనితిని.

నటి:—ఆకథ నూతనంబు గదా.

సూత్ర:—అందునకు సందియంబేమి? నూతనంబనుటకు నా గ్రంథంబులోని యొక పద్యంబుం జదివెదను విను.

ఉ. పన్నిరి యున్నతోరుతరుపత్రములుం బలె గాథ లెన్నియో
మున్ను కవుల్ పురాణగతపూర్వమహీపులఁ గూర్చి నేఁడు నే
నున్నివి యుండనిమ్మనుచు నొప్పగు చిత్రచరిత్ర మొక్కటిన్
బన్నితిఁ బద్యగద్యములఁ బండితపామరసమ్మతంబుగన్.

నటి:—అటులయిన నది నూతనంబుగా నుండును. ఐన నీ నాటకంబునకు "దురాశాభంగం" బను నామం బేల కలిగెనో?

సూత్ర:—ఆ కథయందు "సుమతి" యను మంత్రి యనర్థక నామధేయుండు కాక దురాశచేఁ బెక్కు ద్రోహంబులు దలఁచెను. వానికిఁ గాంచి తుదకు భంగపడెను గావున దానికి దురాశాభంగంబని నామంబు వచ్చెను.

నటి:—ఆర్యపుత్రా! యీ క్రొత్తనాటకం బెవరు రచించినది.

సూత్ర:— గీ॥ కాశ్యపసగోత్రజుఁడు తెలుఁగాణె ద్విజుఁడు
భాసురుండగు శ్రీసేతుపతి సుతుండు
కలఁడు కోలాచలాంచితకులములోన
శ్రీనివాసుండు సదభినవమానసుండు.

ఆ కవి. దీనిని రచించెను.

నటి:—మంచిది. కాలక్షేపంబేల? నాటకంబునకుం బ్రారంభింతము.

సూత్ర:—నటీ! నాటకారంభమునకు పురుగానం బావశ్యకంబు గదా. ఈ వసంతఋతువును వర్ణించుచు నీ గానకళాప్రవీణతం జూపుము.

నటి:—చిత్తము.

అనుబంధము 1.

సూత్ర:—నీ గానం బతి రమణీయంబు.

సరసిజవృత్తము: సారసమృదుగాత్రి, చారుసరసగాన
భారయ వినినంతన్, సారదుఁ జెడ మెచ్చున్.

నటీ! నీ గానంబు వినఁబూనినమనుజుఁడు దన యునికియే మఱచునన సమయంబు స్మృ జ్ఞానం బుండు నెట్లు? నాటకంబు నకాలమున నారంభించి జయ మాలిం బరిగ్రహించెదం జూడుము. (తెరలో) ఓరీ! యెవ్వఁడవురా! రేలుంబవళ్ళు నిద్రాహారములు లేక తన్ని మిత్త మై యధికోత్సాహంబున యత్నించుచుండు సేనాధ్యక్షుండుగ్రసేనుం డుపేక్షతో నుండ జయ మాలిం బరిగ్రహింతు ననుచున్నవాఁడవు? చూడు నీ భరతము పట్టించెద.

నటి:— (భయముచేత వడఁకుచు) ఆర్యపుత్రా! రక్షింపుము రక్షింపుము. ఎవ్వఁడో మనభరతము పట్టిం తు ననుచున్నవాఁడు.

సూత్ర:—(వెన్నచఱచుచు) ప్రియా! వెఱవకు వెఱవకుము. సుమతి పుత్రికయగు జయమాలి కొఱకుం దపించుచున్న సేనానియగు నుగ్రసేనుండు « జయమాలిం బరిగ్రహింతు » నను నా మాటవిని « జయమాలిం బరిగ్రహింతు » నంటి నని యర్థము చేసుకొని యిట్టి కలుకూయుచున్నవాఁ డు. మదోన్మత్తుల కోర్కులు తెలియునుగదా! ఇఁక మనమిచట నుండఁదగదు, పోదము పద.

ఇది ప్రస్తావన.— (ఇరువురును నిష్క్రమింతురు.)

ఉగ్రసేనుఁడు:— ఎవఁడురా! జయమాలిం బరిగ్రహించువాఁడు (నలువలఁకులం బాఱఁజూచి) ఎవ్వఁడును లేఁడే. కానిమ్ము. నిన్నటిదిన మాస్థానగోష్ఠియందు సందర్భానుసారంబుగ నత్యమునుగుఱించి వాదంబుజరిగెనుగదా. ప్రతాప మహీపాలుం డెద్దియు విధివశంబని సిద్ధాంతీకరించుకొని, దైవమే శరణమని నమ్మినవాఁడు. ఇఁక మంత్రియొక్క శక్తి యని నేనెంచెద. ఎక్కార్యంబునకును బుద్ధియే కారణంబని నిర్ధారణము చేయు చున్నవాఁడు. ఆ [illegible] ప్రతాపాగ్ని ప్రజ్వలించుచుండ, బుద్ధిసత్వం బను శలభగణం బాకిలలం బడి పెద్దనిదుర వోవుచుగాని ప్రాణంబున వచ్చుట మృత్యువు వాతి మొలివచ్చుట కాదే! ఇదియా సుమతి యెఱుఁగకున్నవాఁడా? ఎటులఁగియు నీ కు వాదంబు లేల చేయునో తెలియరాదు. దౌర్బల్యంబే హెచ్చని నేనుచ్చరించిన ధారా ళవచస్సమితికి హాస్యహృదయంబు లీకొన్నను జిహ్వాలోడంబడపర్యె. బుద్ధిబలమే హెచ్చని నిజంబుగ నిశ్చయించి నమ్మియుండినచో నా మంత్రి నన్నేల యనుసరిం చెడు? ఆ! ఇఁక నేనేల యిట్టివల్ల వానిననుసరించి నడచెద నందునో, దానికొక మహా కారణంబున్నది వాఁడా యుపవనంబున నాధియుడుపాననను జూచినతఱినుండి నేఁ బడు పాటంతయు దైవంబెఱుంగు. దానిం జూచిన యదిగో లె నా ధైర్య పరాక్రమంబు లేలాకో నీటికంటెను బలుచనై పఱచెను. విధిబలం బనునది వెఱ్ఱి; బుద్ధిబలం బనునది పిచ్చి; భుజబలంబనునది తిక్క; బలంబనఁగా నబలలరూపబలమే బలము. అబిబ్బోక వలివాకబ్బ బెటులు? అబ్బదెట్టులు? నాకుల మెందునా? కులమునఁదక్కువై నను శౌ రుషమునం దేమి, పరాక్రమమునం దేమి, విద్యయం దేమి, వానిం జోడెవ్వఁడు? ఛీ! దానిమనఁగసౌఖ్యనం [illegible] యెంతనికొనిరుయాడినం బీఱును!!

చ॥ నెఱతమొగంబుతీరు నెలనిద్దము మీఱును, జిన్నినవ్వులా
వెలవెలఁబాఱఁజేయు వలివెన్నెలచాలును; గళ్కుగుబ్బలా;
'వెలఁగనుఁ బైఁడిగిన్నె'లని వెల్తిగ దూఱును; జక్కనిగ్గులా;
'తెలిజిగిఁ దేఱు సానల నిడే ముకురమ్మ'ని గేలి సేసెడిన్.

ఉ॥ హారిణదృగక్షి చారుతరహారివళి ల్లహరీవిహారముల్,
హారులమనోహరంబు లవు నౌర! సభాసుఖవాగ్ఝరీరుచుల్,
హాసల హరించు నింబడరునారు, భళీ! హరిమధ్యకే తగున్
హారిలపనాంగ కాంతి తఱు కారుమనోహరహారి యై చనున్.

మధురగతి రగడ.

...యు లిరు లని - నీలపుసగు లని। శరదనికర మని - షట్పదగణ మని
కామినికీల్జడ - కాలోరగ మని। భామినియలకలు - బంభరకుల మని
బాలశశాంకుఁడు - బాలనిటలమని। వాలుకనుబొమలు - వాలగువిండ్లని
చెలికనుఁగవసిరి - చెన్నుకలువ లని। వెలిదామర లని - వీనుల మే రని
యువతివరనీనిక - లకిబిత్తరు లని। సతివాల్చూపులు - స్మరునిశరము లని
హరిణచపల మని - హరువులగని యని। కరుణారసభర - కాసారం బని
తీరగునాసిక - తిలపుష్పం బని। చారుతరం బగు - సంపెఁగసుమ మని
తరుణిరదనములు - తారలచా లని। మురువుల మొల్లల - మొగ్గలతీ రని
సిరిచిన్నెలుగల - చిఱుతనగవుఁగని। విరులసరములని - వెన్నెలబా రని
కాంతకపోలము - కాంతముకుర మని। సంతత ముడుపతి - శకలసమం బని
నెలఁతకు వీనులు - నెగడెడుశ్రీ లని। నలువసంఖ్య లని - నవశష్కులు లని
వెలఁదివదన మహా - విధుబింబం బని। జలజాతం బని - నస్తుకురం బని
మానినిమోమును-మానితముగఁ గని। పూనిక సుకవులు - పొగడుదురవనిని
కలకంఠికిఁ గల - గళ మబ్జం బని। కలనాదంబులు - గలవేణువె యని
మదనుం డుంచిన - మంగళనిధికిని। గదలనిరేఖలఁ - గట్టిన కట్టని
పడఁతిభుజములను-బగడఁపు గుములని। యడఁకెడుబాహుల-నలరుదండ లని
జలజముతూం డ్లని - జాళ్వాలత లని। చెలిపాణులు సిరి - చెలిసదనము లని
కిసలముల సిరు లని - కీర్తికి నిధు లని। యసమానాంగుళు - లబ్జదళము లని

కరరుహములు రి - క్కలుసూనము లని । తిరముగ రుచి నా - క్రికముల చాలని
తరుణికి జంఘలు - తనరు శరధు లని । పరికింపంగ సతి - ప్రసవము ఘలియని
పదములు పంకజ - భాసురరుచు లని । మధుమాసంబుల - మావుల చివురని
పరిపరివిధముల - బడసి సొబగు గని । నరవరులెన్న సు - నతిశయములు విని
కన్నులలరగను - గన్నది గంటిని । సన్నుతగుణముల - సతికీయవనిని
సరిలేదంటిని - సరియిదెయంటిని । తరుణులలో మే - త్రమిది యంటిని
తపసుల నైనను - తహతహ పెట్టుర । చపలత లొలయగని - చపలా రేఖర
సౌరభ మొందిన - జంత్రపు బొమ్మర । పరిమళ మొందిన - పసిడి సలాకర
జీవకళలు గల - చిత్తరు ప్రతిమర । వాగ్విభవము గల - వెన్నెల చిలుకర
వెన్నెల పులుగుల - వింతగు మోముర । ఎన్నలకేసుల - పాపిరి పేరర
కోకిలయాకలి - కూడ నోసుర । కోకము లుబ్బెడు - గుబ్బల తరుణిర
వెయ్యాటులలో - వెదకిన లేదుర । అయ్యారే! భళి! - యంగన సవతుర.

తనుమధ్యావృత్తము. ఈ మానినియందం । బీమానిని చందం
బేమానిని నైనన్ । సామాన్యమె యెన్నన్.

ఇట్టి కన్నెకై కలయికకై గుటకలు మ్రింగుచు నెన్నిదినంబులు గాచియుండదగును? ఎన్నటికైన నొక్కదినంబు ధైర్యంబు సేయక తీరదు కదా. నాడు నుండి యెదురుచూచుచుండియు నేడు లేదా? ధైర్యంబు సర్వకార్య సాధకంబు. కాన ధైర్యంబున బోయి యీ మతియుతున సుమతికి నామతి తెలిపెద. వాడు దొరలబడనిచో నా సాహసంబు తెల్పెద. ఇప్పుడే పోయి వచ్చెద.

(నిష్క్రమణము.)

ద్వి తీ య ర ం గ ము.

అరణ్యములోని శిబిరము.

(జయదేవి, ప్రతాపుడు, సునందని సుమతి ప్రవేశము.)

జయదేవి:— స ర సి జ వృ త్త ము.

ప్రాణాధారం బౌసుతు నయ్యో! పలువిధముల గని, పలుకుచు నగుచున్,
నానాసౌఖ్యంబుల్గని పాసెన్, నరహరి! నగధర! నగతలములలో,
బోనాడంగా నోపుదునే, హా! భుజగశయన! హరి! భువి బ్రతు కిటులన్
నే నెట్లోర్తుం? దాపి! విధీ! యీ నిగుడు వ్యసనము నిలుపగ దగునే.

అకటకటా? పుత్రవియోగపటుతర చింతాక్రాంతనైన నాశరీరము దుర్భరము దుఃఖరము. అయ్యో? నా ప్రాణపదమై నా ప్రాణానిలమై నా ప్రాణమై రాణించు చిన్నెల చిన్నెలాని వన్నెలవగలకాని చెన్నారు సొబగులవాని, గ్రొన్నెలమోమువాని వెన్నెలంబోలు దరహాసంబువాని మున్నత భుజములవాని, సన్నని నడుమువాని నాకన్నులపండువను, నాకన్న కొమరుని, నా మున్ననవాని, నేకటికె లక్ష్యటికెనుమూని, కాఠిన్యమునుబూని కానలంబులో నే చిక్కులంబెట్టితివో? హా! పుత్రా! రాజీవదళనేత్రా? రంజితశుభగాత్రా? సుపుత్రా? నిన్నెటు నే మఱతు? నీ వియోగంబు నే నెటు సైతు? ఈ సంతత సంతాపంబు నేనెటుసహింతు? ఈ శరీర మెటు ధరింతు? అంతకంతకు మితిమీఱుచుండె లెటు సైరింతు? నీ గుణశీలంబు లెంతని నేనెంతు? ఎంతనివిలపింతు? తనయా? నీవు లేని నా బ్రతుకు మావిలేని యుపవనంబు గాదే? ఈవిలేని భాగ్యంబు గాదే? తావిలేని కుసుమంబు గాదే? రేవిలేని రాజ్యంబు గాదే! అకటా? పుత్రుండులేని నా జీవనము చంద్రుండులేని రాత్రిరీతి, సారసములు లేని సరోవరము మాడ్కి, కలకంఠంబులు లేని యుపవనంబుభంగి తాలిమి లేని తపసిగతి, వ్యర్థంబుగదా? కటకటా? నవమాసంబులు గర్భంబునధరించి దుస్సహ ప్రసవవేదనలు సహించి, పడరాని యిడుమలంబడి, కని, పెంచి, రొమ్ము, ముద్దిడి, కడుప్రేమతో రేలుంబవలుంగాచి కరుణించి, యిన్ని వత్సరంబులు రక్షించితిగా, నిర్భాగ్యురాలనగుట నా కారాత్రి నీపైఁగరుణ లేదాయె పాపు నిపుర బలమాయె. తెలివి మాసిపోయె, అజ్ఞానంబు మూసికొనిపోయె. నిద్రాపిశాచంబావేశించాయె. బలుమోసమాయె. నేనేమిసేయుదు? అయ్యో తనయా? బహుప్రయాసల భ్యాకసప్రాకరములగు నిబుపేదలకు నీవు జనింపక చక్రవర్తినినగు నాయుదరంబున బుట్టినందునంగదా నీకిన్ని కష్టంబులుగలిగె? నే గొడ్రాలనుంగాక, తనయా! విన్నంగనినది పడరాని యిడుమల నిసుం బడవేయుటకా? నే ఘనవ్రతుల నారాధించినది, నే సుపుష్పారోపదానంబులు చేసినది, నిన్నీరీతిం బరితపింపం జేయుటకా? నిన్నీపటుతర ఘోరాటవులకు బలియిచ్చుటకా? పట్టీ! నీ కిన్ని దినంబులన్నంబిడినది, నిన్నీ పెనుమృగ్యువుల కాహారంబుగం బెట్టుటకా? దైవమా! పుత్రులులేని మాతాపితలగతి దుఃఖగతి, నరకగతి, యధోగతి. హా! కరగత కవళంబు గతమైనట్లు, కష్టలబ్ధభాగ్యంబు నష్టమైనట్లు, ప్రక్కఁబడిన పసిబాలుఁడుపోయె, వాఁడు కానరాఁడు. కానలేఁడు. క్రుక్కడి మృగముల పాలిటికేక్క నందునా? వానిజాడ లేదు. ఏద్రోహి, ఏదురాచారుం డింతటి క్రూరకర్మ మొనరించెనో తెలియరాదు. హా! పుత్రా! నిదురలేచి, ఘోరారులంజూచి, నీవారలంగానక నీజననీ జనకులను నీ యప్పయ్యను చేరులంబెట్టి చీరి, యెంతదుఃఖించితివో, యెంత తల్లడిల్లితివో, యెంతతపించితివోగదా! తనయా! సుగుణసముదయా! సకలలోకప్రియా! విజయా! జయా! (క్రిందఁబడి మూర్ఛపోవుచున్నది.)

ప్రతా:— బంధురవృత్తము.

పాలతోఁలు శిశువులు నడవులకును రాఁ బోలునె? తోఁచకపోయె నయో!

చెలువులు మురువులు చిలికెడు నుతుఁడ జేతులపాల్వడి చిక్కెనే!

చెలినగ లెటు లని కని మనుదు నిలఁ జేయుదు నేమి? పురాకృత మహా

ఫల మిది యని విధి యనుభవమునకై ఫాలతలంబున వ్రాసె నొకో?

సీ. నాపూర్వసుకృతంబు నాపూర్ణవిభవంబు,
నాపుత్రరత్నంబు నామువంబు
నాకామితార్థంబు నాకామితఫలంబు,
నా సుఖార్ణోరాశి నాదుప్రాణి
నాగృహదీపంబు నాదునితేజంబు,
నామూలరూపంబు నాతపంబు
నావలపుల ఱేఁడు నాకలుములవీడు
నాలీలలకుజోడు నాదుఱేఁడు

గీ. నాదుచిన్నిచిఱుత నాదాత నానేత
నాయనుంగుజేత నాదుభ్రాత
ఈశుఁ లేనివాఁడు లేఁ డకటా! నేఁడు;
కానరాఁడు; వాఁడు కానలేఁడు.

అ ను బ ం ధ ము 2.

హా! ఎంతటిబుద్ధిశూన్యుఁడను నేను! కటకటా! ఆటపాటలకుం బలె కుటిలాలకలతో రాజకరిష్ఠులు సప్తసఘోరాటవులకు వేఁటలకు రాఁ జెల్లునే? నాపూర్వజన్మ దుష్కృతఫలంబీ వేఁట రూపంబున నా పాలిటఁ బడెం గాఁబోలు? నే నేమిసేయుదు? విధి నానొసటనిట్లు వ్రాఁత వ్రాసెను. అకటా! వలపులపట్టి గారాబుఁబట్టి నట్టడవియందుఁ బోయినందునకు దుఃఖింతునా? కలకాలం బిలువేల్పులఁ గొలువంగలిగిన యాబాలుని వియోగాగ్ని చేఁ గాలెదు నీకల కంఠి యపుణ్యకపచారంబునకు శోకింతునా? ఏకాలం బలుగక యొత్తి ముద్దడి యాటపాటలచే బుజ్జగించి ప్రేమం బెంచినతనసోదరుఁగా నెక కన్నీరు మున్నీరు గాఁ బొరఁగు నానందని నీసునం దవిం గని విలపింతునా? అసుకుమారుని మానసమసుంద రాకారుని గుణహారుని నీతిప్రచారుని నాకులవిస్తారుని కుమారుని వియోగవిచారసాగర మెదురీఁదుదునా? ఇహపరములయందుం దమం బానందంబు సంధిం చు సంసనుండని పరిపూర్ణానందంబు నొంది యుంద రానిగర్వం బందినమం దభాగ్యుఁ డేల పుట్టినందునకు దక్కు? ఏమి సేయుదు? ననుఁ బొందిన పటుతర విచారవహ్ని జ్వాలలు భయంకరదావానలకీలలవలె నాబుద్ధిని రుద్ధం గాల్చెడును. ఈసుమతి సుఖకారం

బు దాశరథ్యత్వము జెప్పెదను. అకటా! నాభ్రాతృత ప్రత్యక్షఫలంబే సమర్థించిన
కే తెల్పనుదురు?

సుమతి:— అక్కా! పుత్రశైథిల్యము లేనిరాజ్యం బేల? సామ్రాజ్యం బేల? హారు లేల? కరు లేల? సిరు లేల?
కుమారులు గదా సదా జననీజనకుల ముదమున కాధారులు? సంతాపాగ్ని శాంతింపఁ జేయు
నమృతాసారులు? వందితపుణ్య కలాకారులు?

మ. అనయు స్సంచితపూర్వజన్మ ఘనపుణ్యాకారులై, తండ్రికిం
బనికింప న్సుఖదాతలై, యిహమున న్పాలింపఁబడు, స్సద్గుణుల్
దరి జారి స్తుతికొన్న దారుణఘనీ దావాగ్నులం బోవుదా
రు, రహిన్సస్సరకాటవీతరుకుఠారు, ల్పుత్రకుల్భూవరా.

హా! హా! అట్టిపుత్రుని నిన్నటుదలుండి పోయెనుగా! శ్రీహరీ! ఈఘోరకర్మవారాశిపారా
రంబున గూలుటకంటెను దుష్టనాకోనిందంబు వారాధింపి మానికనక్షత్రవలమ్బంబు గోరుట సరి
కాదే? అకటా! మతిసిబ్బెను దుఃఖంబునం బ్రస్తుతకార్యంబు నాకేమియుం దోఁచక
యున్నది.

ప్రతా:— సుమతీ! నీ కడపటి పలుకులచే నాకు మిగిలిన ప్రాణము కల్గెను. సుమతీ! గాఢాంధకారంబునను
దిక్కులంబడి దారితెన్నవిరాక మెఱుపుచేగియుండి ఘోర వ్యసనంబునం జిక్కిన నాకు
నీ వచనంబులు హితోపదేశంబులయ్యె.

తరళవృత్తము.

మానవుఁ డీజన్మము నిజ మనుచుఁ మాననిమాయల సుడివడి యందుఁ
మానినిఁ గూడ న్మది మతిశయమై మారుని క్రీడల మన మలరారఁ
సూనులఁగాంచు న్నిఁకనని తలఁచుఁ బోనక చు నిక్కుచు సరియెవరంచుఁ
గానఁడు డాసై తనదుపదముల న్శైకొని వేసిననిగళము లంచుఁ.

సుమతీ! విషయాసులచే శోషిలుచుఁ గ్రీమణంబులకుం జిక్కిమిక్కుటమగు కర్కశనరకంబుల
పాల్పడుటకంటెను త్రిశంకులగు యోగంబుచే మించు పరిపూర్ణ సుఖాస్పదం బగు తపంబు
మేలుగాదే! పుత్రశోకాగ్ని జ్వాలలు విలువెల్లవ్యాపించి దహించుచుండ రాజ్యపరిపాల
నాలోచనయుననుమేలోకచిద్రుం దెచ్చుకోనేల? నే నిప్పుడ నేయుండి తపంబాచరించెద.

చంద్రిక॥ దనుజహరణ! బుద్బుదంబు నేఁ గని తిర మని కాననై
తిని గద! చల మన్నుఁ, దీవ్రవేదనలకు గుఱియైతి ధారణిశా.

శ్రీహరీ! సంసారసాగరమునందు దారపుత్రాది సుఖబుద్బుదంబులం జూచి శాశ్వతసుఖంబులనియని
నిక్కువంబని దిట్టనై తిని. అవి క్షణభంగురము లని యిప్పుడు గదా తెలిసితి.

మాణవకము:॥ ఆశలు సంసారముపై, లేశములేకుండునట్లై
కేశవ! శ్రీశా! హరి! స, ర్వేశ! నినుం గోరద నే.

సుమతి:—ప్రతాపా! భూపాలురు లేనిరాజ్యంబు పాపాలయంబగు. ఆ పాపంబులకుం బాత్రులు వారె య్యెదరు. పాపంబులోకచో హెచ్చుచుండ నీవు దపంబు సేసిన సద్గతి యెట్లుకలుగు? శరీరం బొకచో దహించుచుండ వేఱొకచోఁ బూయుచందనఁ బుంబూలలిం బగునే? రాజ్యం బేలుటకు మఱియొకని నియమించి లేని మన మిరువురము వనతలంబునందు మునిలీలల నుండ నగును గదా!

ప్రతా:—సుమతీ! నీ హితవచనంబులు నామదికిసదా సమ్మతంబులు. ఆ సునందనిని నాలోకానందనిని నానందనిం గొనిపోయి రాజ్యంబునకుం బట్టంబుగట్టి రాజధర్మంబు సలుపుము. నీ కేల కష్టంబు? నీవిందుండిన, నీయుంతటి కార్యవిచారాయత్తచిత్తులు, నీ యంతటి ప్రజ్ఞాధికులు, నామేలు గోరువా, రచ్చట నింకొక్కరులేరుగదా! నీ విందుండం జనదు. ఈ కుసుమకోమల గాత్రిని దయ దేలని ఈ సునందనినిం, దీసికొని పోయి పట్టణంబుం జేరి సుఖంబుననుండుము. వనిబాలుని పోకడలు విచారింపుము, సుమతీ! నావలనఁగదా మీరిన్ని కష్టంబులుగంటిరి.

తే.గీ. కురువరుని దౌష్ట్యమునఁ బోయెఁ గురుకులంబు!
అహికులము వోయెఁ దక్షకునవగుణమున,
దశవదనుమౌర్ఖ్యమునఁ బోయె దైత్యకులము;
నాకులసుఖంబు వోయెఁ గా నాకతమున.

సుమతీ! పాలవంటికులంబున విషంబుగతి నేఁ బుట్టి నాకులంబునకునెల్ల నాకులత్వంబుఁ గలిగించితి. సుఖంబున నింట నుండినవారి నుండనీక యరణ్యంబునకుం దెచ్చితి.

జయదే:—ఉ. భూపతి చాలదా సుతునిభూరివియోగవిచారతాప? మేలా పురి కేగు మన్చు నిటు లాడుచు నేఁచెదు? గోరుచుట్టు దానాపద చాలదే? మఱల, నక్కట! రోఁకటిపోటదేల? నే
నీపరిచర్య సేయుచును నీకడ నుండెదఁ బ్రోవవే కృపన్.

అనుబంధము 3.

ప్రాణనాథా! పుత్రవియోగదుఃఖంబు మనమున ఘనమ్ముగ నేఁచుచుండఁ బలివియోగంబను వేఱొకదుఃఖసాగరంబున నను బడ ద్రోయఁ దలఁప నేల? మిమ్మెడఁబాసి నేనం దనుభవించు సుఖం బేమున్నది?

ప్రతా:—సీ. తలిరులఁ బోలెడుఁ దరుణి నీపదములు,
కంటకకలిత మీకాననంబు,

అతికోమలతఁ బూసులత నీదు దేహంబు,
విరతాతపాతప్తవిపిన మిదియు
మెత్తనిమెత్తల మెచ్చదు నీమేను,
కర్కశపాషాణగహన మిదియు,
పిచ్చుక లఱచిన అచ్చుపడెదు నీవు,
భీషణమృగనాదభీష్మ మిదియు,

గీ. కటకటా! యిట్టికఠినత లెటుల నీవు,
సైఁతువని, పంపనాడితి; సతిరో! నిన్ను
విడువ నాడిన కఠినుని విధము గాదు;
కలికి! మనకిట్టికష్టంబుఁ గలిగె నేఁడు.

జయదేవి! అది నీమతికి హితంబు గాకున్న నిటనే యుండుము.

సునం:—క. అనవరతముఁ గనికరమున,
నను బెంచినమిమ్ము వనమునన్ విడిచేఁ బో
మన మొప్పదు, జనకాయా,
ఘనవిభవము వలదు నాకుఁ గను ప్రేమ ననున్.

అనుబంధము 4.

తండ్రీ! గడియ మిమ్మెడఁబాయని నను విడవాడఁ గోరుదురే? ఎల్ల కాలంబు నాయుల్లం బు రంజిల్లంజేయు చల్లనినాతల్లిని విడిచి నేనెటుల జీవింపఁగలను? పుత్రశోకాతిశయంబున నడలుమిమ్ము విడ నాడి హైనముగా నామన మోపదు గదా?

ప్రతా:—క. పరమానందకరంబై,
పరమామృతధారవోలెఁ బరగెడు, నారా!
సురుపగుచిఱుతలపలుకులె,
యరయ న్వ్యసనములమందు లవు నవు నవనిన్.

తల్లీ! సునందనీ!

సీ. బృందారకారామమందారతరుబృంద
గంధాధికత యందుఁగలదె? తనయ!

మలయజపరిమళమిళితమై మైవ్రాలు
మలయానిలం బిందుఁ గలదె? తనయ!
చెలువులమైతావి కలరి కలయ వచ్చు
నళిరవసుఖ మిందుఁ గలదె? తనయ!
సురుచిరతరుచారుతరతీరరంజిత
కాసారవర మిందుఁ గలదె? తనయ!

॥గీ॥ చటులమృగయూథపటహా మీయటవి, బాల!
సహజభీషణమైన దీగహన, మకట
చెన్ను మీ రెడువన్నెలచిన్ని బాల!
యిన్ని యిడుమలు నీ కేల? కన్నతల్లి,

అనుబంధము ౫,

సునందనీ! ఇట్టిఘోరారణ్యంబులందు నీయట్టి కుసుమకోమలగాత్రు లుండ దగునే! వలదు; నాహితంబును గైకొని నను విగతవ్యసనునిఁ జేయఁజాలవే తల్లీ! (సునందని వ్యసనంబున దల వంచి యూరక కూర్చున్నది.) అమ్మా! మణిగణఖచితమందిరంబులం దుండి సదా మోదంబులందు నిన్నీ వనమందిరంబుల నెట్లుంతువే? చెక్కిలిఁ జాల్కుబాలవు, బాలేందుఫాలవు, నిన్నీ వనతలమందు నుపఁగలనఁటే? తనయా! మన మందఱ మిం దుండిన మన రాజ్యపరిపాలనం బెట్లు జరుగునే? రాజ్యపాలన లేకున్న ధర్మాధర్మపరిశీలన గలుగక జనులు కలిప్రేరణచేఁ బాపంబులు సేయరే? ఆపాపంబులకు నేనకా భాగ హారి నగుదు? ఇట్టి పాపకూపంబునఁ బడనీక నను రక్షింప, చాలా నినుఁ బతిమాలి వేఁడెద.

జయదేవి:—తనయా! నీ వీరీతిఁ జింతిల్లిన నీతండ్రిగారి ధైర్యంబు భేదిల్ల దఁటే.

అనుబంధము ౬.

సునం:—తల్లీ! జననీజనకులవచనంబుల ధిక్కరించుట తగ దనుకొన్నను మిమ్మెడబాసిపోఁ గాల్లాడవే? ఏమి సేయుదు? తల్లీ! శిరీషకుసుమంబు కంటెను మెత్తఁగ నున్న నామనంబు కఠినపాషాణంబుఁ జేసికొని నేఁ బోయివచ్చెద. నాకన్నీరు మీకపరిమితదుఃఖవారిధి యగును. నా దుఃఖ నీరధిలో నిఁక నేనే మునింగెద. తల్లీ! పోయి వచ్చెద.

ప్రతా:—సుమతీ! ఈపుత్రిని వరచారిత్రను నీపుత్రింగా నెంచి దాసిదుఃఖోపశమనంబు చేసి తగినరాజపుత్రున కిచ్చి పరిణయంబుఁ గావించి ధర్మంబు తొలఁగనీక కార్యంబు నేలుము. నా బాల్యస్నేహంబు మఱవకుము.

సుమతి:— ఉ. పుట్టిననాఁటనుండియును భూవర నీదగుప్రోపునంది, యీ
పట్టునఁ బుత్రశోకమును పట్టఁగరాని మహార్తివార్ధిలో
నిట్టటు లీఁది గట్టు గన కీగతి మగ్నుఁడ వైనవేళ, నీ
పట్టికిఁ గట్టనా ధరకుఁ బట్టము సందియ మొంద నేలొకో.

ఏల సందియంబు? నీనందనికిం బట్టంబు గట్టి రాజ్యం బేలింతు. నీ తనయు వ్యసనం బపనయింతు. నీ సుతుని పోకడ నే విచారింతు. ఇన్నియుఁ జేయుదునో(పుదునుగాని నీవియోగజన్యవ్యసనం బేనోర్వఁజాల. ఏమి సేయుదు?

ప్రతా:— సుమతీ! మతిమంతుఁడ వగు నీ కీవ్యసనం బేల? ఋణానుబంధం బున్న నీవియోగం బెన్నిదినంబు లుండు? చింత వలదు.

సుమతి:— రాజేంద్ర! పోక తప్పదుగద? పట్టీ! సునందనీ! మన ముందు వలెను నీదంపతులవ్యసనవార్థి యిట్లు ప్పొంగుచునే యుండును. మనము చని వీరియాశటమునకుఁ గొంతయూఁట గలిగింతము రమ్ము.

(అని సునందనితో వెళ్లుచున్నాడు)

తృతీయరంగము.

(మంత్రిమందిరము.)

సుమతి:— (స్వగతము)

మ. అకలంకం బగునాత్మబుద్ధి యనిశం బత్యూర్జితస్ఫూర్తిచే
సకలార్థాధికసాధనంబులకుఁ దా సాహాయ్యమై యుండఁగా,
వికలు ల్లోకములోనఁ గార్యఫలము ల్వేగంబ యర్థింతురి
ట్లకటా! కర్మకు దేహశక్తికిని, నీయన్యాయము న్గంటిరే?

ఆహా! బుద్ధి కదా బలిమి! బుద్ధి కదా విధి! బుద్ధిహీనునకు దేహబలం బున్న నేమి? దైవబలం బున్న నేమి? సకలార్థసాధనసంపత్తికి ధారణి బుద్ధియే కారణంబు. సకలకార్యసాధనంబునకు బుద్ధివలె నిఖిలకార్యార్థభంగమునకు విమోహం బట్టిదియే కదా? అందుఁ బ్రకామకామినీ మోహినీమోహంబుం జెప్ప నలవి యగునే? అట్టివిమోహంబునం బడి నీటిసుడిం బడిన చిత్తంబోలె నుండెదుంగదా యుగ్రసేనుండు? ఛీఛీ! మోహినీపిశాచమా! మనుజులకెల్ల మైమానవమానసంబుల నీ వెన్నిమాఱు లురులం దవిలించెదవు!

చ. మఱిఁ దసుధీవరుండు, మటుమాయగఁ బూరుషకర్మనీరధిం
బరగినమానసం బనెడుబారునమీనముఁ బట్టఁజూచి, తాఁ

దరుణులవీక్షణాంచలముఁ దప్పనిగాలముఁ జేసి, హాస ము
న్మరుచిరభోజనంబు నిడఁ జొక్కుచుఁ జిక్కెడు మోహమెక్కుచై.

అహా హా! నామదుతెలతనయ వానిపాలిటిపిశాచావేశమంత్రం కాదుఁగా! అప్రకాశ్యనకుఁ "గలువాయివేదాంతంబులం" గలిపి కానససీమలఁ గారాకులు మెసవునటులఁ జేసినది నాబుద్ధి కాదే? శుష్కవేదాంతంబులు వంచకుల వ్యవహారంబులకు సైతము సహాయము లై యుండుం జుమీ!

క. సంతతసంతాపాగ్నిని
సంతోషాశ్రువులఁ జల్లి చల్లఁగఁ జేయుఁ;
వింత లహో! కలియుగ వే
దాంతము లజ్ఞులకు నైన నవనిని జూడన్.

సమ్మోదనికాంతంబు లను వేదాంతంబులం జేసి కదా నామోసములు బాగ ఫలించెను! అటులాడెద నేల? అవనికై కాదే నే నిన్ని పనులు సేయుట? రాజ్యం బార్జించుటకై యెందఱు మహానుభావు లెన్నిమాయోపాయములు సమ్మతి న్మని సేయ రైరి?

సీ. అవనికై యనృతంబు లాడి నాడుచు
ద్రోణు ననిఁ జంపె ధర్మజానంతవాఁడు,
అవనికై బలిఁ జేరి యాహవంబున వేఁడి
హరియించె సిరి హరియంతవాఁడు,
అవనికై భృగురాము నడిగి దానముఁ గొని
యటు ద్రోలెఁ గశ్యపునంతవాఁడు,
అవనికై యాడిలో నటు డాఁగి వాలిని
హతుఁ జేసె శ్రీరామునంతవాఁడు,

గీ. ధర్మసారులు ధీరులు దానపరులు,
సత్యసంధానువర్తులు నిత్యకీర్తు
లట్టివారలు దోసము లనక చేసి,
రిట్టిమోసము లవనికై దిట్టలగుచు.

అట్టిమహానుభావు లవనికై యిట్టిమోసంబులు దోసంబు లనక చేసిరని పురాణంబులు ఘోషించుచుండ నాకార్యం బెటు దోసంబగు? ఇంతటికి నో పెదగదా నాబుద్ధి! నాదాసానుదాసుండగు నుగ్రసేనుని కుపదేశం బిచ్చి యాకనుగొందనివతిబాలుని యాసు

వులు వెసనాలం జేసినది నా బుద్ధిబలిమి కాదే? ఛీ? ఇప్పటిజను లెంతటి వెకిలులు! శాస్త్రంబులోనివి యని రెండుశ్లోకంబులు చిలుకపలుకులుగా నుడివినమాత్ర నట్టివాని శ్రుతిస్మృతియే యనియు వానినోట వెడలుమాట లన్నియు వేదవాక్యంబు లనియు నమ్ముదురు. హా! జ్యోతిషికు లంట! కాలజ్ఞు లంట! జనులయాయుఃపరిమాణంబు నిక్కంబుగ వక్కాణింతు రంట! ఇట్టివి వినుట మూర్ఖతకాదే? అరాచకోమయందు పూర్ణాయు వని కదా లెక్కలేని కాలజ్ఞులు వెవ్వేఱ లెక్కలు వేసి యేకవాక్యముగ వక్కాణించిరి? జనులఫాల పట్టికయందు బ్రహ్మ వ్రాసినయక్కరంబులు తుడిచివేయంగల నా కుశాగ్రబుద్ధి నిరాటంకంబుగఁ బ్రజ్వలించుచుండం గాసువీసంబులకుం గాఁగల కార్యఫలంబులు వలుకు జ్యోతిషకులవాక్కులా నిక్కువంబులగు? ఇట్టివారిమాటలు నమ్మటచే జనులు తమయజ్ఞానంబుం వెల్లడిపఱచుకొనుటయ్యు కాదే?

గీ. త్రిజగతీసృష్టి యొనరించునజుఁడు జనుల,
ఫాలపట్టిక వ్రాసినపలుకు కల్ల
సేయఁజాలిన శేముషీశ్రేయులుండ,
జ్యోతిషముపల్కులా భువిఖ్యాతిఁగనుట?

ఇవి యన్నియు నటు లుండ నిమ్ము; కార్యాలోచన సేయవలయు కొన్నిదినంబులకు నైనను మన ఘాసునందనికిఁ బట్టంబు గట్టవలయుం గదా? కట్టినం దప్పేమి? నేనుగ దా రాజ్యంబునకుఁ గర్తనై యుండెద? ఆ! కాదు, కాదు. ఎంతటికార్యకర్తనైనను రాజసేవకుఁ డనునామంబు నాకుఁ దప్పదు కాదే? అనీచశబ్దంబుం దొలఁగించుకొనుటకుఁ గదా నే నిన్నికడగండ్లుపడుట? ఆసుందరి సునందనినమం బరిణయం బైన నే ధన్యుండ నాదుం గదా? అదిన్నాణప్రఁగన్నె నన్నేల వరించు? కన్యలు యౌవనపురుషులను గదా వరింతురు? నాకా మదిమి మెం డాయె. ముదములు దొలఁగి పోయె. ముచ్చట లడఁగి పోయె, ముఖసౌందర్యము మాసి పోయె. చెవులామూసికొని పోయె. దేహమా కృశమాయె. కన్నులా సన్నగిల్లె. ఇట్టి జరాభారంబుచేఁ గ్రాలునన్నేల యామించుఁబోఁడి వరించెడిని

సీ. ఉదితపయోమదముదితలు మనమున
రోయుదు రెయ్యది రోఁత యనుచు
ప్రాయంపు దాంపత్యభావంబులను
జూచుభావజునకు నెద్దిభయము చూడ?
అఘటనఘటనాప్రయత్నంబు తాకికి
చౌడబంబెయ్యది వసుధఁ జూడ?

విషమాస్త్రసురుచిర విషయానుభవములకు
నెయ్యదివిషమైయై యేఁచు చుండు?

గీ. ముదిపెములకును ముసుఁగిడు ముదిమి యదియె;
ముచ్చటల కెల్ల నెల్ల యగు ముదిమి యదియె;
ముట్టికి ముదుసలి యనిపించు ముదిమి యదియె;
మునము మూఁడని పుచ్చిచ్చు ముదిమి యదియె.

ఇట్టిబలు వెతలముదిమి బలసిన నన్ను యువతులు వరింతురా? ఏలయీ వట్టిభ్రాంతులు? వలదువలదు. ఆసునందని నాకుఁ గోడలయినను రాజ్యంబు నాదియ యగుంగాదే? నాసుతు నొకరాజసుకుందు పతియయ్యెనేని నేనెంతధన్యుండ నయ్యెదనో! అదియుం దీరాజ్యం బొకటి నాకు దక్కనిమ్ము. పిమ్మటఁ జూచికొనియెద. ఆసునందని నాసుతుని కుబేరుని వరించు నెటులు? వాఁడు చదువరియే, నిజము. సుందరుఁడే, వాస్తవము. స్త్రీలమనంబులకు నీగుణంబు లెక్కునా? ఎక్కవు. చాకచక్యంబు లేనిచదు వేల! సౌందర్యం బేల? కుబేరుఁడు శుద్ధ మూర్ఖుఁడు. అత్యాతురుఁడు కార్యసాధనోపాయంబులుఁగలలోనయినఁ దలంపఁడు. మాటలా, మెంఁడు. ఇట్టివాని సునందని వరించునా? వరింపకున్న రాజ్యంబు నాకెటులు దక్కంగలదు? (కొంతసేపు మీఁదు చూచి) ఛీ! ఈయాలోచన సరికాదు. ప్రతాపునివంశంబు నష్టంబయిన జ్ఞాతులు చెలరేఁగి రాజ్యంబుపై దండెత్తివచ్చెదరు. ఇప్పుడే యీ యోచన తెగదు. ఎటులయినను సునందనిని నాకోడలిం జేసికొనుటయే కర్తవ్యము. అందునకు నుపాయము నా కుమారుని సకలకళాకోవిదునిం జేయుట తక్క వేఱొక్కండు దోఁపదు. కఠినపాషాణంబగ్నిచే దహింపంబడి సుత్తెలచే మొత్తంబడి యులులచే నునుపుచెక్కించుకొని యొకచందనయాకారంబుఁ బొందుచుండ, నాసుతుండు శిక్షచే నిఖిలకళాప్రవీణుఁడవుటకేమి సందియంబు? వానికి నేనే యుపదేశకర్తనయ్యెద. ఆ! యేమిది! ఈయాలోచనలలోఁబడి కాలంబుం దెలియనైతిని. చేయఁదగినకార్యంబులు చాలఁగనున్నవి, పోవలపదే? (వెళ్లిపోవుచున్నాఁడు.)

తు రీ య రం గ ము.

రా జ మ ం ది ర ము.

సునందని:—(స్వగతముగా.) అకటకటా?

అ ను బ ం ధ ము 7

ఉ. తమ్ముల దిమ్ముఁ జిమ్ము కనుదమ్ములు శ్రీనవభాగ్యకర్ణముల్
ఇమ్ముగువిండ్ల నమ్ముఁ గల యెమ్మలవాల్కనుబొమ్మ, లయ్యరే!

రమ్మిటు కందు నీమొగము, రాజ! యటంచనుమోముముచ్చటే
నెమ్మియిఁ జూచుదాన నిఁక నేమి యుపాయము చిన్నితమ్ముఁడా!
ఇట్టిముద్దులసోదరుని యందపుమోముఁజూచు టెన్నఁడో దైవమా!

(ప్ర. సుమతి.)

సుమ:—సునిందనీ! చిఱునగవులతోఁ జెన్నారు నీ ముఖవిలాసంబు వాడి వన్నె తఱిగె, వని యేల? కను దమ్ము లేల వనరాశి న్మునింగినః?

సునం.—సీ. దశదిశాయతతమోదశను బాపెడుభూరి
చంద్రిక ల్గ్రామవే శరధరముల?
దావాగ్నికీలల దరికోనుతరు లెటు
చిగురుటాకులు పూని చిగిఁ జెలంగు?
రాహువుచేఁ జిక్కి రహిఁగను టెటు
యేమో రాకానిశాకరుప్రాజ్యలక్ష్మి?
ఉరుభీకరాతత గురుతరు కవిషంబు
పరివ్యాప్త నిలుచునే ప్రాణ? మకట!
గీ. మున్ననల ముద్దుతమ్ముని మమతఁ బ్రోచి,
కాననం బను పెద్దరాకాసి కిచ్చి
తల్లిదండ్రులు తప్పులై తల్లడిల్ల,
సంతసము గల్గునే నాకు సచివవర్య.

సుమతీ! కరుణాలవాలు రయిన నాతలిదండ్రులు కన్నకొడుకును గానక కాననంబునఁ గాన రానికాఱియలం బడి చింతిలుచుండు రనువంత నాశరీరంబుల దహించుచుండ నాకెటు సంతసంబు గలుగును?

సుమ:—తనయా? జయపాలునిపోకడలు విచారించుచున్నంబు నీకంటె నాకధికంబుగ నున్నది. బాలుని సమాచారంబు విచారింప వేగరుల ననేకులను మనయు గనేమండు నేఁడే పనిచెను. ఆ బాలునికిఁ బ్రాణభయంబు లేదు. చిరాయు వని మన యాచార్యులు పలికినపలుకు వ్యర్థమగునా? ఆభరణాపహరణమునకై చోరులు వానిఁ గొనిపోయి యుందురు. కన్యకామణీ! కొంతకాలంబు వట్టి నీవేల సుఖంబులు మాని సఖీజనుల చెలిమిఁ బూనక చింతలచేఁ గుందుచుండెదవు? వలదు విచారంబు మానుము.

సునం:—సుమతీ! నీయట్టి కార్యవిచారభారకు లుండెడు నేకార్యంబున కే కొఱఁతయు నెట్లు కలుగును? సోదరువియోగవ్యసనంబు మనం బగలించుచున్నది కాని వేఱొక దుఃఖంబు నేఁ గని రాను

ఖుంగను. ఇప్రుడు నీవాడిన హితవచనంబులు నా మనంబునఁ గొంతసంతసంబుఁ గలిగించె. సుమతీ! నా చెలికత్తె యగుజయమాలికలకంతులంగూడి యిఁకఁ బ్రొద్దు బుచ్చుకొనియెద. పోయి వచ్చెద. (చెలికత్తెలతోఁ బ్రక్కకు వెళ్ళిపోవుచున్నారు.)

పంచమరంగము.

మంత్రిమందిరము.

సుబుద్ధి:—(స్వగతము.) బాలుని శుభోదారంబులు గొన్ని పలికి యా సునందని డెందంబున కానందంబుఁ గల్పించితి. బుద్ధిబలమునకు నెద్దియసాధ్యంబు? ఇఁకఁ జేయందగిన కార్యంబు లనేకంబు లున్నవి. నాతనయజయమాలి యతిబుద్ధిశాలిని. నాకుమారుండగు కుబేరుని మారుని నధఃకరించు రూపశాలియనియు, కుమారునిఁ బోలుధీరుం డనియు, సురగురునకుఁ బ్రతియగు చదువరి యనియు, నా సునందని యొద్ద నెడతెగక పొగడుచుండెడులాగు నా తనయకుఁ గఱపితి. నా సుత నేఁ గఱపినంతకంటె నధికంబుగఁ గొనియాడి సునందనిమనం బా కుబేరునియందు లీనమౌలాగు సేయక మానదు. అట్లయిన నేఁ దలంచినకార్యం బంతయు సమకూఱు. ఉగ్రసేనునివిచారం బిపుడేల? ఇఁకఁ గొన్నిదినంబు లిట్లే యుండనిమ్ము (ఆలోచించి) నా బుద్ధి నన్నుఁ బొందియుండ, నా బొందిలోఁ బ్రాణంబులుండ, నాకెద్ది యసాధ్యంబు? బుద్ధికి నసాధ్యం బొకండు గలుగునే?

సీ. అవివేకతిమిరాపహారి యామార్తాండ
బోధ మీభువిలోన బుద్ధి సూవె;
బహుపాతకవ్రాతవాతంబు మెసవఁ
జాల్పు జగ మీభువిలోన బుద్ధి సూవె;
ఘనవిభ్రమాబ్ధినిర్మగ్ను లౌజనులకు
భూరిపోతము భువి బుద్ధి సూవె;
కార్యవిఘ్నం బను కరికి నంకుశ మగు
భువిలోన జనులకు బుద్ధి సూవె;

గీ॥ భువి నకారణబంధువు బుద్ధి సూవె;
భూరిసంతోషసింధువు బుద్ధి సూవె;
పూత వెట్టని ఫల మది బుద్ధి సూవె;
పురుషభూషణరత్నంబు బుద్ధి సూవె.

కుందిది, కుబేరుఁ డేల రాక తడసియుండును? వాఁడు పరమమూర్ఖుఁడు వయోవంతుఁడైనను.

సహోదరులపనంబుఁ జేఁజిమాడ నెఱుఁగను. ప్రస్తుతపుఁగార్యంబున కట్టివిరాగములు పనికి రావు కదా! వానికిఁ బాకచక్యంబుగఁ బనివివరయాధీనమనస్కునిఁ జేసెద. అటుకానిచో నాకా ర్యంబు వ్యర్థ మగు. వ్యర్థమా? ఏమి! సుమతి కార్యాలోచన వ్యర్థంబగు నమట కలలోని మాట. ఈప్రయత్నంబునకు భగ్నంబగు నేని వేఱొకయత్నంబు లేదా? అట్టి క్రూర కృత్యంబులకు సుగ్రీవునంతటి వాఁడు సహాయుఁడుగా లేఁడా! నా తలఁచినకార్యంబు ఫలించు పంతవఱకు జనులమాటిమాటికి మాలలు వానికిఁ గంఠహారములుగా నుండును గద! దాని వరవోళసహస్రోక్తికలు వానిమహత్వమును ప్రకటనమ్మార్ధగావించుచుండును.

(ప్రవేశము—కుబేరుఁడు.)

కుబే:—తండ్రీ! నన్నేల పిలిపించితిరి?

సుమ:—కుబేరా! ఏమి సేయుచుంటివి?

కుబే:—దొరకఁ బోత్సాహంచు చుంటిని.

సుమ:—అద్దిరయేకపని యుంటరా?

కుబే:—అందుకు సందేహ మేమి?

సుమ:—కుబేరా! అది పని కాదు. తనయా! నీవు వయోవంతుండవయ్యు రాజ్యతంత్రములు నేర్చుట యుండేమి, రాజబింబావనలతో పరిసల్లాపంబు లాడుటయుండేమి, ప్రౌఢుఁడవై సాగరిక యూరక ప్రొద్దుపుచ్చిన తరుణూలంబు భంగి నుండుట నగుఁబాటు కాదటోయీ?

కుబే:—నాకేల రాజ్యతంత్రవిధులు?

సుమ:—కుబేరా! అన్నియుం దెలిసి యుండవలయు. ఒకవేళ నీవే రాజవైన నేమి సేయుదువు?

కుబే:—తండ్రీ! నను భగవంతుఁడు దెలిసినను రాజత్వంబు నేఁ గోరను.

ఉ. రాజితశత్రుఁడు రాజు లెట్టు రాజ్యముఁ గొందురో యన్ను రోఁజుచుఁ,
రాజులు, ధారణీజనుల రట్టడిఘోషము లెల్లకాలముఁ
రాఁ, జెవి యొగ్గి వానివిని రాష్ట్రపుఁబాపగణంబుఁ గైకొనన్
భాజను లైనవారు; స్థిరభాగ్యము భోగము వారి కెట్లగున్!

తండ్రీ! ఎంత యుండినను రాజులకు మది నెమ్మదియు, రాత్రులఁ గంటికి నిదురయు, లేదు కదా? పరరాజభీతులై పరులపాపంబులందు భాగహారులగునవ్వారికి సుఖం బెటులు గలుగు?

సుమ:—కుబేరా! ఇవి గ్రంథంబులలోని నీతులు. విద్వాంసుల వ్రాఁతలు. దుర్బలుల కూఁతలు. వాని నమ్మిన

రించిన రాజ్యాధికారమం బొయినను బ్రతుకుట దుర్లభంబగు. లోకమున కష్టార్జితద్రవ్యంబు లేనిపంబు నసైనను గొని తా ననుభవింపఁ జూచుచుండెను ప్రభుని కేఁడు కొన్ని దినంబుల యినను రాజ్యం బేలును. కుబేరా! మఱియొకటి విను. నీవు వయోవంతుఁడవే! వివాహంబు వలదో;

కుబే:— నా కది యొక కాలి సంకెలియ కాదే! వివాహంబు నా పగవానికైన నసేఁగోరను. సుదతులు యమదూతలని నాహితు లనేకులు నాకుఁ దెలిపిరి.

తే॥గీ॥ చెలువ గలిగిన మఱి వేఱు విలువ యేల?
ఆలు గలిగిన మఱి వేఱు తేలదేల?
నారి గలిగిన మఱి వేఱు మారి యేల?
నాతి గలిగిన మఱి వేఱు కోఁతి యేల?

తండ్రీ! వివాహంబు గూర్చి నాకిట్టి భావములు మెండుగ నుండ కోరికలు నీ కేల కలిగె!

కుమ:— కుబేరా! నీ వెంకపిచ్చివాఁడవు. స్త్రీల సహజగుణంబులని దుర్జాతి తరుణుల దుర్గుణంబులు నీకే వరో బోధించి యుండురు.

సీ॥ అతివ గదా భువి సతిసుఖముల నీవ
కష్టాబ్ధిఁ దరియింపఁ గట్టినావ?
అతివ గదా పతి కతిహితముల నీవ
జీవనావార్తిసంజీవినివ?
అతివ గదా పతి కావట మగుత్రోవ,
నాథుని పుణ్యకల్పములత్రోవ?
అతివ గదా పతిగతులకు సెలత్రోవ,
ధర్మార్థకామరుని బంధనపుఁజేఁత?

గీ॥ అతివ గలిగిన మఱి వేఱు హితులు నేల?
నాతి గలిగిన మఱి వేఱు ఖ్యాతి యేల?
ఇంతి గలిగిన మఱి వేఱు చింత లేల?
సతులు గలిగిన మఱి పరగతుల వేల?

కుబేరా! నిశ్చయించి చూడ, సతులు గదా, పతులభాగ్యోదయులు కానుపూల్యానులు; హితో

చారసేతులు వంశైకప్రదీపకులు. ఇట్టిమాననీయులను మానినుల సమానపుఁబలుకులు పలుకఁ దగునా? కుబేరా;

తే॥గీ॥ యుక్తవయసున బెండ్లాడి యువతిఁ గూడి
పరఁగ గృహధర్మములు నాచుపతికి, ముక్తి;
కొంగు బంగారముగ నెంతో రంగు మీఱు
ముంగిటిని ధ్యానమౌ, నౌర! ముదముగాను.

కుబేరా! పరిణయసుఖం బింతంతయునియు నిట్టిదట్టిదనియుఁ వివరింప నాతరమా? తండ్రీ! నీవుండఁగ కదా, నా వంశవృక్షంబున శాఖలేర్పడఁ గలెను? కావున వివాహం బాడి నను విచారదూరునిఁ జేయుదని నే నిను నమ్మినాఁడను.

కుబే:—తండ్రీ! నే వివాహం బాడక యుండినది నీ కొక విచారంబుగా నుండెనేని నీ యిష్టానుసారంబు చేసెద.

కుమ:—ఇది కదా, సుపుత్రలక్షణంబు. కుబేరా నా కిపుడు నేటొక యాలోచన మనం బందెడు గదా! ఏమి సేయుదు?

కుబే:—తండ్రీ! అదియేమి?

కుమ:—మనకులంబున నీవుండగిన వరమోహనాంగులు సుందరీమణులు లేరు కాదే!

కుబే:—తండ్రీ! పరిణయం బయిన మన సునందనింబోలు సౌందర్యవతినిఁ బెండ్లి సేసికొనవలయు.

కుమ:—(తనలో) వీనికిని సునందనీసౌందర్యంబు మనం బంటినది (ప్రకాశముగా) తండ్రీ! సునందనింబోలు సుందరీమణులు వసుంధరయందు లేరుగా! అది యంతటి సుందరి యటరా?

కుబే.—ఏమితండ్రీ! ఆ సునందనీసౌందర్యంబుఁ దెలియనివాఁడవుం బలెనటించెదవు? జగన్మోహిని యని కదా దానిం జనులు కొనియాడెదరు? ఆ మాటకు సందియం బేమి!

అనుబంధము 8.

క. అమ్ములఁ దమ్ముల రాజీ,
వమ్ములఁ గ్రొమ్మెఱుంగుఁబసల పమ్మను నౌరా!
యిమ్మెలఁతతరళతర నయ,
నమ్ములు హేలానువిలసనమ్ములు చూడన్.

తండ్రీ! ఇట్టిదికదా దాని యందంబు.

సుమ:—అటులయిన సునందినిఁ బోలువారీ యవనిం గలుగుట దుర్లభంబు! ఏమి సేయవలయును?

కుబే:—తండ్రీ! అది నిజము. ఏమి చేయవలయును?

సుమ:—కుబేరా! సునందనిం బోలువారు ప్రపంచమున లేరు కావున సునందనినే పెండ్లియాడుట మేలని నాకుం దోఁచెను.

కుబే:—నాయనా! నన్నుఁ బరిహాసించెదరా? సునందని యెక్కడ? నేనెక్కడ? [illegible] కాంతరంబు గాదే? సునందని రాజకూఁతురు, నే నామె సేవకుఁడను.

సుమ:—కుబేరా! నీవు సకలసాహిత్యగ్రంథంబులు జదివితివి కాని యందలితత్త్వం బెఱుంగవైతివి. ఆదిని నీ యాతురత్వంబునకు స్వస్తికల్పింపుము. విద్యుక్త సలిహితం బగు చతురమతిని సేవింపుము. తోడనయా సునందనిం జేరి నయవినయంబులు నెఱపి, సమయానుసారం బగుహితవులు గఱపి, యితరునిపై నుండుమమతలు చెఱిపి, కాలక్రమంబున నీ మతి దానికిం దెలిపి, దాని మతికి సమ్మతిం గావించిన, నీవు దానికిం బతివయ్యెదవు. ఆతురపడితివేని నీ కార్యంబు గట్టెక్కదు.

ఉ. భూరివివేక సారతర భూరుహమూల కుఠార మాతురం
బారయఁ గార్యపూర్ణఫల మార్వైషమారుత మాతురంబు, దు
ర్వారప్రయత్నవారినిధిబాడబ మాతుర, మెన్నఁగాల మె
వ్వారికిఁ గూడ దాతుర, మహాశితదుఃఖకరంబు ఘోరణిన్.

ఇట్టి దుర్గుణాధికం బగు నాతురత వదలుము. తత్తఱపడితివేని కార్యంబు రిత్తవోవును. ఓపికయునై తఱి వేచి యుండుము. కార్యశేఖరధరాధరవజ్రంబు కదా యాతురత. ఆతురత కదా యనూరునిపాదంబులపాలిటి పెనుమృత్యువు. దితివంశాంబుపాలిటి దావాగ్ని యాతురత కదా? ఇవి యన్నియుఁ దెలిసి కాలక్రమంబున సమయంబుఁ గాచి కార్యంబు సాధించుకొమ్ము. పోయిరమ్ము.

కుబే:—సెలవిచ్చినఁ బోయి వచ్చెద. (వెళ్లుచున్నాఁడు)

సుమ:—బళే! ఇప్పటికిఁ గార్యము గట్టెక్కించితి. ఇఁక ముందాలోచన చూచికొందము. (వెళ్లిపోవుచున్నాఁడు.)

శ్రీ

సునందనీపరిణయము.

ద్వితీయాంకము.

ప్రథమరంగము - అరణ్యము.

ఎఱుకలు (దొంగలు)

అనుబంధము 9.

రాముగాఁడు:—చండోదా వనము గడ గడచి వచ్చితిమి. మన కేల జాడ వు? కడమువారు గూడనీ నిలతము.

చెంచోఁడు:—అదువు! మనీ తెలలో లేదు కదా! ఆ మాటాడక.

కోసిగాఁడు:—ఆ బొట్టోని బాగా దోసితిమిసి. అచ్చా! వాని జంతదుడ్డురా

రాముగాఁడు:—ఎందరికోఁచల కట్టి పెట్టి యుండెరా వాఁడు?

చెంచోఁడు:—ఇఁక వచ్చెందేండ్లు మన కేకొఅంత లేదు. హాయిగా సుంవ వస్తునసి.

కోసిగాఁడు:—ఈ బొట్టోని కింత దుడ్డెటు వచ్చి యుండు నోసి?

రాముగాఁడు:—దుడ్డుదుడ్డుకు వడ్డి, వడ్డికి మారొడ్డి, మారొడ్డికి మారుమా రొడ్డి, గట్టి కొంపలు గూల్చి, యిల్లాలి నమ్మిచ్చి, తాళి తెచ్చిన దుడ్డసీ యిది.

చెంచోఁడు:—అటు లయిన పాపిదు డ్డనీ యిది! కడుపున కంటే వచ్చి?

కోసిగాఁడు:—మనము దుడ్డు తిందు మసీ? అంగడివానికి బత్తెమున కిత్తుముగాదసీ? ఇంకేల నసీ?

రాముగాఁడు:—అటుగా దసీ. పాపిదు డ్డొచ్చినప్పుడు దానాదరుమం సేవలెసోసి.

కోసిగాఁడు:—అవునసీ మనకు జోతిస్సము పెట్టిచ్చినయ్యకు పెండిలీటసీ. నూఱువారలిత్తమెుసీ? పేదోడు మంచియూ త్రిమును పెట్టుబొఁవనోదసీ వాఁడు.

రాముగాఁడు:—ఇత్తము నూఱువార లేల? పదినూఱు వారలిత్తము మనకేం తక్వసీ.

చెంచోఁడు:—కడుపునకు కడి తినక యుండినయాణికి, కడు పెట్టులవచ్చెనసీ?

కోసిగాఁడు:—శేయిబవలు దుడ్డు నూసుట మూటఁగట్టుట, మరల విప్పుట, మరల దుడ్డెనసుట, మరలఁ గట్టుట, మింటికి కన్నెగరేసుట, మంటికి దినుసుట, ఇదియే వీని బనసి, నూసినూసి కడుపు వచ్చెనసి.

రాముగాఁడు:—బిచ్చాలవాఁడు పైసా యడిగిన, పాన మిచ్చును కానిపైసా యిచ్చునోసీ వీఁడు?

చెంచోఁడు:—ఇట్టివా రింత మంచి బతుకు తెరవనీ, లేకున్న నటి రోజునని? మనయూరికిదొరమ్మా ఘన కోన మీళ్ళను పుట్టిన్న వనీ. ఇట్టివారు కడుపు కట్టునది మనబొట్టకు పెట్టుటకే నని.

కోసిగాఁడు:—నిజ మనీ, రొయ్యికనని యమునగను; ఒకచోట కొలు వుండవు. రొయ్యికనివద్ద రొయ్యికప్పైసా యుప్పు తీయును అడవిలో ఒక కాణిబామి రొయ్యుఁగము. ఊరిలో ఇల్లు కట్టము. ఎవ నికి అడవము. అయినను ఘనమె దొరలము కావునీ.

రాముగాఁడు:—దొర లబ్బల మనీ? బలువగల దొరలకు రేయుంబవల్లు నిదుర లేదనీ. మనలకో యింగ వన్నెంఁడేంట్లు కంటికి నల్లగా నిదుర వస్సుగా దనీ.

కోసిగాఁడు— నిజు ని లనీ. సద్దు స ద్దనీ. బొట్టెడేఁడో యుడ్డేదు ఇఁకేటే మనీ?

రాముగాఁడు— అవు ననీ. ఈపేఁడోపోరగాఁడేత్నె ఎం రండనీనూతావ పనుగు పనుగున రాండనీ.

(అనుదు పరుగెత్తుచున్నాఁడు.)

ద్వితీయరంగము.-అరణ్యము.

జయపాలుఁడు-ఘాతకులు.-ఎఱుకలు.

జయపాలుఁడు:—

అనుబంధము 10.

చ॥ ఇటు ననుఁ దెచ్చి యేమికత మీా విటు లాడెద! వన్న! మేలొకో!
యట భవఘుత్రి వన్ను విడి పా! సుతా! నాదెసనుండి యేల యె
చ్చటఁ గనుఁ బ్రామి పోయి? తని చాల బడల్పడికుందు, వన్న! యి
ప్పటి కెటు లైనఁ దల్లిఁ గలపం గద వన్న కడంగి వేఁడెదా.

చెంచోఁడు— నం వనీ యెట్లోఁడా? ఫల తెడనెవపు.

జయపా:— తండ్రు లారా! నన్నేల చంపుపలుకులు పలికెదరు? నే నెవరి కే నేరంబు సేసియుండు? ఘాతుకులారా? ననుఁ జంప మీకుఁ గల్గు లాభంబేమి? నాకుఁ గడు భయ మయ్యె డు. నాయయ్యను జూపిన మీకు వెయ్యాబు వరహా లిప్పించెద. చల్లని నాతల్లిఁ జూపినఁ మీకడుపులు చల్ల సేయించెద. అక్కఱ గలవాయక్కయ్యను జూపిన మీకు మిక్కిలి రొక్కము లిప్పించెద. అయ్యలారా! నట్టడవిని న న్నీ రీతిఁ జంపకుఁడీ; మిమ్ముల వేఁడుకొందును.

ఎఱ్ఱోఁడు— అబ్బా! బిడ్డలు లేక కడుపు గొడ్డో యినోఁడే ఈ కందయ్యను సంపాలె గాని నను సంప నీ వానేత కాదనీ.

పిచ్చోఁడు— అకూనమూ చిన్న సాలు ననీ, మన సాక దిసు సానోనీ. ఆకంటమ్మ మాటకు నాకంటికి నీరొస్సెననీ ఈవోసప్పరి నానేత కాదొనీ.

చెంఛోఁడు— ఓరీ పోంద్రనీ! మీకెఁతటిపాపాలు. తిన్నింట్లే దంతెలెన్నే వా రనీ మీరు ఉప్పుతిన్నోని యానను కీళ్ళు సేయనగు నసీ? నుక్కలాటె లెక్కలేని పాపాలను మేకలనుం బలెగత్తి తిన్నన మాకీ పాపోష్మెం రసీ! షేటలోటకి మోనుపై దయు యుంపు నసీ?

ధీచోన్చేఁడు— బాగకొలఅన్వకన్న నట్టన్గనుండి రూపూ అలమూ మొఖని గుంటలో పాటు నీరు తాగి పా దరింట్లో నల్లగా నిదురకన్న వస్సు నసీ?

చెంఛోఁడు—మీరలు దోవులనీ. పాపోనిపై మనను పెట్టిని రనీ. వాని తల సే సైట్టెద సూసం డ్రనీ. (అనుచుఁ గత్తి యెత్తిన వాలుఁడు పరుగెత్తుచున్నాఁడు అసమయంబున నైఋకులు వెనుకనుండి వచ్చి చెంఛోనిని గట్టిగఁ బట్టుకొను చున్నారు.) ఓరీ! యెనక నను బట్టినోం డ్రోట్లా: విడువిందుండి డ్రనీ. పానంబు పోతెయ్యా రనీ. విడుండ్రనీ

ఎఱుకు— నేలికత్తి నిలేజిన నిన్నె పంస్యాంకాని ఖేకున్న నిపానం ఫుస్కాండు మనీ.

చెంఛోఁడు— అక్కొప్పాపానం థీకండ్రనీ. విడినిటి కత్తి. విడువిడు డ్రని [కత్తి క్రింద పైడుచున్నాఁడు. ఎఱుకులు విడుచుచున్నారు.] అబ్బా! బలికిటి నసీ. వీరెకో పాపోనిపాల దియ్యాంబు లయ్యో బ్బానసీ.

ఎఱుకు:—ఓరీ! దోసకారీ! పనిపాపోని చెప్పి యట్లు గోనెంచే! ఆ కందమ్మనీకేంతవప్పి సేసెనంట్రా?

చెంఛోఁడు—తప్పు సేసెనో రెయిప్పు సేసెనో దపుర్యాన్కే తెల్యాలి. యేళ్ళోణియూస సేయూ ల్నోన్లనీ.

ఎఱుకు— ఏల్నోఁడు శాండు నీ రయేల్నో దటోబ్బని గానీ యాకూనపై పలువిద నీను.

జయపా— అంద్రులారా! రక్షింపుఁడు (అని యెఱుకల కడకుఁ బరుగిడు చున్నాఁడు)

చెంఛోఁడు— పాపోనికల డీనిపో యాదున్న పోసు మాసల దీసు నసీ. ఏమిసేసుం బాపోంద్రారా?

ఎఱుకులు— పోండ్రనీ దోసులారా? ఈపాపోని మా కప్పగిస్సి సంపితే మని సాటించండ్రసీ. మాఱువార తిన్సిం పాపోం డ్రోనీ?

చెంఛోఁడు— ఏం బాబూ? మీాకు కల్లోండ్రమా? కల్ల మాతెల్లోలేదే? కల్లోన్ని కులమోండ్లు వెల్తురు రా దసీ?

ఎఱుకులు— మీాదటు సేనిపో పిల్లోఁడూ పోవు మాఱువార్లపోవు-పోండ్రనీ. పోనిపో మీపాపాలు ఫుస్కాండు మనీ మామూ.

చెంఛోఁడు— నిజ మనీ. అట్లే సేతుం కాని నీ యబ్బాండ్రారా? ఈకందన్నను వెల్తికుండా దాని పెట్టి పెన్నుం డ్రోరీ. కాని బాలూ! మా వార లిస్సేండ్రనీ.

ఎఱుకులు— ఫుస్కాండ్రనీ; పెలాట్లూ రోండ్లూ [అనుచు మాఱుపరపు లెంచి యిచ్చుచున్నారు.]

చెంఛోఁడు—ఎట్టిమిస్నెతు దుడ్డనీ ఇది? యబ్బలారా! ఇది యెన్నట చెప్పిరి రనీ.

ఏతకులు:—మనక్షు పుట్టినిన్ను విడ్డింబము గలసితి మనీ మామ.

చెండోదు:—మా కావిడ్డియుం సెప్పం డ్రనీ.

ఏతుకులు:—పెలారికి చెప్పవిడ్డెం కా దనీయబి.

చెండోము:—నీంచిట్టియది మీకే యుండనీం డ్రనీ. మాము పోతు మనీ!

(అందఱును వెళ్ళుచున్నారు.)

తృతీయ రంగము.

ఉగ్రసేనుని మందిరము.

ఉగ్రసేనుఁడు:—ఆహాహా! ఆ సుందరి యూ చిత్తరుబొమ్మ సౌందర్యాతిశయంబు నా మనముం దహించినట్లున్నది! అప్సరాంగనలఁ బోలు నననిజను లాహావాదికర్మంబుల మేహానివహశ్చేదనంబు సేయుచుండు కాదే? అట్టిచో నా యచ్చరకన్నెలకన్న నెన్నఁ దగిన కన్నెయగు జయమాలినిఁ గలయుటకై యొకరిసహచ్ఛేదనం బొనరించిన నది నాకెట్లు దోష మగును? హా! ఆ యప్సరస లీసుందరీమణి యొక్క యొకొక్కాక యంగమున కైన సరి యౌదురా?

సీ. శశిరేఖ యుండమూ, శశిరేఖ యూ

చెలిఫాలతలం బైనఁ బోలలేదు;

హరిణీసరోజాక్షి యుండమూ, హరిణి, యూ

సఖికన్నుఁగవ కింతసాటి రాదు;

రంభ యుం టందమూ, రంభ యూనునఁబోఁడి

యూరులఁ బోల నీరూరు లోన;

తార యుం చందమూ తార యూసతి

కాలిగోరితోఁబోలక తారు మింట;

నహహా! సుందరిజయమాలి యవయవంబు

లొకటొకటె దివ్యకాంతల నోటుపరచు,

మరుని యారవకర మన మహిఁ దనర్చఁ,

జంద్రపరిపూర్ణరుచికళాసాంద్రయగుచు.

ఆహా! ఇందిందిరాభాలకయు శకలితశశిబింబాలికయుం నగునీబాలికను సంభ్రమంబు గదురఁగూడి తనివిఁజెందుట పూర్వభవార్జితపుణ్యవైభవంబ కాదే! అది పుణ్యపురుషుల అదృష్టభ్యంబనుటకు సందియంబే! ఈ కరభనిభోరు వినుతముఖవిధుపంబుం జూచిన మానవుని మనోమర్మములను మరుఁ డుములం గొల్పఁడా! ఆహా! ఆ గంధసింధుర రాజగమన సుశోధు

బింబ నవలావణ్యామృతసింధువు నందేఁదుటకుం గదా యావసుంధ రాధిపుని సుందరతర సుకుమారకుమార శేఖరుని ఘోరాటవులందుఁ దలిదండ్రుల నెడబాపితి?

మదనదర్పణవృత్తము. కన్నెఁ గలయఁ గాదె చేసితి నన్నంగఁగ్రౌర్యముల్?
నన్నుఁ గనినఁ గౌఁగిలించి నాన వీడి రమ్మనుల్;
నన్నుతు నను జేరఁ దీసి నీసమాను లే రనుల్;
మున్ను దలఁచువాంఛ లన్నియు న్ముదంబుగా నిడుల్.

భళిరే! నాయనర్గళభుజార్గళబలంబు గదా యింతటిసుఖంబు నాకందించునది? భుజబలంబు లేనివానికి బుద్ధిబలం బుండిన నేమి? దైవబలం బుండిన నేమి?

తే. గీ. భుజబలము గాదె సమకూర్చె బుద్ధిఁ జూడఁ,
త్రిజగతీపోషణబలంబు శ్రీహరికిని,
త్రిజగతీశోషణబలంబు త్రిణయనునకుఁ,
త్రిజగతీసృష్టిబల మల యజున కహహా!

ఇఁక నా సుందరినిఁ జూచుక నిలువఁ జాలను. దానిమందిరంబునకుంబోయెదం గాక.

(నిష్క్రమము.)

చతుర్థరంగము.

మంత్రిమందిరము.

జయమాలి:—ఆహాహా! స్త్రీలుగదా పురుషమృగంబులను బట్టుటకై మరుఁడు పెంచిన దీమములు? యువతుల పైపూఁతల మసుకలకును చెలువల వంచనల వలపులకును, మదనప్రదరవిదళిత విక్షేపులై, కాముకులు సుండిం బడినచిత్తలుంబోలె భ్రమించుచుందురు. అహా! ఆ యుగ్రసేను నెంతటివిమోహవారిధిలో ముంచివేసితిని! తెచ్చుకోల్వలపులు హెచ్చించి తెచ్చుగ వెలయాలిమోహంబున్న టించివానినిఁ బిచ్చివానిఁ జేసితిం గదా! మదాంధుఁడై వాఁ డీమాయలు దెలియఁ జాలకున్నాఁడు.

* ఆఖేటవృత్తము. *

మదిరాక్షులు రాక్షసు లం చెన్నక మైయందంబుల్ మాయురే యంచుల్!
మదనప్రదరంబులకు న్మ్రొగ్గుచు మన్ను న్మిన్ను న్గానక యెంతో
మదముల్గొనుచు, న్మదిరా రమ్మని ముందు న్వెన్కన్ దోఁపక పల్కుల్;
హృదయంబు విషం, బధరం బౌ సుధ, యెన్నగ న్మి ల్వెన్నునిమాయల్,

---

* ఇది 21-టవ ఛందంబునందలి 3965?8-దవవృత్తము. స. స. స. భ. మ. త య. గణములు 13-దవ యింట యతియు.

మాయలు మానిసులకు మాననీయంబులుగావని జను లాడుదురు. నాకును సట్టిమాయలు హేయంబు లని తెలియు. అయినను నా చేయంగల దింకేమియు లేక యున్నది. జనకు నానమీఱినం బాపంబుసిద్ధించుం గదా! ఈ లోకమున స్త్రీలు ప్రళయాంతకులని తెలిసియుం బురుషు లేలొకో వారి నబల లని వాడుచున్నారు? జలజనయనలబుద్ధి బలిమికిఁ దులఁదూఁగువా రీ యిలలో లేరు. ఉవిదలకు స్వాతంత్ర్యము వల దని శాస్త్రకోవిదులు పలుకుదురు. అవిశాస్త్రంబులలోనివా క్తే.

అంబురుహావృత్తము.

ధారణి నారులలో చనసాయక ధారకు న్బడి జిట్టలా
ధీరులంగానను మారుతి భీష్ములు దేవతాంశసముద్భవుల్
నారులు గోరిన నేరును వారి నణంపఁ జాలరు పూన్కిమై
వారలఁ బూరుషు లేలొకొ వెర్రిగ వాడుచుందురు మందులై.

యథార్థంబుగ స్త్రీలే స్వతంత్రు లనుటకు సందియంబు లేదు ధీరులు నారులవాల్చూపు లనుశరమ్ము లురమ్మునం దవిలి వారిశరణమ్ముసొచ్చి చరణమ్ముల సేవింప కుండిరి? మూలంగార్చుండిరయే గాలము వైచి యిల నైన నొక్కమై నీడ్వఁ జాలిన చెలుల నబల లని పురుషు లాడుట తమయందు బలంబు వ్యర్థంబుగా నిరూపించుకొనుటకుఁ గాఁబోలు. జగత్తు స్త్రీమూలం బనునది మఱచిరి కాఁబోలు (ఉగ్రసేనుండు ప్రవేశించుచున్నాఁడు.)

ఉగ్ర:—జయమాలీ! నీకు జయ మగుఁ గాక, జయ మగుంగాక! దేహకుశలమా?

జయ:—(సిగ్గు నటించుచు) నీయట్టిబలశాలి చేపట్టి యుండ నాకుశలంబున కే కొఱంతయు గోరంత యే నెట్లు కలుగును?

ఉగ్ర:—(తనలో) బళె! యీ మెపలుకు! కర్పూరంపుంబలుకు, తేనియలొలుకు, మాధుర్యంబుం జిలుకుం గాదే?

జయ:—(తల వంచికొని) ఏ మిది యచ్చెరువు? ఈదినంబున నాకు ముంగోలుగఁ దెలుపక విధివిరుద్ధంబుగఁ జెచ్చెలు లోనికి వచ్చితిరి! స్వతంత్రత చేకూరెం గాఁబోలు? నిజము.

ఉగ్ర:—జయమాలీ!

జయ:—చాలుంజాలు. నాపే రెత్తకుము. నా పేరఁ బిలవకుము.

ఉగ్ర:—అళిచికుర! పేరం బిలిచినఁ దప్పేటి? పరిణయానంతరంబునఁగదా నీ నామంబు గాయత్రీమంత్రంబురీతి గట్టిగ నుచ్చరింపఁ గూడనిదిగా నుండు? సుందరీ! విజయాక్షరకలితం బగు నీనామ స్మరణమాత్రనె నా కఘటనఘటనా కౌశలంబు కలుగుచున్న దాప్రభావ మెట్టిదో తెలియకున్నది,

క. విజయాక్షరనామము మద,
గజయానా! స్మరణ సేయఁ గలుగును శుభముల్;

త్రిజగన్మోహిని! నీవో,
విజయాక్షరనామపంక్తి వెలయుదువు రహిన్.

జయమాలీ! ఇట్టినీనామాక్షరంబులయందు దివ్యమైన దివ్యౌషధ విశేషమో, దివ్యామృతసారమో యున్నది. లేకున్నఁ గ్రోలిన మాత్రనే నాకంపభుజంబు లుప్పొంగి నాయం దొకదివ్య సామర్థ్యంబుద్భవింప నేల?

జయ:— ఉగ్రసేనా! నీ హృదయం బెటు లున్నదో కాని, నీ నామస్మరణచే నా మనం బొకవిధమ్ముగా నుప్పొంగుచుండును. అది యట్టి దిట్టి దని నిర్వచింపం జాల. మఱి సహింప నేరం జామీ!

ఉగ్ర:— జయమాలీ! నిజ మాడితివి. ఆ బాధ నెవ రోర్తురు?

* మ ల య జ వృ త్త ము. *

మలయజగంధిరో! మనసిజబాధలు మనమున మానవు మన నీకనే;
నలికులవేణిరో! యలసితి నంగజు నలబల ముంచెడు నలజడిచేఁ
దలిరులబోఁడిరో! దరికొనెఁ దాపము, తడయఁగఁ జాలనె, తడవు లికన్;
జిలుకలకొల్కిరో! చిలుక పలికిని చిలుకులఁ జిక్కితిఁ జెలి! కనవే.

(జయమాలి పెడ మొగ మిడుచున్నది.) జయమాలీ! అటు లేల మోము ద్రిప్పెదవే?

క. వనజానన! నిన దూనిన,
కనుఁగొనలను నన్ను నీవు కనుఁగొను; చానా!
యనవరతము మనమున నిన్,
గొనియాడుదు ఘనము గాను గోమలి వినవే!

సుందరీ! ఇల నన్నుఁ గడవాని గాఁ జూచుచుఁ గాఠిన్యంబుం బూనెదవు?

చ. మలయజగంధి! యీ మలయమారుత మెన్నఁగఁ బ్రాణబంధువే?
నెలఁ తరో! నమ్మి తేమి నెల? నెయ్యుఁడో? మోముబిడెంబునం గటా!
చిలుకలకొల్కి! మాఱుకొని చిల్కలు పల్కవె! కోకిలస్వరా!
కలకలఁ గూయుకోయిలలు కన్నులనిప్పులు గ్రక్కవే కర్కశ!

(అనుచు సమీపించుచున్నాఁడు జయమాలి దూరంబునకుఁ బోవుచున్నది.) ఇంతీ! ఎంత బలిమాలినను దూరంబున కేగెద వేమే?

---

* ఇది యిరువదియాఱవ ఛందంబున 33290224-గవ వృత్తము. న. జ. న. న. న. న. భ. న. వ. గణములును, 8-15-22వ స్థానముల యతియు నుండవలయును.

ఉగ్రసేనుఁడు:—ఓ. జాలము లేల? యేలు మిఁకఁ జాల నె తాళఁగఁగల్గి!

జయ:— చాలు; నీ

కేలర యింత జాలి! తగు నేమిర? వేళలు రే వ దేర!

ఉగ్ర:— హా!

జాలిపడంగఁ జాల మరుజాలములం బడి

జయ:— తాళు మింతలోఁ

గాలము వచ్చు నీకు!

ఉగ్ర:— శుభ కాలము నా కది నమ్ము నెమ్మదిన్.

అనుబంధము 11.

జయ:—ఉగ్రసేనా! నీ వచనంబులకు నామనం బెంత విచారంబు నొందునో యనునది తెలియంగక యున్నా వేల? నా విచారంబు దైవం బెఱుంగు. నీ కలుకు లనునది నా విచారాగ్నికి శుష్కేంధనములుగా నున్నవి. ఏమి సేయవలెను? జనకునాన కలుగునంతవఱకు మన దుఃఖంబు మనమే యుపశమించుకో వలయు? నీకీ విలంబము కష్టముగా నున్నది. కష్టములేక సుఖం బేల కలుగు? ఉగ్రసేనా! విచారము వలదు. కాఁదగినకార్యంబులు గాక యేల మానును? విదియనాఁడగపడని చంద్రుఁడు తదియనాఁడు దాఁగునా?

చ. విదియని శాస్త్రముగ్గనని వెన్నెలతోఁ జేటు డాఁగిపోవుఁ దాఁ
దదియని శాస్త్రి! నేల యిటు తత్తర మొందెద? వక్కటా, భువిన్
ముదములు హెచ్చుఁ గష్టములు మూఁడి సుఖం బొనగూడు వానికిన్
విదితము గాదె పేదపడి పొందియుఁ గల్గెడు కల్మిసౌఖ్యమున్!

ఉగ్రసేనా! నీ కీనీతులు తెలియకున్నవే? ఇంకం గొన్నిదినంబు లిటులే యోర్చి నాతండ్రి యనుగ్రహంబునం బడక యతనియాజ్ఞానుసారంబుగా వర్తించితేని రాజ్యంబు నాతండ్రిదియగు. అప్పుడు కదా నీపదవి మిన్నందును! నీసుఖంబు స్వర్గసుఖం బగు!

ఉగ్ర:—జయమాలీ! నీమధురవచనంబులు హితప్రియయుతంబులు. నిజము. త్వరపడినఁ గార్యంబు వ్యర్థమగు. నీజనకుని మనంబున కేనాఁడు మనపై దయ కలుగునో నాటివఱకు వేఁచి యుండెద. దిన మొకయుగంబుగాఁ జూచుచుఁ గాచియుండెద. జయమాలీ! పోయి వచ్చెద. (అనుచు సరసరఁ బోవుచున్నాఁడు.)

జయ:—(దూరంబునకుఁ జూచి) ఉగ్రసేనా! దుఃఖింపకు. నాతండ్రికి సర్వం బెఱింగించెద. మంచిది.

నీవు విశేషముపనులవాఁడవు. పోయిరమ్మ.

ఉగ్ర:—హృదయేశ్వరీ ! నీయాజ్ఞ మీఱక వర్తించెద. సెలవిమ్ము.

(ఉగ్రసేనుఁడు వెళ్లి పోవుచున్నాఁడు)

జయ:—మదిరాక్షసోన్మాదమత్తుఁ డగుజనుమంజలె వీఁడు మారమోహరసోన్మాదుఁడై యొడలెఱుంగకున్న వాఁడు. వీఁడు మోహావిభ్రమవిభ్రష్టవివేకుఁడై నే వాఁడినట్టి(?) దుర్వ్యర్థపదవివేదన సైతము సేయుచున్నాఁడు. సర్పదష్టునకు నింబపత్రంబులు మధురములైనట్లు విషయాధీనమనస్కుం డగు వీనికి నా విషమార్థంబులు మధురామృతంబులైనయవి. వెత్తికి వేయివిధంబు లండ్రు గాదే? ఆ వేయింట నిది యొక్కండని యెన్నెద. ఆ! వారివీరి ననసేల? నేఁ బిచ్చిదాననుగానా? ఇట్టి యమానుషకృత్యంబులు సేయఁ జాల నని నా జనకునకుఁ దెలిపిన ననుఁ దల గొట్టునా? ఇప్పుడా లోచించి ప్రయోజనం బేమి?

(నిష్క్రమించుచున్నది.)

పంచమరంగము.

రాజమందిరము.

సునందని.— కవిరాజవిరాజితము.

తనయునిఁ గానక తల్లియుఁ దండ్రియుఁ దాళఁగ నోపని తాపముచే;
వనములఁ జేర్పడి వాయువుఁ గ్రోలుచు వాసిఁ దొలఁగుచు వాడఁగ; నే
మని యెద నేమని? హాన నివంతలు మానసమం జెను. మాధవ! నా
యనుజునిఁ జూపవ యాయపసీఁసుని యారట మాఱ దయాజననీ.

హా! అట్టి మహానుభావునకా యిట్టి ఘోరసంకటములు? పుట్టిననాఁటఁ గోలె భూరిసుఖపదవి ననుభవించిన చక్కని నా తల్లికి నట్టి గహననివాసంబు రాఁ జెల్లునే? చిన్నతనమునుండియు మన్ననలచే నే నాడించుచుండిన నాతమ్ముఁ డేమాయెనో మాయమాయెను? ఆ బాలకుని శృంగారబాలకుని నగుమొగంబు మఱలఁ జూచుభాగ్యం బీ నిర్భాగ్యురాలికి నాకుఁ గలుగునో గలుగదో? దైవం బెఱుంగు.

అనుబంధము 12.

మ. అకటా! బాలుఁడు నిద్రలేచి వనిలో నమ్మయ్య అప్పయ్యరో!
యొకని న్మీరిటు సెట్టి పోవ నగునే? యో యమ్మరో! యంచు; బ
ల్వికటమ్ము ల్తగ నాడియాడి తుదకు న్వేతాను వై. క్రుంగెనో;
అకటా! సోదరముద్దుమోముం గను భాగ్యం బున్నదో లేదరో!

అట్టి సోదరుని విచారంబున నాకు నేమియును తోఁచక యున్నది.

(అనుచుఁ చింతించుచుండఁ గుబేరుండు ప్రవేశించుచున్నాఁడు.)

కుబే:— సునందనీ! ఈ నడుమ నీతీరు వేఱై యున్నదది యేల? ఎల్లకాలంబుఁ జింతించుచుండెదవు కారణం బేమి? చిన్నతనమునుండి నే నిన్నుఁ జూచుచుందును. ఎన్నఁడు నీ వీరీతి ఖిన్నురాలవై యున్నదానవు గావు.

సునం:— కుబేరా! అన్న చెల్లెండ్రుంబలెఁ జిన్నతనమునుండియు నాడుచుంబాడుచు నుంటిమి కదా! నాకెన్నఁడే నట్టి దుస్తరవ్యసనంబునకుఁ గతంబుగలిగె నే? లేదు. ఇపుడు కదా యది నాకు సంప్రాప్తమాయెను. ఈ దుఃఖంబుకొన్ని వత్సరంబులు వెలిఁ బడనీక భరించితి. దినములు గడచినకొలఁది నది దుర్భరమ్మై వెలికి వచ్చుచున్నది. ఏమి సేయఁగలను?

కుబే:— సునందనీ! అట్టిచింతకుఁ గారణం బేమి?

సునం:— ఏమి కుబేరా! తెలియనివానింబలె నడిగెదవు? నాయనుంగుఁదమ్ముని విచారంబు దక్క నాకు వేఱొక్కవిచారం బెక్కడిది యగునే?

కుబే:— సునందనీ! ఎట్టిపిచ్చిదానవు! నీయనుజన్ముఁడు పోయి యయిదేండ్లయినది. కానలఁ బోయి నవాఁ డిన్ని దినంబులు చనిన వెనుక నిపుడు దొరకునే? ఏల నీకీచింత?

సునం:— ఏమి! కుబేరా! అయ్యో! నాతమ్ముఁడు దొరకఁడా? శ్రీహరీ!

చ. కటకట! తమ్ముఁడా! విపినకంటకభూములు సొచ్చినొచ్చితో?
పటుతర క్రూరజంతువుల పాల్పడి వోయితో? భీకరద్విష
త్కుటిలకరాళనీలములకు న్గడుఁ జిక్కుచు గ్రుక్కితో! కటా!
యిటు లగునే విధీ! బ్రతుకు లింతకుఁ దెచ్చితె! పాపి! దైవమా!

హా! అవనిలో నన్నదమ్ములుకదా యాడుబిడ్డలపాలిటిసిరియైశ్వర్యంబులు? తమ్మునిఁ గోలుపోయిన నా బ్రతుకేల? హా! తమ్ముడా! జయపాలా! నీ వరణ్యశరణ్యుండవై యీరీతిఁ బోయెదవని నే నెన్నఁడుం దలఁపనైతిని! హా! (మూర్ఛ నంది క్రిందఁ బడును.)

కుబేర:— (తనలో) నే నేమి సేయవచ్చితి? ఏమి చేసితి? దీనివిచారంబు మాన్పఁ దలంచి వివేకరహితుండనై విచారంబుం బెంచితి. దీని ననునయించు విధం బెట్టులు? ఎటులయినను దీని దుఃఖోపశమనంబు సేయవలయు. నా కామితార్థంబుం బొందవలయు. లేకున్నఁ బ్రాణంబుం ద్యజింపవలయు. ఇదియే నిర్ధారణమ్ము. (అనుచు సునందకు శైత్యోపచారములు సేయుచు) సునందనీ! దుర్భరవిచారంబున నేల నేల వ్రాలెదవు? చాలుంజాలు లెమ్ము. నే నుడివిన నుడువు లూహాజనితంబులు గాని నిక్కువమ్ములుగావు సుమీ.

సునం:— కుబేరా! ఏమీ! అటులయిన నాయనుంగుందమ్ముఁడు దొరకునే కదా?

కుబే:— సందియంబు లేదు. మతిమంతుం డగునాతండు సుఖియై యీ వాలుని శుభసమాచారం బెరయు

టకే చాయల నశేషలఁ బంకిలయున్న బాఁడు. ఘనసంకవీ! చింత వలదు. ఇంతలోఁ యానందంబు గదా కార్యసిద్ధికి శుభసూచకంబు!

ఘనం:— కుబేరా! నీ తుదిపలుకు లను వర్షధారలు ఘనతాపసంతాపితమైన్న చేఁ గ్రాలు నాహృదయంబుం జల్లఁజేసెను. నీయుపురిగం జెప్పితివను బుస సచటి నేల రాక తడసె?

కుబే:— [తనలో] దీనిఁ బ్రోపకుఁ జెప్పితి. (ప్రకాశముగా) కలకంఠితో నాటపాటలం గాలవేపంబు సేయుచున్న ది కాలబోలను. ఘనసంకవీ! నీవు జవ్వని వై యుండియు వయోధర్మంబు లనుభవిం పక యెల్లకాలంబు వంతలఁ గుందుట యేటికో తెలియ కున్నది. దినదినంబునఁ గాలం బిం చించుక గతించుచుండుసుగాని వృద్ధి యగునా? సర్వలోకములు సృజించెడి బ్రహ్మకునైన వ్యా యుఃపరిమితి తగ్గ నన్న మనవోటివారి కమగ నేల?

క. దిన మొకజలబిందువుఁ గోన,
ఘనతరపారాశి యింకుఁ గదవే తరుణీ!
దిన మొక పెల్లఁ గదల్చినఁ,
దృణమ్మా గదె తుహినసగము? తెలియవె వానాళ్,
నీ వేల చేల నై యీరీతి సుఖదూరురాల వయ్యెదవు?

ఘనం:— కుబేరా! నీమాటలు యథార్థములే యగును. అయినను నైసర్గిక సుఖరహితం బగు నాహృ దయంబునకుఁ జెప్పుకోఁదగినంత హితంబుగా నుండునే వయోధర్మ సుఖానుభవం బనఁ బరిణయంబగుట యని కదా నీతలఁపు?

కుబే:— నిజము. నిజము. ఆది నేనెరుఁగుదును.

ఘనం:— అటు లయినఁ గులశీలరూపవయోవైభవుండగు గదా నేఁ బెండ్లియాడం దగినవరుఁడు? అట్టివరుఁడు దొరకమి జవ్వనుల కొక దుఃఖంబగుం గాదే?

కుబే:— ఘనసంకవీ! కులశీలరూపాధికులు మనపట్టణంబునఁ గలవారే? నీ మనంబు వారిపైఁ బోదు గాక? లేటి చూచిన మారుని, నర్తితమానుని, నలకూబరుని, సురపరమానుని మీకు సుందరా కారులు మన నగరి యందొక రయినను, దొరకరే? అరయరే?

ఘనం:— కుబేరా! కులశీలరూపంబుల నాకుం దగినవరు లేరుం గానరా రనుట నిక్కము.

కుబే:— ఇదికదా కన్నులుండిన గ్రుడ్డితనము! అటు లయిన వారే రయినది తెల్పెద వినుము.

మ. సారసగంధి! రూపమున సారెకు మారుని ధిక్కరింతు నే
గూరిమివట్టి గాఁడె నలకూబరుఁ? డా యమృతాంశుఁడన్న నా
కారము దగ్గ భేదమును గాంచు వసంతు దిసంతు గొట్టుదుం
గోరితి నీదుకూడికలఁ, గోమరో! చూడవె నన్నుఁ బ్రీతిగన్.

కునందనీ! మన్మనఃపూర్ణానందనీ! దాఁపనేల? ఓ వికచోత్పలపత్రలోచనా! ఆలోచింపుము. చూడుము. విధరావదుని కుమారులు సౌందర్యంబున నాతోసరిదూఁగువారు? ఆకంతు జయంత వసంతుల రూపంబది యెంతని నే నర్ణింతునే. ఇంతీ! సొగసులదొంతీ! ఓ కాంతా సుధాకరబింబాననా? నా దిక్కు చూడవే. నేను రూపరిని గానా? చదువరిని గానా? ఆలోచింపవే.

సునం:—మత్తకోకిల. ఔర! యెంతటి పొట్ట క్రొవ్విది? యౌర! యెంతటి కావరం?
ఔర! యెట్టికృతఘ్నతాస్పద? మౌర! యెట్టిదురాగతం?
ఓరి సత్కులపాంసనాధమ! యోరి బుద్ధివిహీనుఁడా!
నోరు మూయుము; తగ్గు మింతట నూఱుమాటలు లిం కేటికిన్.

ఛీ! ఛీ! కుబేరా! భళిరా! నీ క్రొవ్వు! నన్నా నీవు గోరినది ?

కుబే:—కామినీ! ఆక్రూరమార ఘోరశరధారలకు సారెసారెకు వేసారి, శరీరము దాటి పోఁ దారిఁ గానక, నినుఁ గోరి, నీమఱుఁగుఁ జేరితినే రమణీ! సఖీశిరోమణీ! నీముఖసౌందర్యంబుఁ జూచిన నే నొక్కఁ డనియేల? సమస్తలోకాధీశులు సైతము వెఱ్ఱి పట్టి మోహార్ణవచక్రంబున సుడిపడి తిరుగుచుందురు.

పణవవృత్తము. భూతేశాదులు భుజసత్త్వాఢ్యుల్,
వాతాహారులు వరమౌను ల్నీ
సీతు క్రీతులు నిజమై కన్నన్,
భ్రాంతి న్నిల్తురు భటులై పంచన్.

సునం:— ఇసీ! కుబేరా! నీ గులువ కూఁతలికఁ జాలును. నీ విచట నుండం దగదు. వేవేగఁ దరలుము

కుబే..—విద్యున్మాలావృత్తము. కోపం బేలే? క్రూరం బౌనే !
పాపాత్ముండౌ పంచాస్త్రుండి
ట్లేపారంగా నేఁచు న్నన్నీ
తాపం బొందెం దాళంజాలన్.

కుదపతీ! మదనవేదనాదోధూయమానమానసుండ నైననన్ను నీలాపణ్యామృతార్ణవంబునఁ దేల్చెదవో ? లేక ఘనతరవియోగవిమోహవిచారసాగరంబునఁ బడఁ గూల్చెదవో? ఇఁక నీయదిరయే యాభారము. జవ్వనీ! నవయౌవనభరితంబగు నీశరీరలావణ్యంబు నవహేమధామంబు న్నిరసించు నాశరీరకాంతిలోన లియ్యమైనతేఱింగదా బంగరునకుఁ బరిమళంబు గొందుపఱిచిన చందంబగు. కలికీ? చిలుకల కొలికీ? తేనియలొలికించుచు మధురసుధాధార

లంజెలుకొంపల నీకేలికి చిలుక పలుకులవెంట నాహృదయంబునకు నాహ్లాదంబు గలిగించు శుభాశయముల నన్నలుకరించి యీతాపం బాపవు. భవన్ముఖేందుబింబాంతర్గతమ్మగు నవసుధాసారమ్ము వలన మనస్తాపమాణంబగు నీముఖబింబాధరంబు దిక్కున్నన చూచుచు స్వాతివానకు ముత్తియపుఁ జిప్పయుం బోలెఁ గాలి మేపి యున్నవాఁడను.

అనుబంధము 13

సునం:—ఓరీ, కుబేరా! నీపని భ్రష్టి మించి పోగానఁ బడుచున్నది. కావున నేనెంత చెప్పినను నీకారు పోఁతలు విడనాడక మరల నన్నే మోహించుచున్నాఁడవు. ఘోగరు కనులకుండట్టి యున్నది. కులగోత్రంబు తెలియంగ నేఱకున్నావు. తారతమ్యంబుం దెలియ వైతివి. అనూజన్మమను మానుఁడ వని యెంచి తిరస్కరింపక పలుకరించిపొందున్నప్పుడు గద్దా యిన్ని వంచనలు నీవుతలంచితివి? నీ వికటనిల్లువఁ దగవు పో పొమ్ము.

కుబే:—సునందనీ!

సీ. వెలఁత! యోజనగంధి కుల మెద్ది?
విఖ్యాతుఁడగు పరాశరుఁ డెట్టికులమువాఁడు?
మెలఁత! యూర్వశి యెట్టికులశీలముల దగు?
వలపుఁదూర్వుఁ డెట్టికులమువాఁడు?
అలిశకుంతలా! శకుంతలకుల మెయ్యది?
దుష్యంతుఁ డెంతటివాఁడువాఁడు?
చెలి! దేవయాని దేకులము? యయాతి
యేకులమువాఁడది నీవు గుఱుతెఱుఁగవె?

తే. గీ. తెలియవే యట్టిమెలఁతల తెగలు మాని,
మానితం బని కూడిరి మంచిమగల,
కులము శీలమ్ముఁ గాల్పనే గుణము లేక?
ధనము గలసినచోట నే మనవు గాక?

సునందనీ! పై దృష్టాంతరంబుల నారసి కులశీలంబుల విచారం బుడుగుము.

సునం:—కుబేరా! మానితంబుగ నీ విచ్చటినుండి వెళ్లుదువా? కెళ్లగెంటింప వలయునా?

కుబే:—సునందనీ! నీవీక్షణాంచలము లను సంకెలలు నన్నిచట బంధింపనేఁ బోవున దెట్లు?

క. మరుబారికి వెఱచుచు నీ,
చరణంబులఁ బడినయట్టి శరణాగతునిన్

సరసకుఁ దీయుచుఁ గౌఁగిట,
సరసగతిం గ్రుచ్చి ప్రోవు సారసనయనా!

సుందరీ! తేటమాటలకుఁ బదివేలటీక లేల? ఉన్నయథార్థంబు నీకు విన్నవించితి. ఇదిగో శరణని నీ చరణంబులపై వ్రాలెద. (అనుచుఁ జాగిలిపడి పాదముల గట్టిగఁ బట్టుకొనుచున్నాఁడు.)

సునం:—(స్వగతముగ) ఏమి యమానుషకృత్యం బిది! భూలోకమునందవివేకుల కార్యంబు లిట్టివిరయే కాఁబోలును? ఇట్టివార్త లెవరిచెవిం బడిన నగుఁబాటు కాకుండును? పిచ్చివారికి హెచ్చగు నిచ్చకపుమాటలు కదా మచ్చికఁ గొలిపి నచ్చిక బుట్టించుమందులు? [ప్రకాశముగా) కుబేరా! నా చరణంబులు విడువుము. నీ వెన్ని యుపాయంబులు నేర్చితివిరా! ఇపుడు కదా నీవు చతురమతి వనునది సిక్కంబయ్యె? నీ చదువు లన్నియు సార్థకంబు లయ్యె. నీయోగ్యత తెల్లమయ్యె. నాచరణంబులు నొప్పి పట్టెడిని. విడు విడుము.

కుబే:—ఇప్రుడు కదా ధన్యుఁడ నైతి. [అనుచుఁ జరణంబులు విడుచుచున్నాఁడు. సునందని వైళంబె వెళ్లిపోవుచున్నది.] (కుబేరుఁడు లేచి భ్రాంతిఁగొని) సునందినీ? నీయడుగుఁదామర లెంతనును పెక్కున మెత్తనై యున్నవే? ఇందువలనఁ గదా నీ దేహంబు కుసుమకోమలం బని జనులు కొనియాడుదురు? నె నీదినంబున ధన్యుండ నైతిం గాదే సుందరీ!

సీ. చకితైణాదృశ్నిభ చపలావలోకన!
ధన్యతఁ గంటి నీదర్శనమున;
మధుకరీచికుర! మోహమధురసాధర!
నేను మాన్యతఁ గంటి నీమాట కతన;
కల్కిచిల్కలకొల్కి! కాముని పూములికి!
గణ్యతఁ గంటి నీకరుణకతన;
మదనునిమదదంతి! మద మారె ముద మూఱ
మనుటలు గంటి నీమమతకతన;

తే. గీ. కంటిఁ గంటిని నేఁ గంటిఁ గలికి సుఖము
జంట యెడఁబాయకే మచ్చెకంటి యింకను
మంటికిని మింటికిని గూర్చి మంట లెగుచు
తుంటవిల్తునిశరవహ్ని యంట దిఁకను!

ఉడురాజముఖీ! ఇపుడు గదా వసుంధరలో నా సరివా రేరును లేరని నా శరీరం బుత్సాహంబున నుప్పొంగుచున్నది! ఏమి? సుందరీ! ఏమియు మాఱు పలుకక, నాముచ్చటలమాట

లకు నూకొట్టక యూరకుండెదవు? సునందనీ! నా హృదయానందనీ! సిగ్గుమాలిన సిగ్గు నేల యనుసరించెదవే? సుందరీ! నవయౌవన వతులగు యువతుల సుఖమునకు భంగకారి గదా కొంటమాలిన యీ పాడుసిగ్గు!

చ. తెలియ న దంత యింత యని తెల్పఁగ రానియనంగబాధలం
దొలఁగఁగఁ జేయ నెంచి కడుఁ దొందరగా వగకానిఁ గూడఁ బోఁ
దలఁచెడి నూతనాంగనల దాపునకుం జని కేలు వట్టి య
గ్గలముగ? నీడ్చి లాఁగుఁ గొంటగాములసిగ్గు తలంప నెగ్గుగాక్.

చెలీ! కలయికకు మనంబు గలసినదో సిగ్గేల? బోటిరో! మాటలాడవేల? సునందనీ! సునందనీ! [అనుచు నలుదిక్కులం గలయంజూచి సునందని లేమి యెఱింగి] హా! సునందనీ! మోసపుచ్చి వెళ్ళితివఁటవే! మోసమా! ఔరా! చేకడి వాదప్పెఁ గదా?

మ. కలలోఁ గాంచినకల్కి లేచి మరల న్గానంగ లేనట్లు, ని
చ్చలు పహౌనద్దములోనిబింబ మరయం జాలంగ లేనట్లు; లీ
యిల్లపై వస్తువు లింద్రజాలమహిమన్ హీనంబు లైనట్లు, నె
చ్చెలిరూపం బకటా! కనుంగొనఁగ నేఁ జెల్లన్ హరీ! పోయెనే!

అకటా! ఆ సుందరిరూపంబు నా కట్టెదుటనుండి నట్టున్నను స్పర్శమునకు నలవిగాక యున్నది! నామనం బరయ నిం తెంతైనను నాసుందరి దాఁగి యుండునా? [అనుచు దిక్కుదిక్కునకుం బోయి యున్మాదంబున]

సీ. హీరాదిమణిమయోదారంపుఁగంబమా!
హీరాళిరదన నీ విందుఁ గనవె?
వైడూర్యభూషిత వైభవ భవనమా!
విద్రుమాధరిఁ గానవే నిజముగ?
యిందూపలోపేతమందిరసుద్యమా,
యిందువదనను నీ విందుఁ గనవె?
హరినీలవిలసితహారికవాటమా!
హరినీలచికుర నీ వైనఁ గనవె?

తే. గీ. కనవె కరభోరుఁ గనకాంగిఁ గంజనయన?
నగపడదె నీకు నలివేణి యలసగమన?
జూడవే నీవు సొబగులసొగసులాడిఁ?
గడఁగి వేడెదఁ దెల్పవే? కదపద్రుమాన!

[అనుచు నున్మాదంబునఁ బరుఁగిడుచున్నాఁడు.]

శ్రీ

సునందనీపరిణయము.

తృతీయాంకము.

ప్రథమరంగము.

రాజమందిరము.

సునందని:— [నిద్రలేచుచు] అరుణోదయమా యిది!

శా. చక్రం బెల్లను జక్కఁగాఁ బెనుచుచు స్వత్వంతయు ల్గాచి యే
వక్రత్వంబును లేక రాజ్యమును దాఁ బాలించి విశ్రాంతికై
యాక్రందుండని చంద్రుని న్నిలుప వాఁ డాక్రందుల న్బెట్ట రో
షక్రోధంబున వచ్చెఁ బూషుఁ డదె దోషం బెల్లఁ బాసె న్భువిన్.

ఆహా! ఆ చీఁకటియను చంద్రుని చాడికి నోడి కాఁబోలు నిన్నటిరాత్రినాకుం గంటికి నిదుర రాక లేనిపోనితలఁపులు మనంబున నాటి బాధింపందొడంగె. మూడుయామంబులు శివరాత్రిజాగరం బయ్యె. నాలుగవయామంబున నించుక కన్ను మొగిచినఁ దోడనె యెట్టివిచిత్రపుఁ గలఁ గంటిని! ఏమిచిత్రమో కాని, కన్ను మూయుటయే తడవుగఁ గంతునింబోని మోహనాకారు ప్రమోలం గని, మఱల నించుక కన్ను మూఁతపడి చెంద నేరని సుఖంబుల నరది కనుల తెఱచి కందుం గదా యా కనత్కనకశుభాంగుఁడు కానరాఁడయ్యె. ఏమిసేయుదు? ఆ మదనమోహనాకారుం డెవఁడై యుండునో కదా.

ఉ. కంటిని గామరూపుని దగ న్గలలోన నవీనసుందరుం
గంటిని గన్ను పండువుగఁ గాననిసౌఖ్యము లెల్లనప్పుడేఁ
గంటిని గన్ను మూఁత యిడి కాన నవేలొకో కన్నువిచ్చి నే
నంటుచుఁ గౌఁగిలించి కడు హర్షము నందిననామనోహరున్.

ఉ. మారునిమిత్రుఁడో? మహిని మాఱటమారుఁడో? మారమారకో
దారకుమారుఁడో? గురునిదారకుమారుఁడో? మాఱు లేని శృం
గార శశిసుతుండో, దొరఁ గాననిజక్కుల తేనిసూనుఁడో,
యారయఁ గంటి నాదుకల నక్కట? నావరుఁ డంచు నమ్మితిన్.

అట్టిసుఖదాత నెదఁజాని నే నెటు లుందు? ఏమి సేయుదు! హా? ఇవియన్నియుం గల

లోని ముచ్చటలు. ఇప్పు డెంత ప్రొద్దెక్కెను? మఱచితిం, జలకత్తెలు వచ్చుసమయ మాసన్నం బయ్యెను. కలకోకిలా! శ్రవణాలకుం జెలువుట సిగ్గులపాటగు. త్వరగాం బోయి జలకం బు లాడెద. (జయమాలి కలకంఠియు బ్రవేశించుచున్నారు.)

జయ:—సునందనీ! తెల్లవారినను శయ్యాగృహంబు వెడలకున్నావదేల?

సునం:—జయమాలీ! ఇప్పుడే మెలంకువ గలిగెనే?

కల:—సునందనీ! రాత్రి నిద్ర మానితివేల యమ్మా?

సునం:—నిదుర మానితినా? ఏల?

జయ:—అది యేమియో మా కేట్లు తెలియును? నీ శరీరం బొక తీరుగ దాని నెఱింగించుచున్నది.

సునం:—చాలునే నీ జాణతనం బింతటం గట్టిపెట్టుము. నాకును నీ మాటలంత కంత కొకవిధంబుగాం గన్పట్టుచున్నవి.

జయ:—నిజ మాడిన నని నాపైం గోపంబు గాంబోలును. అటు లయిన నట్టిమాట లిఁక నాకేల? అర్థముం జూచిన నీ తీరు నీకే తెలియంగలదు.

సునం:—ఓ జయమాలీ! ఓసీ కలకంఠీ! మీపై నాకెప్పుడేని యెట్టి కోపంబు గలుగునటే!

జయ:—అది నిజమేని; కలరీతి పలుకుదువు గా?

సునం:—కలరీతి యేమి యున్న దని, నను బలుకు మందురే?

జయ:—సునందనీ! ప్రొద్దుననే లేచి బొంకు లేల యమ్మా? నీ సమ్మనపలికశైలపు నిజము మఱుంగున నపవలయు నం టమ్మా?

సునం:—జయమాలీ! నిజము పల్కు విషయంబున మృష లేదే?

జయ:—సునందనీ! అటు లయిన నీయుదంతమ్ముం జెప్పం గూడదది కాంబోలును?

సునం:—జయమాలీ! ఏల యీ లీల హేళనంబుం గావించెదరే? నా లోంబుట్టెడు వ్యసనంబు తక్క వే ఱొక్క విధం బగుచింత నా యంతరంగంబున లేదు గదే. నిజమే యిది. ఇంకను సందియంప డేం దగునటే?

తోటకవృత్తము ప్రశ్నోత్తర రూపము.

సునం:—వనితామణి! తమ్మునివంత,

జయ:— లిసీ!

మన సెం తని వేఁచెదె? మానిని!

సునం.— హా!

తనుపారెడితమ్ముఁడె తాళ

జయ.— నిజే,

కొని వత్తురు చారులు కోమలిరో!

సునందనీ! నీ పోషకురాలి సమాచారంబు చారులు జెప్పెదరు విచారింపవలదు.

సునం.—జయమాలీ! ఆ బాలునిశుభంబు లిన్నిదినంబులుగాఁ దే లేనిచారు లిపు డెటులు చెప్పెదరు? ఇంక నేల నీ యడియాసలు?

జయ:—అట్లనకుము. సఖీ! మాతండ్రి నిన్నటిదినంబునఁ గొందఱుచారులం బిలిచి యాఱుమాసంబులు క్షితి వెట్టి యాలోపల నా బాలుని పోకడలు దెలియ్యఁ గలిగినయెడల విధించెద నని బెదరు వెట్టి వారినిం బంపెను. నా కిష్టుండ నయినను వెనకి సమాచారంబుఁ దెత్తురు. ఆ బాలునికిం బ్రాణభీతి నిజంబుగా లేదు. వాఁడు చిరాయువని కదా కాలజ్ఞులు పలికిరి.

సునంద:—నిజము జయమాలీ! జ్యోతిషు లనేకు లావాఁడు వలికిరి. వారిపలుకు లిదివఱకు నెన్నఁ డేని యసత్యములు గావు. ఈ బాలుని విషయమ్ముననుంగూడ వారివచనమ్ములు వమ్ము గాక యుండవలయుంగాదె?

జయ:—ఎన్నటికి నటులు కావు. కావున సునందనీ! నీవు లేనివిచారమ్ములు మది నిల్పి యుల్లాసపాటలు సరకుసేయ కుండుట సరి కాదు.

కల:—జయమాలీ! ఆటపాట లనం దలంపునకు వచ్చెను. వనవిహారంబు సల్పి యెన్నిదినంబు లాయెనమ్మా! ఈ దినము వనంబునకుం బోవల దటమ్మా?

జయ:—సునందనీ! కలకంఠిమాటలు వింటి వటమ్మా? నాకు నదియే యుపేక్షగా నున్నది. వనవిహారంబున వనటలు బోవును. నిజము.

కుసుమవిచిత్రవృత్తము. వనజముఖీ భావమ్మునను నెంతో,
వనమున మేలే వనరుహనేత్రా?
వనతలమ్మందుం వనితలు గూడన్,
వనమున నాడన్ వనటలు వోవున్.

సునం:—జయమాలీ! వ్యసనగ్రస్త మగుమనంబుతో వనవిహారంబు సేసిన నది యేల రుచియించునే?

జయ:— ఉ. నెయ్యపునెచ్చెలు ల్గెలసి నేర్పులు మీఱ నగంబు లెక్కుచో,
నుయ్యెల లూఁగుచో, నుదియ నుద్దులు గట్టుచు వియ్య మందుచోఁ,
దియ్యనిమ్రానిపండ్లు దరిలీపులు మాని నగంగ రాల్చుచోఁ,
జయ్యనఁ గేళికూళి జలజంబులు గోసెడిచోఁ గనం దగున్.

సీ. కాలాహివేణిక లల్లాడంగ వెన్నాడి
బాలానిలము ద్రిమ్మఁగఁ జాఱులీల,
పలుకులఁ జిలుకలఁ బద్యము ల్సెప్పుచుఁ
బల్కరించుచు నవ్వుబాలలీల,

యుండనిపండ్లకు వ్రేళ్లు సాచుచుఁ గొమ్మ
లందింప నేమమ్మ యని యేడ్పులీల,
యద్దంబులోఁ దమయాకారములు గని
ముద్దుల ముద్దులు మోపులీల,

గీ. ముద్దుమాటలఁ బ్రొద్దులు పుచ్చులీలఁ,
సుద్దులను గూడి యుయ్యేల లూఁగులీల,
గద్దరించినఁ గన్నీరు గార్చులీలఁ
జూచి సంతస మందని చూపు లేల?

సునందనీ! ఇట్టిబాలలీలలం గన్నారఁ జూచి సంతస మందుటకంటెను వేఱొకసుఖం బున్నదే? కావునఁ గలకంఠిమనోభీష్టంబునకుమాఱు దలఁపక మనము వనవిహారంబు సల్పుటకుం బోవలయు.

సునం:—మంచిది! జయమాలీ! కలకంఠీ! నీ మనోభిలాషంబునకు నేనేల విఘ్నకారిణి నై యుండవలెను? నగరమ్ము వెలుపట నుండుమన యారామంబునకుం బోయి వనవిహారంబు సల్పి రాత్రి మరల మందిరంబుఁ జేరుకొందము. ప్రొద్దెక్కెఁ బోదము. (అందఱును నిష్క్రమించుచున్నారు)

ద్వితీయరంగము-అరణ్యము.

సుదేవుడు. [అంగ దేశపురాజకుమారుఁడు]

సుదే.—ఉ. దూరము లయ్యె సేన లిటు దూఱితిఁ గానన భూము లక్కటా
క్రూరమృగాళి దాభయద ఘోరనినాదము పిక్కటిల్లె; నేఁ
డారయ దారిఁ గాన కధికార్తిని ధైర్యము నీఁగి స్రుక్క, యే
ధారుణిఁ గందు, నెవ్వ డని తాకుచుఁ గంటిని గంటకావనిన్.

చ. చటుల విభాకరోరు తరచండకరంబులు హెచ్చ నిచ్చట,
న్నటకట! ధారుణీతలము గ్రాఁగుచుఁ గాయము మంటలెత్తె హా!
పటుతర తాప మెల్లెడలఁ బర్వి హరించెను ధైర్యసార, మిం
కెటులు శరీర మోర్వఁగల? నద్ది యుపాయము దప్పివామెగన్?

హా! ఏమిసేయుదు! మృగయాసక్తుండనై కిటికరటిషీంకారారావంబులచే భీకరం బగునిష్ఠుర ఘోరాటవిం జేరితి. వెంబడించువారి వేర్వేఱంబంపి వారికిం దూరస్థుండ నైతి. నానాతరునికరలతావితానాచ్ఛాదన సాంధకార పూరితంబై యగమ్యంబగు గహనంబు

ఘూటితి. ఇప్పుడు దూఱినదారిం గానక తిరిగి తిరిగి వేసరితి. అక్కటా! ఈ దారుణ ఘోరాతలముం దుదకుం గంటిని. అయ్యో! ఆ ఘోరాటవియందింత భూరుహచ్ఛాయయైన నుండెనుగదా! ఇచట నెచటం జూచినను గంటకింత గడ్డి పోచయైన నగపడక యున్నయది! ఈదిక్కునం బోయెదనన్ననో, కఠినవిషమోపలస్థలంబు. ఆ దిక్కునం బోదు నన్ననో, చండకరకిరణతప్తసికతాతలంబు ముందు బోవుదు నన్ననో, దూరాగమన ప్రయాసాతిశయంబుచేత నడుగిడ నోడలు వడంకెడు. నిలిచెద నన్ననో, కీలికీలలంబోలె మధ్యందిన భాస్కర ఘోరకర నికరజ్వాలలుగ్రాలుచు దేహమును దహించెదు. హా!. హా! అలసితి. సొలసితి. తెలిసితి.

అనుబంధము 14.

శ్రీహరీ! దేహంబు నిస్సత్త్వం బయ్యె! దాహంబు మితి మీఱెను. చండభానుని కరతాపంబుచే శరీరంబు క్రాగి దేహాంతర జలంబు పొంగి పొర్లినట్లుగ స్వేదం బుప్పతిల్లుచున్నది:

మ. మును మేఘుం డనువర్షివర్తకుఁడు, తా భూలోకజీవాళికిన్
ఘనరూపంబున నప్పు లిచ్చి, మరల స్కాలంబులో నీక యీ
మనుజుల్ క్లేశము సేయ; భూర్తుఁడగు నామార్తాండునిం బంపి, ము
న్నొసఁగిన వే గ్రహించినయప్పు వడ్డి మొదలుం గొన్నట్టివాఁ డుగ్రుఁడై.

హా! ఏమి సేయుదును? ముందు త్రోవ తోఁచకున్నది! [అనుచుఁ గొంతదూరము ముందు పోయి] ఏమీ! దూరంబున నొకభూరుహంబు మేఘవర్ణదీప్తిఁ జూపట్టెడు! నిజము నిజము. అది భూరుహమె. అదృష్టకిం బోయిన నా ప్రాణంబులు నిలుచు. దానిం బొడఁగనినమాత్రనె మనసున ననిర్వాచ్య మగు సంతోషము పొడముచున్నది.

క. ఖరకరకరతప్తుఁడ నహా! కర
మరుదుగ భూరితరువుఁ గాంచుట యరయన్
సిరిఁ గలవున నిరుపేదయు,
ధర పాలికుఁ డంబుధరముఁ, దగఁ గాంచుటె పో.

ఆమహీరుహంబు జాడం బోయి మిగిలిన నా యాయాసంబుం దీర్చికొనియెదం గాక, (అనుచు, నించుక దూరంబు పోయి) ఆహా! చేరువ నొక సరోవరం బగపడెడు. ఆతీరంబుం జేరి నీరు ద్రావి నా దాహంబుం దీర్చికొనియెద. (అనుచు వనములో దూఱి నీరుఁ ద్రావి) బళే! యీ నిర్మలోదక మాధుర్యమహిమం బెంతని నేఁ గొనియాడుదును?

గీ. సారవిస్తార కాసారవారిపూర, మ
ధురిమముఁ జూడ మధురసమగువు లెంత?

ఘుఘుమమధుపక్వ మాధవీ ఘుఘుమమెంతే!
త్రిదశవరులకు నాహార మిదియె నిజము.

ఔరా! ఈకాసారవారిపూరమధురిమ మింత యుండు నే! ఒరే, చండకర ప్రచండకిరణతప్తమైన నాదాహాతురంబై దీని కిట్టిరుచి గల్పించి యుండునా? హా! దాహపీడితునిరొండ మరణచిహ్నములు లగపడుంగాత?

ఉ. నాలుక యెండెడు; నోటఁ దడి న్నాశనమౌ, నధరంబువాడు; గ
ర్ణాలయముల్ల్లియంబు లయ్యె; నాసికనాస విలాస మ్మూడెడుం;
గాలు గదల్ప రాక కడుఁ గాడ్పడె. దేహికి, నెంతపాయమో
నాలి య ఘోరదాహా! మది నామది గోర నిఁకెంతవారికిన్.

హా! ఇంతటిదాహంబు ననుం బంపఁజైరి కలుగనను నేఁ గోరను. ఔరా! ఈ కాసారవిభవంబు! స్వచ్ఛతరాంబు సంపూర్ణంబు! కల్లోల కలితతోయ ధ్వానవిస్తారంబు! కంజాతకింజల్కపుంజ నితాంతద్యుతి చారుశీకంబు! దూరప్రయాణాతి ప్రయాసజనార్తి దూరంబు! ఇదె నీ వనవిభవంబు నందనవనవిభవంబు నపహసించుచున్నయది.

సీ. సాలజాలము సురశాలలఁ గెటు, నింక
సురసాలముల నేను జూడ నేల?
తాళములోనేటు పాతాళమునకు దిగె,
నేల హింతాళంబు లెంచ నాకు?
పొన్నలఁ బొగడుట పొందుగా దను నాకు,
సురపొన్న బొగడుట సులభ మగునె?
నాగమునుం గని నలువ మోసెన నంగఁ!
బున్నాగమ్మున కొద్ది పురుడు సేయ?

తే. గీ. కొల్లలుగ నెల్లతావుల నుల్లసిల్లు,
మల్లెపూవుల తావుల మహిమ లెన్నఁ
జాలనన, నాగమల్లెలసార మింత,
యనఁగ వశమౌనె? యౌరా! యీవనవిభవము,

సీ. కమనీయకల్లోల లహరీసకలితంబు,
విమలాంబుకాసారవిశ్రుతంబు,

అంద భూరుహవిరచమందారమహితంబు,
సుందరమాకందసురచిరంబు;
కరకేళికేతకీక దళిక విద్ధంబు;
కాంతకాంతలకసుకాంచనంబు;
మధుసుధారసపూరమధురాంబుసారంబు,
నారికేళాదికనగ యుతంబు;

తే. గీ. మందమారుతకందళీమానితంబు;
కుందకుట్మలబృందోపసుందరంబు;
నందనంబునకంటెనానందదంబు,
నందమగు సోర! యీవనమందిరంబు.

రతల॥ సురవరోత్తమనందనం బిది చూడ సొంపులు గుల్కెడిన్
గరుడవాహవిహారనందితక్రమకేళివనంబె పో
సురుచిరాతతసాలసంగతశోభితాండజజాతముల్
సరససారససారసంయుతసంపదాద్యభిరామముల్.

అనుబంధము 15

ఇట్టివనరమ్యం బెంతని కొనియాడుదు ! పరిపూరిత నానాఫలతరు నికరలతాశోభితంబు, బంధురతరకురువిందమందిరసుందరంబు, మధురమాకందబృందంబులయందంబు, నమంచానందకందళిత హృదయారవిందంబగు సరవిందంబు, ననిందిత త్రిలోకవందిత త్రిదశానందంబగు నందనవనంబు. మందార మాకంద మకరందరసఝరీపూరంబు, కలహంసకీరమదకోకిలానేక విహంగ ప్రభూజితంబు, కమనీయ శైరవోత్పలకల్హారకలితకాసారంబు, రాజితరాజీవరాజమరాళ విరాజితంబునిట్టి వనమహిమం బెంత కొనియాడినం దీఱును ! ఆహా ! మార్గాయాసమువలన నెంతయు బడలియుంటిం గానఁ గంటికి నిదురవచ్చుచున్నయది. ఈభూరుహంబు క్రిందనొక్కింత పండుకొనియెదం గాక. నిద్రకదా, పథికుల శ్రమమునకుం బరిహారణౌషధమ్ము?

ఉ. ఎయ్యది పూరుషావళికి నేకటిప్రేయసి రాత్రివేళలం?
దెయ్యది సర్వకాలముల నెక్కుడువంతలఁ గుందువారిమే?
లెయ్యది యద్వితీయసుఖ మియ్యది యంచు నిరూఢి చేయు? వే
తెయ్యది నిద్ర గాక యది, యెన్నివిధంబులఁ జూచిన సృష్టికిన్.

ఇట్లివిహిమాత్రీశయమూనితంబు గద్యా నిద్దుర ! (అనుచు శయనించుచున్నారు.)

(ప్ర. సునందినీ కలకంఠీ జయమాలులు)

వృ ష భ గ తి ర గ డ.

జయ:—నందనం బిదె పో యనఁ దగు నందనంబు సునందనీ! కను
కల:—నందనందననందనున కానందదం బిదె సుందరీ! విను.
సునం:--అంద మలమాకందబృందములందు ఫలముల నందుఁ గీరము;
జయ:—మందగమనరో! యిందు నందును మందగతిని సమీరవారము;
కల—ఏలొకో! కోయిలలు గన్నుల నెఱ్ఱఁజేసెడు పాడుగుణములు
సునం—గోల! పల్లవరసముఁ గ్రోలుచు గ్రుడ్లఁ గ్రక్కెడు నగ్నికణములు;
జయ.—కాదు, సఖ! నీకంఠరవమునఁ గడుపుమంటగ నుండు వానికి.
కల—కాదు కాదన వలదు, నిజముగు కారణం బదె మాట లేటికి
సునం—అంచయానరో! యంచలంచల నంచగుమిఁ గని కుఁని ప్రోవవె!
జయ—అంచితం బగునాటఁ గలవు మటంచుఁ బదములఁ బడెడుఁ గావవె!
కల—కాంత! కను సేమంతిబంతులకాంతి యింతుల కెంత సమ్మతి!
సునం—ఇంత యుం తనరానివింతలె! యింతి వనసీమంతినీద్యుతి;
జయ—అలరువిల్తునియలుఁగు సుములవి యలరుఁ బోణిరో యలరు లంటకు;
కల---అలకులంబులు సులియున ద్యోడ నలికిచా నీ వచటి కేగకు;
సునం.---అల్లనల్లనఁ బోయి మొల్లల నలిమి గిల్లవె యెలనగమనరో!
జయ—జల్లులాడక కొల్ల వెట్టవె జాల మేలొకో? సొగసులాడిరో!
కల—కొమ్మ! యీ విరిగొమ్మఁ గనవే! ఘుమ్ముఘు మ్మని తావు లలరెడు.
సునం—కమ్మమధువులు చిమ్ముచును వేగమ్మె రమ్మిటు చెమ్మ లడరెడు
కనవె తిలకముఁ గన్నుఁగోనలను గనకలతికా! కలయఁ జూచును;
జయ—తనివి దీఱఁగఁ గౌఁగిలింపవె తనది కురువకతరువు ననుచును.
కల--పొన్నపూచునె సన్నుతాంగి! పొగడునగప్రులు నగిసఁ జూడవె.

సునం--కన్నెరో! ప్రేంఖణము పూమనె కలరవంబునఁ బాట పాడవె.

జయ---కినుకచే నీ వేలొకో కంకేళిఁ దన్నక యూరకుండెదు?

కల---వనట ననుచు నె యమమియవే యీ వకుళ మేలనె గారవించెదు?

సునం--చిలుకపలుకులు పలుక గోఁగులు చిగురుజిగితోఁ జెలఁగి మెలఁగునె.

జయ---అలుకతో నెదరించి పలికిన నలరి చాంపేయములు కలుగునె.

కల---మమతతో లేమావి నంటిన మానినీ! మన మరలఁ బూచునె?

సునం--కమలనయనరో! సింధువారము కలయ నూర్పులు విడువ ననుచునె

జయ---వనజనయనరో! వనవిహారము వలదు వలదే జలవిహారము?

కల----చనుమిదే చెలి! జలజజాలము చాలఁ గలిగిన నగును హారము.

సునం--సారెసారెకు సారసారససారసంబుల నేల గోరెదె!

జయ---సారసాక్షిరో! సరసత ల్లని సరస నుండెడునలపిఁ జేరదె?

కల---వనిత! లలితపు లతలడోలల వలదె యూఁగఁగఁ బలువితంబుల?

సునం--వనరుహాక్షిరో! వినుపఁగదె వనవర్ణనాధికభాగ్యలీలల!

జయ:—కలకంఠీ? మనసునందని యావనవిభవంబు వినఁ గోరెదిని. వర్ణింపఁగల వంటె?

కలకంఠి---చ: శుకపికశారికానికరసూక్తులు మంగళవాద్యనాదముల్;
ప్రకటితపుష్పమంజరుల భాసిలుబాసిక లెంతో భవ్యముల్!
సకలపరాగగంధముల సొంపవ లక్కలు బుక్కమోదముల్;
రక మగు మాధవుండు, వనరామ వివాహము లాడుచిత్రముల్.

ఇట్టి మాధవవనరమావివాహమహోత్సవంబులు కన్నుల కలుములుగా నున్నది, సునందనీ! ఈశుకపిక శారికానికరముల కలకలంబులు. నీ నీహారనీరప్రపూరితపుష్పలీలరంబులు, నీ కమనీయకమలకల్హారకలిత కమలాకరంబులు, నీ నవరత్నఖచితకందరంబులుం, గలయం ప్రసృగమదఘనసారగంధసారశారభావృత విహారారామంబుల విహరించు మందమారుతంబు, ఆహా! యీవిభవంబులు గల యుద్యానవనంబును వివరించి వర్ణింప విరించియుం జాలఁ డన దీని సాకల్యంబుగం గొనియాడ నాతరమఁటే!

జయ:—చెలీ! సునందనీ! ఏలనే మాటాడక అచ్చపడి నిలిచితివి?

సునం.---చ. తరుణిరో! యెట్టికాలమునఁ దర్శితిమో గృహసీమ లక్కటా?
యురుతరశాప మెల్లెడల నుగ్రముగాఁ దను వంటి క్రాఁగు; నే

నరయఁగ జాల నేమొ, యొకనైనను నింపని తోఁప దయ్యెఁ; నా
తరమె శరీరభార మిఁకఁ దల్పఁగఁ? దథ్యము నమ్ము, కోమలీ!

జయమాలీ! నాకేదియో చెప్ప నలవి కాని వికారంబుగా నున్నదే. ఇట్టి దట్టిదని నిర్ణయింపఁ జాల కున్నదాననే.

జయ:—ఆహా! సారసాక్షీ! చేరువ నున్న సహకారభూరుహఫలసారములు మన మలరారఁ గ్రోలి కీరములు క్రీడలం జేయుచుండు తీరుం జూచితే?

వనమయూరవృత్తము. శ్రీవనమయూరముల చెన్నుఁ గన వేమే?
యీ వనజహారముల నీహఁ గొన వేమే?
యీ వనవిహారముల యింపుఁ గన వేమే?
యీ వనమె జీవనమె యింతి విన వేమే?

సునం:—జయమాలీ! చాలుఁజాలు. నే నెట్టి చూచినను భయంకర శత్రువర్గంబులోనిదిగనే తోఁచుచున్నది.

వసంత తిలకావృత్తము. నా కేవియు న్వలదె సాతిరొ యంబుజంబుల్
నాకేశ్వరావరజనందను చంబకంబుల్,
కేకివ్రజంబు బలుకేకలు భీకరంబుల్;
రాకాసిహాసములు రామరో! నంకనంబుల్.

జయ:—సునందనీ! నీశరీరతాపంబునకుం బ్రశాంతకముగా నింతలోఁ జలువల రేఁడు వచ్చెడు నదె చూడుము.

ఉ. తామస మెల్లఁ గూల్చుఁ దనుతాపము లెల్ల నడంచు, ధారణీ
భామల కెల్లసౌఖ్యములు భాసిలఁ గూర్చు సమస్తసృష్టికిన్
ధామముఁ దెచ్చి యిచ్చు, నిరతంబును వెల్వలఁ బ్రోచు దైవ, మో
భామిని! చంద్రుఁ డిప్పు డిట భాసిలు వాసిగ నూఁడదిల్లుమా.

సునం:—జయమాలీ! కన్నకష్టంబులం బడక భూరితరైశ్వర్యంబుతోఁ బుట్టిన యీభూజనులకు నెట్టిదుర్గుణంబు లుద్భవించునో, యుత్తమసద్గుణంబులు సిరితోఁ బుట్టువగు నీచంద్రునకుం బుట్టె. వీఁడ మృతపదనవిషహృదయుఁడు. వేపచెట్టునం దీపు లేనట్లు విషజనితునకు సుగుణం బుద్భవింపదు. దానిం జూడ నగునా?

(1) మ. గిరిజాధీశుని యుత్తమాంగమునఁ దాఁ గ్రీడించుఁ గీ డున్న కా
సిరిజేని స్తనుఁ డాఁకె నిల్చు, గురుదారాపిప్రత్న్యముం గూడెదున్

నరిణాద్యాపల మత్స్యమెల్లఁ గళఁచుం, గాఢింపడుం దమ్ములన్,
సిరితోఁబుట్టినవాని కీగుణము సంసిద్ధంబు గాదే భువిన్?

(2) మ. సకస స్థానలు దారలై సకళ్లలై సాంగత్యముం గోరుచున్
సరవిన్ రాఁ, బురివిచ్చి వాధి, నకటా, సంత ప్తలం జేసి, రా
త్రిరి సౌన్యస్థలవాని మై, కుముదినీ స్త్రీఁ గూడుఁ జంద్రుం, డిసీ!
సిరితోఁబుట్టినవాని కీగుణము సంసిద్ధంబు గాదే భువిన్?

(3) మ. హరిణాంకుండు సదోషుఁడుజ్జ్వలుఁ డహా! హాలాహలం బాత్మలో
ధరియించున్; ఘనమార్గ ముంచు బయలం దాఁ దారు; మిత్రాగమం
బరయ న్లానుఁడు; రాకఁ గూడుఁ; గుజయోగానంధుఁ డై నిక్కెడున్;
సిరితోఁబుట్టినవాని కీగుణము సంసిద్ధంబు గాదే భువిన్?

(4) మ. స్ఫురదుద్బారవిచారమానికులసంభూతాత్ముఁడై వీఁడె యు
ప్పరవీథిం, గడుసమ్మతం బని సుధాప్రాప్తి న్మదో న్మత్తుఁడై,
సిరిచేఁ జెల్వగు సోదరీగృహము సాక్షిల్లంగఁ జేసు; న్భళా!
సిరితోఁబుట్టినవాని కీగుణము సంసిద్ధంబు గాదే భువిన్?

(5) మ. సిరిచే నాసరివారు లేరనుచు వాసి న్బాసి, గ్రద్యుమ్నమున్
బరదారాదుల పాలు చేసి, పిదప న్బాండుక్షయాద్యాఘులన్
నిరసింప న్బడి స్వావనీతలమున న్నిల్వంగ లే కేగడున్
సిరితోఁబుట్టినవాని కీగుణము సంసిద్ధంబు గాదే భువిన్?

అకటా! ఇట్టిదుర్గుణాధికుండగు చంద్రునిం జూడ నేలనే? కొనియాడ నేలనే? చాలుఁజాలు. సూర్యుండస్తగిరిం జేరనుద్యమించెను అదిగో కనుము.

ఉ. పుట్టుచుఁ గర్మజాలములఁ బుట్టఁగఁ జేయును బ్రహ్మరూపుఁడై;
నిట్టగ నిల్పి కర్మముల నిక్కఁగఁ జేయును రుద్రరూపుఁడై;
గిట్టుచుఁ గర్మపాశముల గిట్టఁగఁ జేయును విష్ణురూపుఁడై;
యిట్టి త్రిమూర్తికర్మకరి యేగెడుఁ జూచితె పశ్చిమాద్రికిన్.

జయమాలీ ! పొద్దు చాల మీఱెను. మనము వెళ్ళెదం బోయి, కుంద మందారారవిందాది కుసుమబృందంబులం దెచ్చి, మందిరంబునకుం బోదము.

జయ:—సునందనీ ! మంచిది. నీమనో భీప్సితంబు. (ఆలోచనతో కొంతసేపు పైనఁజూచి) ఊఁ, అను

ఘటించెదము. (వేర్వేఱుం గొంతదూరంబునకుం బోయి కలకంఠితో) కలకంఠీ ! మన సునంద ని ఘనంబుగఁ జెలికిఁగొంటి వచ్చె.

కల:— మనంబు తెలియు దేమి? ఉద్యానవనంబునఁ బ్రవేశించి నప్పటినుండియు దాని తీరొకరీతిగా నుండెడి, అది యేమో నాకుం దెలియదు.

జయ:— నీవు బాలవు, నీ కివి యెట్లు తెలియును? సునందిని విరహార్తిచే బరితపించుచు మన కది మఱుఁగుపఱచుటకై రహస్యముం గోరుచున్నది. మన మిరువురము నొక యుద్యానంబునం దూఱి పొంచివిందము.

కల:— అమ్మచెల్లా! యెట్టిమాట లాడెదవే? పొంచి వినుట మంచిదఁటే?

జయ:— కలకంఠీ! యెంతటిగోలవే నీవు?

గీ॥ చంచలాక్షిరో వినవమ్మ పొంచి వినుట,
మంచిగుణ మంచు వ్రాసె సముచితముగా,
ప్రాంసయానల నిటిలంబులందు నజ్జుడు;
కాన్కఁ జానల కది యుగ్గుతోన కలిగె.

నీవు బాలవు కావున నీకిట్టివి తెలియవు. ఊరక నావెంట రమ్ము. ఈ పొదరింట దాఁగుదము. (అనుచు నొకలతాగృహంబున మాటువడుచున్నారు.)

సునం:— (ఏకాంతప్రదేశంబునం గూర్చుండి)

సీ॥ హా! రామరామ! నే నారామమునఁ దూఱి
యారామములను జేరి యారజమునఁ
గోరిక లీరిక లూర ముదం బార
గారవంబున విహరించ సారమతిని
ఖేలనము విహరింప, చిత్తమీళ్ళే మతిఁ జేరి
తీరుగాని వికారధార మయ్యె.
గిరగిర మని కులగిరులు తిరుగసాఁగె,
నరుదార నాకసం బవనిఁ బడియెఁ,
తే॥ గీ॥ చెమ్మరల శైత్య మక్కటా! దిమ్ము వట్టె
జిలుకపలుకులు చెవులకు ములుకులయ్యె
నళుల యులివులు నా కశు లయ్యె నకట!
చెలుల సల్లాపనములు బలు చిలువ లయ్యె.

అనుబంధము 16.

అకటా! ఆ రామమును దాఁటి విహరించినతఱినుండి మిలమిలాయు మనోవికారం బుద్భవించి సరివారి సరసపల్లాపంబులు సైతము విరసంబులై తోఁచె. కలలోఁ గనిన కామసుందరుఁడు కంటికిఁ గట్టినట్టగపడెను. ఏదారిఁబోయిన, నేవరిఁ దూఱిన, నేగిరు లెక్కిన, నేయాఱములు సొచ్చిన నేతరులనీడ నిలిచిన, నే కీరములఁ బల్కరించిన, నేశారికల హెచ్చరించిన, మిాఱిన బాధలకు సాకారం బయ్యెం గాని, నెమ్మదిలే దాయె. మది బెదురుగా బదరుచిలుకల దురుక్తులకు, మాలకాకులు పెంచినకోకిలపోతలకు, మద మేఁతిమదవతులపాలి మాడలుగా నలుచుశారికానికరవచనులకు, మధుపానప్రమత్తులే మదిరాక్షుల రొమ్ములపైఁ బొదలు దుమ్మెదల ధ్యానములకు, గుండెలు ఝల్లు మనఁగ, మది తల్లడిల్లఁగ, నా సుందరుని సంయోగాభిలాష హెచ్చఁగ నాయనురాగరసంబు మనంబునఁ బ్రాణ్భవించుచు, ఏకాంతమై పోకాన్ దేహతాపంబుచేఁ బొంగుచు నాకిట్టి పట్టిసని యెఱుంగ లేని వికారంబులం బుట్టించె. నే నీవితలతో నిటుకుందుచుండ వైళంబె కితలిక తాతలంబులఁ జేరిన. (అనుమానించుచు) ఏమో! ఈ మహీరుహచ్ఛాయ నెవ్వండో మహానుభావుండొకండు విశ్రమించుచున్నవాఁడు! ఆహా! ఇది కదా! పురుషసౌందర్యంబు! వీనికి రాజకుమార చిహ్నము లున్నయవియే! ఏమీ! వీని నే నెచ్చటనో చూచినట్లున్నది! ఎచటఁ జూచి యుందును? నిన్నటిరేయి నాకలలో వచ్చిన కామసుందరుఁడితఁడే యై యుండునా? నిజము. అనుమానమున సందియంబేమి?

అ ను బ ం ధ ము 17.

సీ. జిగియమగులు చూడఁజిగురుల నగియెడు,
నడుము చూడఁగ లేదు పిడికెఁ డైన
మోముచందము చందమామ యందము మాన్చు,
నను రాగ రాగ మారాక! మోవి!
అఱమోడ్పుఁ గన్నులే యరవిందములఁ గ్రేలు,
నఱనెల నైల్చు నారౌర! నుదురు!
చెకిలి చెక్కులచెన్ను చెఱచుఁ జంద్రికకాంతి,
చపలాల్రతాని భచ్ఛాయ మేను;
తే. గీ. నవనవంబులు శ్రీనిధు ల్చెవు లయారె!
నవన మొనరింప నవు నౌర! నాసచెలువు!
నరుదిగళమున కింతటి తపము దరము!
మల్లెమొగ్గలచాలు పోపల్లునరుస.

హా! ఇతఁడు నాకిలలో వచ్చి, కలకాలంబుఁ గాచి యుంచిన నా పూర్వపుణ్యంబు నపహరించి, యీవనతలంబున నున్నవాఁడు. ఔరా! వీనయుండనఁ; గ్రంథంబుల వినుచుండిన యాశ్రీవర సుపర్వ భుజబల రమణీమనోహరుల నేమి, యానవర రాకాసుధాకరుల నేమి, యీ సుకుమార రాజకుమారుని సరిపోల్పంగలరా? ఔరా! వయోవిలాసభరమా! భళిరే! నా పూర్వభాగ్యార్జిత పుణ్యంబు నాకై యీరీతిఁ బురుషరూపంబున ఫలించెంగాఁబోలు? వీనిం బల్కరించి చూచెదంగాక. (ఒక యడుగుదాఁటి) ఆ పరపురుషుని నే నెట్లు పల్కరింతును? స్త్రీలకిది దుడుకుఁదనంబు గాదే? ఏమీ! వీఁడు నాకుం బరపురుషుం డెట్లగు? ఈ మోహనుని మోహనమంత్రంబు చే బంధింపంబడిన మనంబునకంటెను నాకు వేఱొక మనం బున్నదే? లేదు లేదు. ఈసుందరునిం గన్న నిమిషంబున నే మన్మథుని నా యుత్సాహంబు లేక యీ యొక్క రాధారణంబు గలిగె. అట్టి నిర్ధారణంబు మరల్ప హరి హరపితామహులకును దరంబు గాదు. ఈ సుందరుం డలసి సొలసి హాయిగా నిదురించెడు చందంబు కన్పట్టెడు. నిద్రాభంగంబు సేయనో పి? (అని సంకల్పించుచుండ, సుదేవుండు నిద్రలేవఁగా సునందిని యొక చంపకము చాటున దాఁగియున్నది.)

సుదేవుఁడు:— (సునందినిం జూచి స్వగతమ్ముగ) తొలకరి దినములమించుల మించెను నీ చంచలాక్షి, యీ యరణ్యంబు రూపవతియై యుండెను. ఈబాలను, బాలేందు ఫాలను, హరిణీలలితాలకజాలకుం జూడఁగవి యుండం బీయాలలోన రమే? ఈ రేడులోకంబులలో నిచట నేనిరూపఁ గలదా? ఈ జవ్వని యిట్లనియుం జవ్వనికై నిలిచి యుండునో? ఈ కుందరదన సారసవదన నా చేపనుండి చంపక తరుమూలంబు నందాఁగె నేల?

అ ను బం ధ ము 18.

క. మలయానిలచలనంబుల,
నలకలు చలియింప, నట్టియలికులములు బ
ల్వలవున నులియుచు గాఁగనో,
చెలి వెన్నిలి చంపకంబుఁ జేరె న యా రే!

ఈ కలికి కన్యగా నగపడెను? పల్కరించిన నేమగునో? ఏకాంతంబున మఱుఁగువడి యున్నమానినీమణినిం బల్కరింపఁ జెల్లునే? పల్కరింపకున్న మనోరథం బీడేఱు టెట్లు? ఆ సుందరి కన్య కానిచో నాకిట్టిమనం బేల గలిగెను? పల్కరించి చూచెదం గాక. (ప్రకాశముగా.) ఓచంచరీకాలకజాలకి! ఓచంద్రార్ధనిటల! ఓ చారుచమూరు లోచన! ఓచంపకసుమసహనాస! ఓచంద్రికాసమహాస! నీ వెవ్వరి దానవు? ఈ చంపకతరుమూలమునం దేల దాఁగితివి?

సునం:— (వస్త్రము సర్దుకొనుచు సిగ్గుతో నిలుచుచున్నది.)

సుదేవుఁడు:— ఓ చాంపేయభూజమా! ఆచంపకగంధి యాగంధగజగామిని యాపూర్ణేందువదన నీచాటు

దుఢాగియున్నది. ఆసుందరాంగి నాతోడనొకమాటాడినం జాలును. ఆవాతినింజూచినచో నీకు నలివేలముగ నరులొసంగెద.

సునం:— (తనలో) పంచబాణగతిం బవ్వళ్ళించుపల్కులఁ బల్కుచుండెడి యీపంచశరాకారుని నీసంచున నుడికించుట మంచిదిగునే! (అనుకొనుచు నా చెట్టుచాటు వాని రెయికించుక యభిముఖముగ నిలుచుచున్నది.)

సుదే:— సీ. అయ్యారె! యతివరో! యెయ్యది నీపురి!

యెయ్యది నీనామ? మెద్దికులము?

సునం:— భూప! కళింగాఖ్య భూపాల కన్యను,

ధర సునందని యనఁ దనరుదాన.

సుదే:— జవ్వని! యివ్వని నెవ్వనికై నీవు నిలిచితి!

వది నాకు నిజము చెప్పుమ,

సునం:— వనికేళి సల్పను వచ్చితి సఖులతో!

వసుధ యెయ్యది! తమవంశ మెద్ది!

సుదే:— అంగరాజ్యము నేలు మంగళాంగుని కూర్మి

సుతుఁడ సుదేవుఁడ సూత్నమధ్య

సునం:— గీ. ఏకతము మీరుఁ దెచ్చె నీ ప్లేకతముగ?

సుదే:— వేఁటకై వచ్చి యడవిని వేలుకడితి

సునం:— పరిజనులు రోయుచుందురు వరుగిడవలె

సుదే:— సఖియరో? నన్ను విడనాడి చనుట మేరె?

సునం:— రాజకుమారా! కుసుమాపచయంబునకై ప్రియాళులు వెర్వేఱం బోయిరి. ప్రొద్దయ్యెఁ వేవేగ వారిం జేరవలె.

సుదే:— సుందరీమణీ! సన్నీరీతి విడిచి నీవు నీవారిం జేరిన నీవియోగ తాపంబున నే నావారిం జేరనే? వనజాసన! నినుం గనుఁగొనినది మొదలు మనమున వసరాని మనసిజు బాణలు పెనఁగొనె? తాళఁజాల. ఇఁక నను గరుణించి రక్షింపుము. నీకు దక్కినవాఁడ. నీ పాణిగ్రహణంబుఁ గోరెనువాఁడను. నను రక్షింపుము.

సునం:— రాజకుమారా! ఈ గారవంపుమాటలు వాపీనులకు విందులుగానుండినను, మనంబున కతికష్టంబులుగా నున్నది.

సుదే:— జీవితేశ్వర! అది యేల? నీ మాటలు చిత్రంబులుగా నున్నవి.

సునం:—రాజకుమారా! నేను వ్యసనగ్రస్తను. అఖిలసుఖానందసాగరుండగు నీవు నన్నుఁ గోరం జనదు పుణ్యవంశంబునంబుట్టిన నీయట్టి మహానుభావుఁడు లోకోపకారార్థంబుగా సుఖియై మని యుండుటే నా కపరిమితసంతోషంబు.

మ॥ అకటా ? కోరఁగ నౌనె భూరితరచింతాక్రాంతయై యున్న క
న్యకను? ద్రాక్షఁగ శక్యమే యుసగ పీడాయత్త మహాద్రవ్యముల్?
సకలోర్వీపతుల మెల్ల నేలుచు, మహాసౌఖ్యంబులం గాంచి యో
యకలంకాధికరూప లోకనుతిచే నానందముం బొందుమా.

రాజకుమారా! ఇట్టివ్యాకులాయత్తచిత్తను నను గోరి యేల వ్యసనగ్రస్తుండ వయ్యెదవు?

సుదే:—(ఆత్మగతముగ) ఈ సుందరికి వ్యసనకారణం బేమయి యుండునో? చూచినతోడనే నామనం బీమెయందు లీనమై యున్నది. ఇట్టి సుగుణమణికిఁ గల వ్యసనోదంతంబుం దెలిసికొని దానిం దీర్పనివాఁడు నాపౌరుషం బేటికి? కాల్పనే? (ప్రకాశముగా) సుసంపదీ! నీవ్యసనంబునకుం గారణం బేమి? శంకింపక తెల్పుమా ? జాగేల చేసెదవు ?

సునం:—రాజపుత్ర ! నావ్యసనంబు నీకును వ్యసనకారణం బగుం గావునఁ జెలుపుటకు నోపరాకున్నది.

సుదే:—అటులయిన నాకు వ్యసనత్రయంబు గలిగించినదాన వగుదువు. నీదుఃఖంబుఁ గనుట మొదటిది. అందుల కారణంబు తెలియమి రెండవది. నష్టమనోభీష్టుండ నౌట మూఁడవది. ఇట్టివ్యసనాగ్నిత్రితయమునందు నన్నాహుతి సేయుట నీకు ధర్మం బగు నేని నీవ్యసనంబు గప్పిపెట్టుము.

సుసం:—సుందరాంగా! అట్లయిన నీక యత్నంబు లేకయే తెలిపెదవినుము.

సీ. వినుము రాజకుమార! విన్నవింతును నాదు
వ్యసనంబునకు మూల మసద్భుతంబు,
నా తల్లిదండ్రులు నాతమ్ముఁడును నేను
నడవికి వేటకు నరిగి, రేయి
నిద్రించుచుండంగ, నినువు తమ్ముఁడు వో యో
గానలో, వెతకినఁ గానరాఁడు;
నాతల్లిదండ్రులు నాకుఁ బట్టముఁ గట్టి,
ఘోరాటవులఁ బోము గుందుచుండు;
గీ. రక్కటా! యిట్టికష్టము లనుభవింపఁ,
దగిన దిది యని వ్రాసె నా ధాత నాడు

నోసట, నదీ కని యోగ్యంగ నసదే!

యిట్టి, కష్టతర మగు బ్రతుకెట్లు కడపుదాన?

సుందరాంగీ! నాదుసత్యవ్రతవృత్తాంతం బిట్టిది.

సుదే.—తరంగవృత్తము. వనజనయనరో! వలదు వల దిక వంత మానవె మానినీ!

వనతతిని నత మకసీ కనుంగొనువాడ నీ యనుజన్మునిన్.

సునం.— కనంగ నెమ కెటు లక్ష్మను శిశువును? గానలే కటు రానిచో

మనము గలంచెడి వగలభర మెటు మాను దాన మహావరా!

సుదే.—సుసందరీ! నీ కట్టిసందియంబు వలదు. ఎట్టులో కాని యీ రాజపట్టిప్రాణంబున నుండు నను శుభసూచన నాకగపడుచున్నది. నెలపేటంగల కార్యంబున కిట్టి యుత్సాహంబు పుట్టించుచుండెను. చింతవలదు.

సీ. వనజాతవదన! నీ వనవరతం బిటు

పొరపడం జూడంగ వలదు నాకు?

నేను నీవాడనే, నాన యేలనె నీకు!

మానినీ! వల దనుమాన మింకను;

సోదరువార్త కృశోదరీ! తెచ్చెద,

సోదరంబునఁ బలు సవయు వగుచు?

నాలు నెలలపైన నాలుదినంబులు

మీటిక నిసుఁ జేరి మెలఁగువాఁడ,

గీ. అటుల గడువున రాకున్న నసుజువార్త

లంబుజాక్షిరో! తేకున్న నవనిలోన,

నేను లేనని తెలియుమా నిక్కముగను

హరికొమరునాన హరిహరు లాన చాన!

కన్నెరో! కన్నీ రేల మున్నీరుగాఁ గొలఁ గెదవు? మానినీ! మోహంబునే నాడిన యుత్సా హంపుఁబలుకు లని తలంపకు. ఆ మహనీయులగు నీ తలిదండ్రుల కష్టంబులు వినినతటినుంటి వారికిహస్తంబుఁ గలిగించి నే నెపుడు నీ మన్నన లందెదనా యను కుతూహలంబు నా మన ంబున నిండియున్నది. అలికులవేణీ! తల యెత్తి చూడ వేల? సుందరీమణీ! నా మహా సాహ సంబున నుత్సాహంబుగా నీమో మెత్తి కరుణారసభరితంబు లగు నీకటాక్షవీక్షణంబుల ని చూడఁ జాలయింపవే!

సునం:—రాజపుత్రా! (యని ప్రత్యుత్తరంబు నిచ్చుటకు నోరు రాకున్నది.);

సుదే:—సుందరీ! ప్రత్యుత్తరంబియ్య నోపని కారణం బేమియున్నదే? పోయిరమ్మనినఁ జాలుం. పోయి వచ్చెద ననునామాటకు మంచిదనినం జాలుఁగా. మాటాడ నిష్టము లేకున్నఁ దల యూఁచినం బోవదే? అటులైన నీ సమ్మతం బని నేఁటికాళ్ళనున్న పండించుకొనిరో నోపుదుం గాదే?

సునం:—ఉ. నీదు శరీరకాంతియును నీదు విలాసవిహారలీలలున్
నీదు మొగంబు లేనగవు నీదు గుణంబులు చూచి నిక్కహో
నా దయితుండ వీ వనుచు నమ్మినదానను వాఙ్మనంబులన్;
సోదరుఁ డెప్పునంగ మన సొప్పదు; పట్టనుఁ జాల, నెట్లొకో.

సుదే:—సతీమణీ! నీయట్టి హితతమురాలి నీక్షితిలోనఁ గాన. నిన్నుం గనినంతనే నీ గుణాతిశయంబులం దూఁదివంతనే, నీ యనురాగపూరిత వాక్కులు వినినంతనే, నే నీ యిలలోఁ గలసుఖము లన్నియు నందితినని తెలిసితి.

మణిగణనికరవృత్తము.—అతివరో తెలిసితి సతిశయ మగునీ
హితయుత మగుమతి; నితరులకును నీ
మతి కలుగునె? సతి! మహి నినుఁ గని యం
చితిఁ గలసుఖములు, దెలుపఁగ వశమే?

సుందరీ! నాపై మోహాతిరేకంబు సోదరునిపైఁ బ్రేమాతిరేకంబు మాతాపితలపై భక్త్యతిరేకంబును నీ మనంబున ముప్పిరి గొనుచున్న దని యెఱుంగుదును. సుసుందరీ! విచారంబు వలదు పోయివచ్చెద, సెల విమ్ము.

సునం:—చ. సుకృతరసద్గుణాకరుఁడ! కోరితిఁ జిత్తమునందు నీవు నా
పరుఁడ వటంచుఁ, గాన నను వారక వేగమె పొమ్ము, రమ్ము; సో
దరుశుభవార్తఁ దెమ్ము, సుఖదాత్రవు గమ్ము; ధరిత్రి నీవు గ్రు
మ్మరి మఱి వత్తు వంచు, నిఁక మానసమందు ధరింతుఁ బ్రాణముల్.

సుందరా! నిన్నుం గోరినదాననై. శీఘ్రంబుగ మరలి వచ్చి నా మనోరథంబుఁ గొనసాగించెద వని నమ్మి సదా శ్రీహరిచరణారవిందములు డెందంబున సేవించుచుండెద.

సుదే:—సుందరీ! విచారంబు వలదు. శీఘ్రంబె మరలి వచ్చెద. సునందనీ! నీ సోదరుని యాకారలక్షణంబులం దెలుపనైతివే?

సునం:—సుందరా! ఆ బాలునికిఁ జక్రవర్తి చిహ్నము లెన్నియో యన్నియుం గలవు. వైఁగా నా యాకారంబు మనంబున నుంచుకొనిన వానిస్వరూపచిహ్నంబులు తెలియఁగఁ జెప్పవలసి

యుండవు. భూతిదొక విశేష మున్నది వినుము నా సోదరునికిఁ బాలతలంబునఁ జిన్న ప్పటిమచ్చ యొకటియున్నది.

సుదే:— సుందరీ! ఇఁక జాలును. నేఁ బోయివచ్చెద.

సునం:— సుందరాంగా! గడువు మఱవక వచ్చెదు సుమీ.

సుదే:— నా ప్రాణంబు నీకంటెను దానికొఱకు నెక్కడ వసియించిన యుండెదను, ఇఁక సెలవు సేయుము నేఁ బోయి వచ్చెద. (అనుచు వేగముగ వెడలుచున్నాఁడు.)

సునం:— గీ. భావదేందుసాంద్రబాహువులు నాపిన,
భావదేవమాను భాసమానుఁ
జూచి యంతలోనె పోయె నక్కటకటా!
పాపబ్రహ్మ యేమి పాపమొ యిది!

అహా! మాటలనుండఁ జిన్న వేళ మించినది. సఖులు నాకై వేచియుండురు. మందిరమునకు మరలు దమ్ము దవ్వే. (అనుచుఁ గొన్ని పూవులు గోసికొని చెలులఁ గలయఁ బోవుచున్నది.)

జయ:— కలకంఠీ! సునందనిచ్చ మెల్లఁ గంటివే? మంచిది. విన్నవార్త లెవరికిని చెప్పకుము. ఏమియు విననిదానివలె నుండుము. కలకంఠీ! మనము శీఘ్రముగఁ బోయి కుసుమంబులఁ గోసికొని సునందకుం జేరఁ బోవుదము.

కల:— జయమాలీ! మన సునందని కుసుమాపచయంబునకు శీఘ్రముగఁ బోవలెననినందునకుం గారణంబుఁ దాని విరహతాపం బనిపలికితివే? ఇప్పుడు నీ వెల వెలుగఁ బోఁగొట్టవకే! ఆ సుదేవునిం జూచి నది మొదలు నీకును విరహతాపం బగ్గలం బయ్యెం గాఁబోలు?

జయ:— కాదు, కాదు. సఖీ! సునంద వచ్చునంతలో మనము నలరులం దెచ్చి యుంచవలయు నని యట్లంటిని. ఒంటరిగా నీవు పోనేరకున్న మన మిరువురము కుసుమంబులు గోయుదము. పద. (అనుచు కుసుమంబులం గోసికొని సునందనిం గలయఁ బోవుచున్నారు.)

సునం:— జయమాలీ! ఎంత ప్రొద్దాయెనే! కుసుమాపచయకుతూహలంబున వేళ మఱచితిమి సుమీ!

జయ:— సఖీ! నీవు వలచిన వరకుసుమంబు సంఘటించెనే?

సునం:— (తనలో) ఏమిది! వరకుసుమ మనుచున్నది! రాజపుత్రునితోడి నా సంభాషణమును వినియుండదుగద? ఎట్లు వినఁగలదు? ఏమో కుటిలబుద్ధి గదా? వినినను వినియుండును. సరిఁ విన్నదో. నన్నేమి చేయఁగలదు? నిర్నిమిత్తంబుగ నీవలవని విచారంబు లేల? ఒకవేళ మేటిపూవని రాయడిగి యుండునేమో? [ప్రకాశముగా] చిక్కెఁ జిక్కె. ఇదిగో చూడుము. జయమాలీ! సాయంకాలమాయెను. ఇఁక మనమందిరంబులకుం బోదము. రారండు. (అనుచు గృహంబులకు వెళ్లుచున్నారు.)

తృతీయరంగము.

(మంత్రిమందిరము) జయమాలి, సుమతి, కుబేరుడు.

జయ:- అహో! అసువ్యయం బెంతదుర్భరి! ఆ మహానుభావు నందు మానసీమానసాపహారంబు సేయు మహాశక్తి యమోఘంబుగా నున్నది కాఁబోలును! సూదంటుఱాయి లోహంబునుం బలెఁ జూచిన మాత్రనె నా మానసంబును వానిరూపం బాకర్షించె గదా!

ఉ. చిత్తరుపూవులం బురుడు సేసెడు నా నవమోహనాంగుఁ, డా
చిత్తజరూపుఁ, డాయువతిచిత్తమనోహరమూర్తి, యెప్పుడ
విప్పె త్తినరీతి నామదిని నుండ, భళీ! యని సంభ్రమించితిం;
జిత్తజచోరుఁ దట్టితఱిఁ జిత్తధనంబు హరించెఁ నక్కటా!

మాలినీవృత్తము. సెలకు సెలకు మాఱుకో - సీరధి స్టూలం బాటుకో
[illegible] సమూలం జూడకో - శీతిచేఁ జంద్రుఁ డిక్కే!
యులపెనుగమున కీడే! యాతని౦ బొందు నెంతో
సులకు న్వ పనుత కా హా! కోరి దెట్టో ర్తుఁ జూడకో.

ఏటుల నాసుందరుని సునయని పొందున్నో నేఁ గందును. అద్వితీయ బుద్ధిశాలుఁడ్వుం డనునా తండ్రి యుండ, నతులితసత్త్వశాలిరైు యుగ్రసేనుం డుండఁ, బటుతరకటకలోపాయనిపుణుం డైనే నుండ, నెట్లుబాసుందరుందు సునందినికిం బ్రియసఖుం డగు? సునందకిం బిచ్చిక జేరుఁడే గతి. అసువేపుందు ననుం బెట్టునంతియటకు నాకిలోకిము లేల ? విహారము లేల ? యాహార ము లేల ? వలదు, వలదు. (అనుచుఁ బలితించుచు నాభరణాదులందీసి పాఱవైచిచూర్చున్న ది. సుమతిప్రవేశించుచున్నాఁడు.)

సుమ:—తల్లీ ! జయమాలీ ! ఏలనమ్మా ! నీసుఖవిలాసంబు చెడినది ? నీతనూవల్లి వాడినది? తల్లీ ! నీహారహారాశయ లేమాయెను? భూషణాభరణంబులు శరీరంబునకుం బలు వాయెనే? నీనీచీ నాంబరం బలుండ మాసిన చీరలో నేసంటా! నీకు భూమి శాయినరిములు? ఆటపాటలవిడనాడి యామల పాటు నొందం గారణం బేమి తెలిసెనే; తనయా! దుఃఖింపక దుఃఖకారణంబుం జెప్పుము. చూచిలిపే సునందని ప్రైవ్యా మోహమ్మున సర్వకాలంబు దాని స్మరణయే సేయుచు సర్వం బును దానిమయం బని ప్రేలుదుఁ గుబేరుండు వచ్చుచున్నవాఁడు.

(కుబేరుండు ప్రవేశించుచున్నాఁడు.)

కుబేరుఁడు:—దోదకవృత్తము. చిక్కె లెమారుని చిన్న కటారీ!
దక్కె లెనాకిఁక దాసుమిటారీ,

యుక్తమునఁ దీర్పవె యాఁతిరోయమారీ!
యుక్తమౌ తీరునఁ యుంగదనాధీ.

కుబే:—కుబేరా! కాలుసేయున్న తత్కృత్యంబులు; నేనీతండ్రిని. సునందనవికాను. నీ కెంతపిచ్చి పట్టె గదా? ఉన్మాదరసంబు ఇల కెక్కినది రాఁబోలును? అది సునందనియా? నీయమునంగంబెల్లెల్ల ఇయుమునిరావటరా? ఇట్టి భ్రాంతుండవైతివిగా? కొరత యయుంను. సునందునిం దెచ్చి యిచ్చెద ఇంకను చేసి యుందుము. జయమాలీ నీ వ్యసనకారణంబుం దెలిపి నాయుడు కార్య సైతివిగద? నీ విచారంబెల్ల బెట్టిదమైనను నేఁ దీర్చెద. దుఃఖింపకు. హీరహారావళులం బాని స్నానపానంబుల జేసి యాటపాటలతో సుఖింపుచుండుము.

ఉమా—తండ్రీ! నా కేమియుఁ వలదు.

సీ. వలదు పాటలు నాకు, వలదు మాటలు చాలు
వల దీక నాటలు వలదు తండ్రి!
ఏల విహారము? లేల యాహారము?
లేల యీహారము? లేల గృహము?
వనమున నే నొకవనరుహాస్యుని
గనుఁగొంటి హరియించె మనము నతఁడు;
అన నేమి మనసునందని వాని వరియించి
తనవానిగాఁ జేసికొనియె నకట!
అంగరాజ్యము నేలు మంగళాంగునిపట్టి
శృంగారసుతుఁడు సుఖాంగుఁ డతఁడు.

గీ. బాలు బయపాలుఁ దెచ్చెద భామ! యాతని
దెలలపై నా...దివసములు నిండులోన
నవెడు బాసలతోఁ బోయె నకట! యతఁడు
వానిఁగూడక మన నిఁక వశమె నాకు!

తండ్రీ! అసుందరుఁడు సునందునిం బరిణయంబు కాక నన్ను వరించిన నే జీవించెద. కా కున్న నా ప్రాణ నేఁ బాచుకొనియెద. సప్త సముద్రంబులింకి పోయెనే? సప్త కులాచలంబులు క్రుంగెనే? ఘోరారణ్యంబులు నీ ...నే? ఘోరామృగంబు లడుదాయెనే? అహిసమూహంబులన్ని యుం శాంతి హించెనే? అగ్నికి శైత్యంబులిగెనే? విషం బమృతంబగునే? కత్తి ధార మెత్తవడెనే? ఉరిత్రాడు తెగవాయెనే? వాపీకూపతటాకాదులుఁ పట్టిపోయెనే?

చూతము. తండ్రీ! తెలుపందగిన దంతయుం దెలిపితి. ఇఁక నా యాజ్ఞ తప్పకుము.

కుబేరుడు:—(చివాలున లేచి)

సుకాంతివ్యక్తము, ఇదే యసిన్ మహాన్వితుండ్నై
సుదేవునిన్ వధించెదన్.

(అనుచుఁ జేదువ నుండు నొకక త్రిచేతంబూని పరుగిడుచున్నాఁడు)

జయ:—తండ్రీ! కుబేరునిం బట్టింపుఁడు. వాఁడా సుదేవునిఁజంపం బోవుచున్న వాఁడు. తండ్రీ! శీఘ్రమ్ము లెమ్ము. పొమ్ము. ఆ సుదేవునితోఁడ నా ప్రాణంబులుం బోవుం జుమీ.

సుమ:—(లేచిపోయి మరలివచ్చి) జయమాలీ! చింతింపకుము. వానింబట్టి తెచ్చుటకు భటులఁ ననేకులం బంపితి. వాఁడేలనో యున్మత్తుండయ్యె. మంచిమందులిప్పింపెదంగాక.

జయ:—తండ్రీ! మందులకుం బోదొయ్యెడి రోగమా యది? సుందవనిస్థిత్వ్యామోహంబుచేఁ గలిగిన రోగము కావున దాని నైటు లయిన వానికిం గట్టి బ్రతికించుకొమ్ము.

సుమ:—జయమాలీ! ఆ విషయంబున నాచేతఁ జేయఁబడిన ప్రయత్నంబు లన్నియు నిష్ఫలంబులయ్యె. ఇఁక నేమి సేయువాఁడ? కానిమ్ము. మఱికొన్ని యత్నంబు లాలోచించి యుంచితి. నవియు విఫలంబు లైనచో, నీ దాసాను దాసుం దుర్గసేనుం డున్న వాఁడు కాఁడే.

జయ:—తండ్రీ! నీకు నమస్కరించెద. ఇఁక నా దురాత్మునిపేరు నాయెదుట నుచ్చరింపకుము.

మ: అనఘా! కిలికి రాజ్యభారగతిగా నాయుగ్రసేనాఖ్య, నా
మనముం బ్రజ్వలితంబు సేయు; నిఁక నీమాయల్ మహాజాలముల్
చన, పాపంపవికారముల్ వదిరె, నే సైరింపఁగాఁ జాలఁ; బో
లనివాని న్గడుఁ జెట్టఁ జేసితివి శీలంబు స్థలంబుం జెడన్.

సుమ:—తనయా! లోఁడఁగిన కార్యంబు లింకను బెక్కు లున్నవి; కార్యంబు నత్తగాఁ జెడకాఁడలం బట్టుకొనక వసుదేవునంతవానికిం దక్కునే?

మ. ఆడె నాఁడ చ్యుతుజన్మకాలమున నాద్వారంబునం దున్న గా
డిదె ఘాపోవఁగ, నన్నుఁ బ్రోవు మని పట్టె స్గాళ్లకీ డెంచ కా
యదువంశోత్తమునట్టివాఁ; డకట! నాకా యింక నీ దోషముల్!
తుది ముట్టంగనె కార్య మెల్లఁ, బిదపన్ దుఃఖంబు మాస్తునన్నతా.

తనయా! కార్యంబు మనది కావున వింతం గొన్ని దినంబు లాయుగ్రసేనుని సరస సరసనల్లాపంబు లాడించుఁ, బగటివేషధారులవగ పగలం గలుఘుడు, తెలియాలిరీతి రిక్తమోహంబులు హెచ్చించుడు వానిమనంబునకు మెచ్చుగ నుండవలయు. కార్యంబు తీఱినచో వానికివచ్చు ఫలంబు నీవుం గనిగొనవు గాక.

జయ:—క. మానప్రాణధనంబులు,
మానవులకు సొమ్ము, లందు మానము సొమ్మౌ
మానినులకు, నటుగావున,
మానుము నా కేల సానిమాయలు తండ్రీ!

తండ్రీ! ఇది బహుకష్టకార్యంబు. ఆ మానహీనునితో నే నీరీతి నటించుట నాకవమానంబుగా నున్నది. సరివారు వినిన నగుబాటు కాదా?

సుమ:—తనయా! కార్యసాధనమందు మానావమానంబులం దభిమానముంచిన మానవుండెన్నటికి నైకార్యంబును సాధింప నోపండు కావున నీవట్టిదురభిమానంబు వహింపక నా యాన లన్నియుం గొఱంత లేక సేయుదు వేని నాకు రాజ్యప్రాప్తియు నీకు వరప్రాప్తియుం గలుగు, నటు చేయకున్న నీ కెంతేనిం గీడగును సుమీ.

జయ:—తండ్రీ! నీమాటలు నిజము; ఆసుందరుని సుదేవునిం బొందుటకై నీయాన లేవి యైనం జేయుదు. నమ్ముము.

సుమ:—అటు లయిన నెమ్మది నుండుము. నేఁ బోయి వచ్చెద. ముందు జరుగఁదగిన దేమియో యాలోచింపవలసియున్నది. (సుమతి వెళ్లుచున్నాఁడు.)

జయ:—(తనలో) ఇక్కడికి నా కడుపుమంట తీఱినది. సుమతి తలపెట్టిన కార్యము నెఱవేఱ దేని లోకము లెన్ని విధంబుల దిరుగఁడె? తమ్ముఁ బిలిచి తక్క వేఱొక్కటి లేదని టక్కరిమాఁతలు గూయుచు నిక్కమ్ముగ డాఁచిన టక్కులాఁడి యగునా సునందని పాడిసి పాటించఁగమఁ గొందుంగాక (వెళ్లిపోవుచున్నది)

చతుర్థ రంగము.

మంత్రిమందిరము - సుమతి - ఉగ్రసేనుఁడు.

సుమ:—ఏమి యిదేమి? యుగ్రసేనుం డింకను రాక యున్నవాఁడు? వాఁడు వచ్చునంతవఱకు ముందు జరుగఁదగిన కార్యాలోచన సేయుచుండెద. కుబేరుఁడు సునందనిపై నుండు మోహంబు చేత నున్మాదంబు హెచ్చి పిచ్చివానింబలెఁ బట్టుఁజిక్క క తిరిగెను. వాని నెటు లయినం బట్టుకొని మంచిమందు లిప్పింపవలయును. వానికి మంచిమందు సునందని పొందే కదా! సునందని సుదేవుండను వాఁడు మోహించిన దఁట. ఆసుందరుని నాసుత జయమాలి యైతము మోహించినది. సుదేవుండు రాజకుమారుండఁట. చక్రవర్తిబిడ్డ యుండు వాఁడఁట. ఇంచుమించుగ జయపాలునిం బోలు సౌందర్యశాలి యఁట. ఇవి యన్నియు నిజమఁట. ముందు సేయందగిన దేమి? (ఆలోచన మభినయించి) ఔ ఔ! ఈ యోచన బాగున్నది. ఇది ఫలించిన రెండు రాజ్యంబులు నా దండనకు లోఁబడి యుండు. ఒక రాజ్యంబు నాదనుట కిఁక సందియంబును లేదు కదా. కుబేరరాజ్యము వాని యనుటకు మాత్ర మేమి సంకోచ ముండును? సుదేవుండు నా తనయను పెండ్లికూడ సమ్మతింపఁడా? నయుభయము లుండఁగా గృహంబు లుండఁ గష్టదండన లుండ నొక బాలుని సమ్మతిఁ గాను టేమి కష్టంబు? ఇఁక సునందనిపై

యమా! అది కుబేరుని మోహించునా? మోహించి వరింపవలె ననుట సిద్ధాంతమా? వేఱొకవిధమయిన వివాహవిధి లేదా? అంతకు మీఱిన సంకటమును మీఱఁగలదా? ఇట్టిదేల యీమాటలు? ఉగ్రసేనుఁడు వచ్చుచున్నట్లున్నది. (ప్ర. ఉగ్రసేనుఁడు.)

ఉగ్ర:—మామా! వందనంబు లాచరించెద.

సుమతి:—ఉగ్రసేనా! ఇటు రమ్ము.

ఉగ్ర:—మామా! మన కార్యములు మనము గోరినటుల సమకూఱెడు గదా? ఏమికారణమైన నను రప్పించితిరి? శుభకార్యంబునకే కద?

శా. మామా! మామకబాహుదర్పమున నే మాటోటములే లేక యే
మామా! చేసితి సన్నికృత్యములు సన్మాన్యంబుగా నీకు నై;
మామా! యూనిని నిమ్ము వేగముగ నీమాటొట్టు పోనీక, యో
మామా! కాలవిళంబ మేల? శుభము ల్మాకిచ్చి వేఁ బ్రోవుమా.

మామా! పరిణయంబునకు నేటిదినంబే ప్రశస్తంబని జ్యోతిష్కులాదులు వక్కాణించిరి కాలవిళంబము వలదు.

(మదోన్మత్తవృత్తము.)

వేచి యున్నది వెరపుఁ గానక వెతలఁగుందుచు వెలఁది, నే
వేచినాఁడను వేలదిఁ గూడఁగ వెలకుఁబోఱుచు వికలి నై.
కాచినాఁడను గలఁత చాలును గలికనివ్వర కరుణనై
దాఁచ నేలికఁ దగనితాపముఁ దడయఁ జాలను దలఁచినన్.

కావున మామా! కాలవిళంబము చేయక శుభప్రయోజనంబుఁ జరుపుము.

సుమ:—గీ. అల్లుడా! యేమి తెల్పుదు నయ్య! వినుము
మన సునందని వనమున ఘనుని నొకనిఁ
గాంచి వరియించి తమ్ముని గాథఁ జెప్పి
వెతకఁ బంపిపదఁటవాని వేగిరమున.

ఉగ్రసేనా! అంగదేశపు రాజకుమారుండగు సుదేవుం డఁట యా రావట్టి. ఆయుమాసంబు లపై నాఱుదినంబులకు జయపాలుని యుదంతంబుఁ జెప్పెదనని వాగ్దానంబు చేసి పోయిన వాఁడఁట. కంటివే! యుగ్రసేనా! బాలుని పోకడలు విచారింప నొకఁడు గుటిగా నిలచెను. దేవ రహస్యంబులంబలె నుంచిన మనకృత్యంబులు వాఁడు తెలియుట కేయూవ్యదంబు గారణమో? అచేతనంబులు నైతము నీవు లుండినవానిం బోలె నివి మనకృత్యంబులకు సాక్ష్య మూలై నిలుచు నేమో యని దిగు లగుచున్నది.

---

*ఇది 21 వ ఛందంబునఁ బుట్టిన 103193 వ వృత్తము. ర. న. స. వ. న, న. స. గణములు 6. 12, 18 వవస్థానముల యతులు నుండవలయు.

ఉగ్ర:—మామా! భీతిఁ జెందకుము.

గీ. బాపురే! చాలు చాలును భయము వలదు;
పట్టివాఁ డెంతవాఁ డయ్య! పట్టి వానిఁ
గట్టి తలఁ గొట్టి తిట్టులై నట్టడవిని
ద్రోయుభటులను బంపెద దోస మనక!

మామా! అప్రతిహతంబగు నా దేహబలప్రతాపంబుల నెంతవారి యుక్తికి నోకేశ తెగియుదును కలదు. దేహబలంబునకు మించినకార్యం బెద్దియును లేదు కాదే?

సుమ:—అల్లుడా! నీమాటలు నిజంబు లైనను బుద్ధిబలం బెద్దానికి నావశ్యకంబు. కత్తికటారుకను గత్తె రయికి పే చాలదు. భుజబలమునకు సైతమావశ్యకంబు. దేహబలంబు నీసొమ్ముగా నుండినను బుద్ధి బలంబు నాసొమ్ము. నీవో సుదేశునిం బట్టి చెఱయుందు దుంచుము. విమ్మటఁ నాఁడగిన కార్యంబు చేయోచించెద.

ఉగ్ర:—మంచిది మామా! నీయానఁ గొనిరానా. పోయి వచ్చెద, (అనుచుఁ బోవుచున్నాఁడు.)

సుమతి:—శా. ఔరా! నీనిమదంబుఁ గోవరము మత్తాలావముల్ హెచ్చు; "నీ
గారాపున్నుత నీర మామ" యనుచుం గాటు ల్కడుం బ్రేలె; నీఁ
డా రాజ్యంబున నుంట సర్వుఁడు! సరే! యాఁకార్య మొక్కింతయుం
దీరం గోరగృహంబో ప్రేతగృహమో దిక్కోక త మీవంజకుల్.

గుప్తిత్రాళ్లనుండియే నడిని చేకలించినట్లు వీనిభటనమూహమునుండియే కొందఱిని బిలఁదీసి వీనిం గ్రూరదండనకుఁ బాత్రుం జేసెదం గాక. ఇంక నెక్కడికిఁ దప్పించుకొని పోఁగలఁడు? నాకార్యంబు కాసంతరయుం గానిమ్ము. ఆ కుబేరుండు చిక్కక పఱుగిడె నట. వానిం బట్ట కొన మఱికొందఱ భటులను బంపవలయు, నిఁకఁ బోవలయు.

(నిష్క్రమించును.)

పంచమరంగము.

అరణ్యము.

(ఉగ్రసేనునిభటులు - జీవాజిశింగు - రామశింగు - లక్ష్మణశింగు - ప్రతాపశింగు.)

జీవా:—కటకటా! నీచులకొలువు బలుబలుపు. రామశింగూ! మనమెన్ని క్రూరకృత్యంబు లని సేయుద మోయా!

లక్ష్మణ:—లెక్క లేనన్ని క్రూరకర్మంబు లొనరించినను మఱల నిట్టివనులకే మనల వాఁడు నియమించెడు.

రామ:—వాని దురాచారంబు లిన్ని యని లెక్కింపనగునా? వాఁ డొకఁడేల? కలియుగంబునం గరిమి

కలిమహిమానవృత్తియందు నసేవ లిట్టివారే యని నాకుం దోఁచెను.

జీవా.—ఇంత చేసినను మాఁదిమాటలలో పాయసాన్నములు బట్టుదురు కార్యస్థానం దప్పి, లేదని దప్పు

కొనకపోయినఁ దప్పు: జుండకుండినని దప్పు.

సీ. తడసి వచ్చితి వంచుఁ దప్పితి వటయుందురు
　　　　సాకుమాటలగఁ దిట్టితను వారు

రామ.—బిడ్డలేచ్చెద వంచు గోడ్డు లాచ్చెది వందుఁ
　　　　గట్టికిమాటలఁ గొట్టువారు,

లక్ష్మి.— వరదొరలను దెచ్చువనులఁ జాలవటంచుఁ
　　　　బలుపభాషలఁ దిట్టి వదరువారు,

జీవా.— సేవకునకు నీకుఁ జెలువులు జెలి యేల!
　　　　యాలి నిష్టసుచుఁ బల్లాడ్చువారు,

రామ.—గీ. కలి నిచేఁ గన్ను గానక కఠినజనులు,
కటకటా! సేవకులకిట్టి కఠినములను
జేయుచుందురు భువిలోనఁ జెప్పనేల
గలియుగంబునఁ గలిగిన కలుషమహిమ!

లక్ష్మి.—సీ. వలదు సేవకవృత్తి పగవాని కైనను
　　　　బలుహీనమైన దీనికోలఁపుచూడ,

రామ.— కడుపునకై యట్టి చెడుగులు సేసినఁ
　　　　గడపట నొకకూటికడియె గాదె!

జీవా.— కానలఁ జేరుచుఁ గోనల నిల్చుచు
　　　　మానితముగ నిట్టు మనఁగ లేమె!

ప్రతా.— భళిభళిరే! యెట్టిపాడుబుద్ధులు రోరి!
　　　　కలికాలమహిమ మీకరిణిదె కద?

గీ. ఉండినన్నినాళ్లు కండపెల్లు గఁ దిని;
యాపత్తు దిన్నవాని మెప్పఁ బడయు
గొప్పకాలమందుఁ, దప్పించుకొన నాసె!
గొప్పవారు దీని నొప్పవారె!

భళిరే! అన్నలారా! మీరు మంచినీతులు బలుకువారు సుమీ! ఈనీతు లీ వసుమతిలో

మీకే ప్రకటించితిరి కాఁబోలు నేమి? కందబలియు బరు లుబ్బునటు లిన్ని దినంబులు వాని యొప్పుంచని బాధుగనుండి నేఁడ కవని సెప్పిన నొకనికి సేవకావృత్తి వలదఁట! మంత్రి తొమోకఁ పదవిం జేకొమనఁట! ఖండోకనికి మర్యాద లంటా! దుఃఖిమాను లకున్నదియు క్షత్ర కుమారులు ప్రారంభమున నే కొలువునకు సమ్మతింప నేల మూసుకొన్నరైకో?

జీవా:—ప్రతాపసింగూ! నీ మాటలు నిజము. పోషించినవానిం ద్రోంచుటోఁ ద్రోహంబు బుద్ధినవారి నేరము వనే వలయు.

గోవు:—అటు లేని బిట్రి దేమి సేయువలయు?

ప్రతా:—ఆ కుమారుం డెచ్చట నున్నను వెదకి తేవలయును.

లక్ష్మ:—ఆ రాజకుమారుం డెక్కడని? మన మెక్కడ? దూరదేశంబులకు ఘోరారణ్యంబులకుఁ బోవు టెక్కడ? ఇది మన కశక్యము.

ప్రతా:—ఇక్కడనె యుండి, యెక్కడెక్కడ తనిన రాకుమారుండు జిక్కునే? పోవలెఁ; వెతకవలెఁ గనవలె; బోడి తేవలెను. అటు సేయుక యిప్పించుకొనంజాలిన ప్రాణంబులు దక్కంగలవే?

లక్ష్మ:—ప్రతాపసింగూ! నీ పలుకులు విపరీతంబులు. నేనుకిట్టి నమ్మంబులు. అయ్యో సేవకుకొలువు నన్న సహవాసంబునట్టిది. కత్తిమీఁదిసాము. అసిధారావ్రతమునుం గాదే?

ప్రతా:—ఇఁకఁ దయయేల? ఇట్టి యిట్టి కష్టమొకటి కొరకు దిక్కులకుం బోయి యా రాజకుమారునిం బట్టి తెత్తము.

రాము:—ప్రతాపసింగూ! మనయొడయం డాసలిచ్చిన లక్షణాకారు లెందఱెందఱినం మందిసి? వారినందఱినిఁ బట్టి తేవలయునదియు గా?

ప్రతా:—ఓయి రామసింగూ! ఎట్టిమాటలాడెదవు? రాజకుమారచిహ్నము లగుపడవా? అనేక లట్టివారుండిన నందు నేకాకిగాఁ దిరుగువారెందఱుందురు? మఱియును వానియాకారం బావాఁడు మృగముపట్టి ఘాతకుల కప్పగించిన జయపాలుని సంచుమించుగఁ బోలియుండునఁట. ఇంతకు పట్టివారు పలువురు మనకు దొరికిరి పో, వారినందఱినిఁ దెచ్చి చెఱయుంచుటచే వీన మనయొడయుఁడు కావలసినవానింబట్టి మిగిలినవారిని విడుచును.

లక్ష్మ:—నిజము నిజము. పోదము. తడసితి మనిమాటలు పడ నేల? వే వేగ రా పంతు.

(అందరు భటులు దిక్కుదిక్కులకుం బోవుచున్నారు.)

శ్రీ

సునందనీపరిణయము.

తురీయాంకము,

ప్రథమరంగము.

అంగరాజమందిరము.

రాజా మంగళాంగుఁడు - మంత్రి మణికంధరుఁడు.

మంగ:—మణికంధరా! వేఁటకుం బోయిన మదేకపుత్రుం డెన్నినెలలయినను రాకున్నవాఁడు. వానియునికి యెఱుఁగ తెలియ దరమ్మయ్యెను.

చ. వినయవినీతుని స్సుతుని విశ్రుతకీర్తియుతు స్సుగాన్వితుం
గని యెడుభాగ్యమిం కెటులు గల్గునో! మంత్రి! విశేషకాల మా
యెను గహనంబు సేరి యది యేటికో వాఁ డిట రాకతక్కె? నే
వని మృగజాలమో యహితవర్గమొ వానిని నేమి సేసెనో!

సీ. విమలవిచారు నెవ్వేళఁ గానక యున్న
నిమిషంబు కల్పమై నెగడుచుండె!
చూడమి నెవ్వాని మదుచిరరూపంబు
కట్టిన ట్టుండె నాకంటి కకట!
నిండారఁ జూచినం దృష్టిదాఁకు నటంచుఁ
జూడంగ వెఱచి నేఁ జూడ నెవని!
చూచి చూడక యుండి చూడనిసుఖముల
నందితి నెవ్వాని యందముఁ గని?

గీ. అట్టిసుకుమారరూపుని, నాత్మసుతుని,
నీతిమార్గానుసారుని స్త్కీర్తిపరుని,
భవవనోదారు గంభీరు సత్యసారు,
సుతునిఁ గానకఁ జూడక యుండఁ గలనె!

అక్కట! సుకుమారసుమారుని కఠినం బైక్రూరమృగావళులపాలం బడెనో? విక్రూరాయుధకరభారల చేతిలోఁ జిక్కెనో? ఘోరారణ్యం బాటుమాలిన కారణభూమిగ పోవునదెనో? తెలియ

లాక యున్నది. రాజ్యంబిఁక నేల? నే నేలఁజాల. నా కేల సుతుఁడు లేని రాజ్య సా
మ్రాజ్యంబులు?

మణికం:—ప్రభూ! విచారంబు వలదు మనమంపించిన చారు లీదినంబున రావలయును గదా? వచ్చువ
ఱకు నెమ్మదిగ నుండుఁడు.

(చారులు ప్రవేశించుచున్నారు.)

చారు:—మహాప్రభూ! జోహారు. జోహారు.

మణి:—చారులారా! సుదేవుని శుభసమాచారంబుం దెచ్చితిరే?

చారు:—మహాప్రభూ! దేశ దేశంబులనుండు పట్టణంబులు, జనపదంబులు, ఘోరారణ్యంబులు, వాహినీ
తీరంబులు, గిరిగహ్వరంబులు, రేయింబవళులు నిద్రాహారంబులు లేక తిరిగి తిరిగి వేసరి యా
బాలునివార్త యొక్కటియైన విని, (యనుమేమొ చెప్పఁబోవుచుండ నడ్డమువచ్చి రాజు,)

భుజంగ:—ఏ మేమీ! సుదేవుండు దొరకఁ డాయెఁగా! హా! హా!

శా. అబ్బాలుం డవనీతలంబునఁ గనకా హా! లేఁడుగా! మంత్రి! యో
బాబూ! చిన్నికుమార! ముద్దుతనయా! భాగ్యోదయా! పోయితే!
యీ బాలోగ్రవియోగవహ్ని బలమై యేర్చ న్శరీరం బిఁకన్
నేఁ బ్రాణంగలవాఁడనే! సుతు నరయా! నేఁ బ్రాణి జీవింతు నే!

చ. వని మృగజాలము న్గెనిన, వానికి నాఁకటికూడె వాఁడరో!
ఘనతరవైరులాడిఁ గొని గాసిలఁ బెట్టఁగ నర్హుఁడే సుతుం?
డనవరతంబు నాదుహృదయాంబుజమిత్రుఁడు పుత్రుఁడక్కటా!
నను విడనాడి పోయె, నిఁక నాబ్రతు కెంతయు రిత్తగా దొకో!
మణికంధరా! నే నిఁక బ్రతుకఁ జాల.

మణికం:—రాజేంద్రా! ఊఱడిల్లుఁడూఱడిల్లుడు. చారులను విచారింతము. వాండ్రేమొ చెప్పనప్పళిం
చుచున్నారు. చారులారా! మీ రేయేదేశంబులకుం బోయితిరి. అందందుఁ గలవిశేషంబు
లేవి?

చారు:—ప్రభూ! అన్ని దేశంబులం దిరిగితిమి. తిరుగుచుఁ గళింగదేశ ప్రాంతంబున నొక బిచ్చవాని
గంటిమి. వాఁడు చూచినవారి నెల్లరను సునందని యని పట్టుచుండెను. ఎదిరించినవారి నెల్ల
రను సుదేవాయని కొట్టుచుండెను. వాని నేమిపల్కరించిన నా రెండుమాటలే తప్ప వేఱొక
విషయంబునఁ బల్కఁడు. ఇది యేమివిశేషంబో యని వానిం బట్టి తెచ్చితిమి.

మణికం:—మంగళాంగప్రభూ! ఇఁక మీ విచారంబు వదలుఁడు మీ సుతుఁడు కళింగదేశంబున నున్న
వాఁడు. కళింగదేశాధిపతియగు ప్రతాపసింహునకు సునందని బహుసుందరి యని నేను.

విని వాఁడను. (చారులతో) చారులారా! ఆ పిచ్చివాని నిచటికిఁ బిలిచికొని రండు.

చారు:—చిత్తము స్వామీ! (చారులు వెళ్లి పిచ్చివానిం దీసికొని వచ్చుచున్నారు.)

మణికం:—చారులారా! వీఁడా మీరు చెప్పిన పిచ్చివాఁడు?

చారు:—చిత్తము, బాబూ!

సుదే:—హా! సునందవీ;

చిత్రపదవృత్తము. అంగన యేలవె నన్నున్ । మంగళ మానసుఖ కేళిన్,

బంగరుబొమ్మరో! నేనీ । యంగజు బారికిఁ దాళన్.

(అనుచు మణికంధరునిం బట్టుకొనఁబోఁగా భటులు నివారించుచున్నారు.)

సుదే:—సుకాంతివృత్తము. ఇదేయసీ । మదాన్వితున్

సుదేవునిన్ । వధించెదన్.

(అనుచు భటులం జన్నంబోవ వారు వానిని బంధించుచున్నారు.)

మణి:—చిత్తగించితిరే! ప్రభూత్తమా! ఈ పిచ్చివానికి సునందపైనుండు మోహమ్మువచ్చెనయి సుదే
పైనుండు పెచ్చుమచ్చరమును? మనసుదేవుం డాసుందరి సునందనిని వరించి యచ్చట నె
టనే నిలచినవాఁడు. ఈ పిచ్చివాఁడు సునందనిని మోహించియు నష్టమనోభీష్టుండై యు
దంబునం బ్రిమ్మరెను.

మంగ:—మన్త్రివరా! దీనినిట్టిత్తాస్థంబు నెట్టులు తెలియ నగును?

మణి:—మనమే యచటికిం బోయినఁ గలతీరు తెలిసికొన నగు.

మంగ:—అటు లయిన నీదినంబుననే పయనముఁ జేయుదము. ఈ పిచ్చివాని నైతము తోడ్కొ
త్తము. రారమ్ము. లెలెమ్ము. (వెళ్లిపోవుచున్నారు.)

ద్వితీయరంగము - అరణ్యము:

సుదేవుఁడు - భటులు.

అనుబంధము 19.

సుదే:—హా! ఆ సుందరికి నే నిచ్చినగడువు నేటికిఁ గదా మీఱెను? ఏమిసేయుదు?

క. జడమతి నే గడు విచ్చితి,
జడజాక్షికి నాఱు నెలలు చయ్యన మీఱెన్,
గడుభయ మయ్యెడు, శౌరీ!
బడలుచు నే మానె ముగ్ధభామ యది యిఁకన్?

క. గడువు స్మీ తెడఁదాఁకను,
బుడమిన్నని యుండుబాన్ఁ బురుషోత్తమ! యీ

గడువు తొలంగిన మన ననీ,
జడజాయతనేత్ర పలికె జనుప య్యోఁ గదా!

క: అడవి న్విక్రీతి ; నరాన్యా?
వడి తగ్గుట నుడలు చాల వడఁకెడు ; నాహా!
యడుగిడ లే; నకటకటా!
తడసిన నే మగునొ తన్వి తహతహపడుచున్?

మ. మితిమీఱె, న్గతిఁ గానఁ; గానఁ బడితి, న్నీ తెన్నఁదా మాట నా
సతినిష్ఠీ మతి శ్రీమతి న్గుణవతిన్ సాంగత్యసంపత్తి నే
మతి నూహించి తలంచుకాల ? మకటా ! మానె న్గదా హర్షముల్
క్షితిలో రాజకుమారుఁ డిట్టియడవిన్ క్షీణించునే ? దైవమా !

సీ: కంటకవల్మీకకర్కశపాషాణ
కఠినకాననములఁ గలుగు కలఁత,
తపనాతపాధికతను తాపమోర్వక
విపరీతగతిఁ గను వితతచింత,
దవదావసమదాహదవ్యాప్తదేహము
తహతహలను జెందు తగనియలఁత ;
చండార్కకరతప్తసైకతాతతమూర్తు
రాగ్నికీలలఁ గాలి యడరు వంత,
గీ. తరళతరతారకేక్షణ తరుణి తన్వి,
సురుచిరోదారశృంగార సుమశరీర
సుకుచకచభార ఘనతరసుగుణహారఁ,
దలఁపఁ దలఁగని తలపోఁత దలరుచుండె.

అనుబంధము 20.

ఇట్టితరుణీమణినామస్మరణ సేయుటకు సైతము బలముడుగుచున్నది. హా! హా! నా బలముడిగిన నుడుగనిమ్ము. నా ప్రాణంబులు పోయినం బోనిమ్ము. ఆ సుందరి బ్రతికియుండినం జాలును.

క. మురహర! గిరధర! సురవర
కరుణాకర! దారిఁ గానఁ; గరివరదా! నీ

చరణములను నెఱనమ్మితిఁ

బురహరసఖ! దురితదూర! పోషింపు శౌరీ.

సునందవీ! సోదరునకై శరీరాప మొందునీకు నే నతనుతనుతాప మొనరించితిఁ గదా! నను మన్నింపుము. తరుణీ! వివిదర్థితరణి యగుశ్రీహరి నిను రక్షించుం గాత.

సీ. కావఁడే ప్రహ్లాదుఁ గంబంబునం బుట్టి
ఘోరహిరణ్యకుగుంజెఁ జీల్చి?
ప్రోవఁడే బాలుర భూరిమృత్యువుసాచి?
యర్జునుశపథంబు నరయఁ జూచి
ఇయ్యఁడే గురుపర్థమిమ్మని వేఁడిన
మృతసుతు జీవసంయుతునిఁ జేసి?
కట్టఁడే సామ్రాజ్యపట్టంబు ధ్రువునకుఁ,
దండ్రి పరిభవింపఁ దడయ కపుడు?

గీ. అట్టియనుపముఁ డనవద్యుఁ డచ్యుతుండు
నాదిమధ్యాంతరహితుండు నఖిలలోక
పాలకుండును గరుణాలవాలుఁ డలఘుఁ
డొక్కచెలిఁ బ్రోవఁడే నాదు మ్రొక్కులంది?

అ ను బం ధ ము 21.

నావిరహాగంబువలన నకటా! నా ముసలి తలిదండ్రులు చింతిలి యాహారాదులం ద్యజించి కృశించి ప్రాణంబులు విడుతురు కదా! ఏమిసేయుదు? నాయట్టిపుణ్యవిహీనులగుపుత్రు లజా గళ స్తనంబులబలె వ్యర్థజన్ములు కారే?

ఉ. పుత్రులు పుణ్యహీను లయి పుట్టఁగ నేటికి భూమిఁ బోల్లుగా?
మాతృపితల్ వియోగమున మాననివంతఁ గృశించి వందురన్,
గోత్రముపాత్రతం జెఱిచి గూరిమిబంధుల క్షోభ పెట్టఁగా
మిత్రులు చింతిలంగఁ బడమిం దమశత్రులు పొంగి నవ్వగా.

శ్రీహరీ! ఏమిది? యాకేమలోకంబులు బొంగరంబులుంబోలె గిరగిరం దిరిగెడు మిన్నం తయు ఘనీభవించి నాపై నొక్కుమ్మడి బడినట్టయ్యెడిని! నాదృష్టి నిలిపినను నిలుపక కుం భుమారచక్రంబు నుంబోలె దిర్దిరం దిరిగెడు! చరాచరసృష్టి యంతయు శూన్యం బైతోఁచు టయేగాక నాయునికి సైతము సందియంబై యగపడెడును ! ఏమిసేయుదు! నిలువం జాల

తున్నాను. హా! సునందనీ! సునందనీ!! సు నం ద నీ !!! (అనుచుఁ గ్రిందఁ బడి మూర్ఛ పోవుచున్నాఁడు.)

ప్రతా:—చూచితివే రామసింగూ! క్రూరమృగావలీ భయదంబై మానవసంచారంబు లేనియీ దుర్గమారణ్యంబున మనసునందనీ నామంబుం గొని యెలుంగెత్తి చీరెడువాఁ డెవఁ డయియుండును

రామ:—అదియే యచ్చెరువుగా నున్నది. చేరువం జేరి చూచిన మనసందియంబు దీఱెడిని.

ప్రతా:—మంచిది. మనము పోవుదము (అనుచు సుదేవుని రొమ్మెద్దికింబోయి] ఓరీ వీఁడేరా సుదేవుఁడు; సందియంబు లేదు,

రామ:—వేఁడు గదా దైవంబు మనకు ననుకూలం బయ్యె?

ప్రతా:—ఆలస్యం బేల? వీనిని బంధించి వేగంబె కొనిపోయి యుగ్రసేనుని యాజ్ఞానుసారంబుగ మనే తెలియం దుంతము.

రామ:—సరే మెలఁకువ రాక మున్నె బంధించుట మేలు.

ప్రతా:—అటులే చేయుదము. (అనుచు, బంధించి యెత్తికొని పోవుచున్నారు.)

తృ తీ య ర ం గ ము.

రా జ మ ం ది ర ము.

సునందని:—ఆ. వె. సతతసదవనుండు వితత నయుండరో!
అతివిలాస యుతుఁడుమతిగురుండు
క్షితిధరంబు గేరుధృతిసమేతుం డహా!
సతులచిత్తజుండు చనియె రాడు.

తరళవృత్తము. అడవిఁ బోయినబాలుఁ డెచ్చెద నంచుఁ బోయెను దైవమా!
గడువు మీఱెను రాక తక్కెను గాఢకాననసీమలన్;
దొడరి చొచ్చెనొ! గాజువాఱుచుఁ ద్రోవఁ గానక నొచ్చెనో!
చెడితి నే నిఁక నేమిసేయుదు? శ్రీహరీ! ననుఁ బ్రోవరా;

ఆ ను బ ం ధ ము 22.

ద్విపద. వందారుమందార - వసుధాకళత్ర!
బృందారకస్తుతి-బృందచరిత్ర!
మంథరగిరిధర - మహితపవిత్ర!
బంధురభవపాశ- బంధలవిత్ర!
అంధకరిపుమిత్ర - యరవిందనేత్ర!
కంధరశ్యామల - కమనీయగాత్ర!

ఇందిరాసుందరీ - హృత్కంజమిత్ర !
వందనం బిదె నీకు - వసుదేవపుత్ర !
అలనాఁడు వనతల - మలరి నేఁ జేరి;
చెలులతో వనకేళి - జెలరేఁగి సల్ప,
శేని వికారము - లెక్కఁకు మీఱి,
కానఁగ వచ్చెఁ - గాఁతియ వసుచు,
హా రామ - శ్రీహరీ - యని నేను జీర;
నారామసీమల - నతిసుందరాంగు,
నొకఘను నచట నీ - వొనరంగఁ జూపి,
యిఁక నేల చింత నీ - వెలమితో నుండు,
మని మతి బోధింప - నటు సేయ నైతి.
ఘనుని నేఁ బంపితి - గహనసీమలకు,
మాధవా - యలవాని - మానససీమ,
సాధువుఁ డని నేను - నమ్మితిఁ గాన,
నవివేకినియని న న్నన ఘు - మెంచకుము,
భువిలోన శాశ్వత - భూరిమంగళము,
లోసఁగి ప్రోవవె వాని - నోయిశ్రీశౌరి,
[illegible] దుసలఁగ వల, దయో - మధుకైటభారి.

అకటా! ఆ సుందరుం దడవిం బడి సంకటంబులు వడుచుండ నే నీరీతి మణిమయమందిరంబుల నుండ నగునే? ఆ ప్రాణేశ్వరుఁడు లేని నాయునికి, యీ మనికి నిష్ప్రయోజనంబు గాదె? ఇఁక నీ గృహంబున నిలువం జాల. రాజ్యం బేలం జాల. నా సుందరు నన్వేషింపం బోయెద. యతఁడు దొరకఁడేని యీ దుర్భరశరీరంబుం ద్యజించెద. హా! ఈ రాజ్యపట్టం బెరికిం గట్టుదు? ప్రాణంబుం ద్యజించుటకు నిశ్చయించిన నాకీయాలోచన లేల? పితృవచనోల్లంఘన సేయం దగునా? యనుబాధ యొకటి బాధించుచున్నది. ఇసీ! నా కేల పాపభయము? ఇఁక క్షణమాత్రం బైన నిచట నిలువం జనదు. ఘోరారణ్యంబులం జేరెద. (అనుచు మందిరంబు విడిచి వెళ్లిపోవుచున్నది.)

చతుర్థరంగము - మంత్రిమందిరము.

జయమాలి - సుమతి.

అనుబంధము 23.

జయ:—క. తలఁచినకార్యములెల్లను,
దలఁచినయటులాయె నిఁక సు దడయఁగ నేలా !

కలకాలము యోచనలో
పల నుండినఁ గార్యమెటు సఫలమగుఁ? దండ్రీ!

క. కందర్పుని చిరరూపుని,
సుందరు నట్టి బంధనమున గ్రుక్కఁగఁ జేయం
గం దగునెటు? విందు నెటు? లీ,
మందిరమున నుండఁ దెమ్ము మసలకు తండ్రీ.

తండ్రీ! గడియ యొకయుగముగఁ, దిన మొక ప్రళయముగఁ, గాలంబు గడపుచును జూచి నీకుం గరుణ రాదుగా? ఆ రాజకుమారుని బంధంబున నుంప నేల? బాధింప నేల? మనమందిరంబున నుంచినం దప్పా? తండ్రీ! ఏమి యోచన సేసెదవు? కలకాలంబు యోచనలలో మునిఁగిన, కలిగెడుఫల మనుభవింతు రెప్పుడు?

సుమ:— తనయా! ఆ సుదేవుని మనమందిరంబున నునుప నగునే? వాఁడీపట్టణంబున నున్నవాఁడని యితరులకుం దెలుప నగునే? దానివార్త సునందని వినిన మనప్రజలకు తెల్లవాఱుంగాదే? మనకార్యంబులు వ్యర్థంబు లగుంగదా?

జయ:— తండ్రీ! సునందని యెచ్చటనున్నది?

సుమ:— తనయా! దానిమందిరంబున నేయున్నది?

జయ:— తండ్రీ! నీవెఱుంగవా? అది యరణ్యంబుం జేరెను.

సుమ:— ఎప్పుడు?

జయ:— నిన్నటిరాత్రియే!

సుమ:— తనయా! నీ కెట్లు తెలిసెను?

జయ:— ఉ. పంచితిఁ జంచలాక్షులను, బంచలచాటులఁ బొంచి యోచన
ల్వించుము చెప్పదప్పటివి వీనులవిందుగఁ దెల్పుఁడంచు, నా
రంచితప్రజ్ఞతోఁ గనిరి యా చెలిబాలియుదంత మంత, త
ప్పించుక లేక నాకు వినిపించిరి రాత్రియె, తేట తెల్లగన్.

తండ్రీ! ఆ సునందని కడుదుఃఖించి నిన్న నడిరేయియట గూఢముగా నిలు వెడలి యడవిం జేరెనఁట. ఇఁక నేల నీ కితరులభయము? నీవే కళింగదేశాధిపతి వైతివి. లోకు లందఱు నీ సేవకులకాదే.

సుమతి:— తనయా! యాథార్థనిశ్చయంబ గయ్యె? నీచే ధన్యుండ నైతి. వనటకు సంశయం బేమి? ఈ రాజ్యంబు సాధించితి; కుబేరుండు వ్వాడుండై, పట్టణంబు విడిచి గ్రుమ్మరుచున్నవాఁడు. వానిగతి యేమయ్యెనో తెలియకున్నది.

ఆయు:— తండ్రీ! వానికై వగవనేల? వేయుఁగొండలైన భటులం బంపుము. వారువానిం బట్టి తెచ్చెదరు. దేశ దేశంబులనుండియు వైద్యులను రప్పింపుము. వారుమందు లిచ్చెదరు. నీవు కళింగదేశాధిపతివని యితరరాజులు వినినతోడన వా రందఱు నీతో వియ్య మంద నపేక్షింతురు. తండ్రీ! నీబుద్ధిచాతుర్యంబువలనం గదా యింతటి పదవి నీకుం గలిగె? జనకా! ఇట్టిసమయంబున నీ త నయనగు చే నీలాగునఁ దపించుచుండుట నీకొకకొఱఁత కాదా? ఆలోచింపుము.

ఘుమ:— తనయా! ఇందుక సైఁపుము.

క. పంకజముఖి? యింకను దన
బింకమ్మున నున్నవాఁడు భీతిం గడపి నా
యంకకుఁ దెచ్చెద నిజమిది
శంకింపకు ముద్దుపట్టి శాంతవుగమ్మా.

అయుమాలీ! ఈదినంబున మరల మాఱు వేషమ్మున వానిం జేరి చతుర్విధోపాయమ్ములచే వానిసమ్మతిం గొనంజాలెద.

ఆయు:— దేశంబులు సాధింపం జాలు నీ శేముషీవిశేషంబున నొకమానవుని సాధించు టేమి విశేషంబు? తండ్రీ! మఱచితివి. అచండాలుండగు నుగ్రసేనుని విషయంబేమిసేసితివి? వానిబాధలు నాకుం దెక్కులు. వాని నీప్రపంచంబున నుండు యత్నంబు సేయకు.

ఘుమ:— తనయా! వానికిఁక జడియ వలదు తగినయుపాయంబుం బన్నినాఁడను.

ఆయు:— అయుపాయంబేది?

ఘుమ:— గీ. విగ్రహాదగ్ర, నాదుష్టు నుగ్రసేనుఁ
బట్టికొని పోయి కానని నట్టడవిని
పదవిహీనునిఁ జేయ నేఁ బన్నినాఁడ
జాన! నీ విఁక వానికై జడియవలదు.

అయుమాలీ! ఇఁక నీవు సుఖం బుండుము. పొమ్ము.

ఆయు:— బాగు మంచియాలోచనచేసితివి! తండ్రీ! నేఁ బోయివచ్చెద.

[అనుచు వెళ్లుచున్నది.]

ఘుమ:— (స్వగతముగా.)

ఔరా! ఎంతటిదీ బుద్ధిసామర్థ్యంబు! పదచలనంబు సేయక రథగజ తురగపదాతి సంపదం గోరక రాజ్యపదవి నాక్రమించితి. కళింగ రాజ్యంబు నాది యనుటకు సందియంబేమున్నది? సునందునికి నరణ్యమరణం బే నిర్ణయించెద. పుత్రవియోగంబునం గృశించు ప్రతాపునకుం బ్రాణాపహరణంబుఁ జెలిసినతోడన వాయుపక్షంబునం బడిన జీర్ణ పర్ణంబువలె వానిశరీరంబు పడి

పోవును. ఆసమయంబు నంగదా యించుక సాహసంబు మరల సేయవలయు? ఆది యెంతటి పని! ఒకపత్రంబుఁ, దానిపై ప్రతాపవిలిఖితంబు జ్ఞాతులచేఁత వ్రాసిఁగొట్టుం గదా! కళింగ రాజ్యాధిపతి సుమతి యను నదిసిద్ధం బయ్యె. ఇంక నంగ రాజ్యమో నాకుఁ తుది యగును. సందియంబు లేదు. ఆసుదేవుఁడు దండసాధ్యుఁడుగాని, సామసాధ్యుఁడుగా లేఁడు. ఎటు అయినను నాతలఁచిన కార్యంబునకు నప్పుడిఁగొన వలయును. ఈరాత్రి యాపనిఁ జేసెద. మఱచితి, ఆయుగ్రసేనుని నారామంబునకుం గొనిపోయి మత్తుపఱచి యుంపుఁడని వానిభటు లకే వ్రాసి యిచ్చితి. పదవిహీనునిం జేసిదుర్గమారణ్యంబునం బడవేసిన వాఁడిప్పటికిం దల కుచుఁ బ్రాణంబు విడుచు. అటులే సేయవలయు. తగినయత్నంబులు సేసెద. పోయెద గాక. [నిష్క్రమణము.]

పంచమరంగము.

అరణ్యము.

ఉదయపాలుఁడు:—(ఆత్మగతముగ.)

ఉ. అక్కడఁ దల్లిదండ్రు లకటా! మదిఁ గుందుచు నెంత చిక్కిరో!
ఇక్కడ నన్నుఁ బెంచి సుతుఁ డే యని నమ్మినవారు స్రుక్కిరో!
చిక్కితినన్ని బాధలకు, శ్రీహరి! యెంతకృతఘ్నుఁడం గటా!!
త్రెక్కొని యిట్లు సేసితె; విధీ! కృతకర్మఫలాను సారివై.

చ. భువి నవిధేయ సేవకునిఁ బ్రోచుట చెంగటఁ బాముఁ బెంచుటే,
యవినయపుత్రుఁ బెంచు టది యాఁకొను బెబ్బులి నింట నుంచుటే,
సవతుల నింట నుంచు టది సౌఖ్యమును న్మెడఁ బట్టి గెంటుటే,
తివిరి కృతఘ్ను సాకు టది తీపని హాలహలంబుఁ గ్రోలుటే.

ఛీ! నాయట్టికృతఘ్నుని నాయొఱకు లేల పెంచి పెద్దఁ జేసిరో? తెలియ కున్నది. నాయట్టిపుణ్యహీనుని నామహానుభావు లయినజననీ జనకు లేల కనిరో తెలియకున్నది. వారిసౌఖ్యం బుపాలిటఁ బెనుమృత్యువ నైతి. నాయీపుట్టువు నాతల్లి యౌవనవనంబు పాలిటి కుఠారంబ కాని వేఱొకటిగాదు. ఆజాగళస్తనంబునుంబోలె నాయట్టినివ్వ్రియోజకపుత్రుండు పుడమిఁ బుట్టనేల? నాయత్నం బేమియున్నది? సర్వంబునకు నెన్నొసట విధి వ్రాసినవ్రాఁతయే కారణంబు గాదే?

సీ. కన్నతల్లికి సన్నెడఁబాపెను
జన్నిప్రాయంబునఁ జెలఁగి విధిరో,
కాననంబునఁ జేర్చి కఠినదండనఁ గూర్చి
మరలఁ బ్రోచెను మహామహితవిధిరో,

ఋషులఁ బంపించి యెలమి న గ్గాచిన
కరుణాసింధునంబు కనఁగ విధియె,
కాచినవారిని ద్రోచి నష్టీరీతి
నేఁచుచు నున్నది యిపుడు విధియె,

గీ. ఓర! విధిబలమే బల మవనియందు;
బుద్ధిబల మేల! మఱి యేల భుజబలంబు?
వింత! పొగడంగ వశమె యావిధిబలమును
ఫణిపతికి నైన భారతీపతికి నైన.

ఓరా! విధిమాయ తెలియ నెవ్వరికి శక్యము? హా! బడలిక హెచ్చె. ఇఁక ముందడుగిడఁ జాల. ఈతరులమూలంబున విశ్రమించి సేదతీర్చుకొని ప్రాణంబులున్న మఱలఁ బ్రయాణంబు సేసెద. (అని యొకచెట్టుక్రిందఁ బండుకొని నిద్రించుచుండగా శివాజీలక్ష్మణసింగులు ప్రవేశించుచున్నారు.)

శివాజీ:—లక్ష్మణసింగూ! మనపని సముద్రమున సీసను నెత్తినట్లు ఉన్నది సుమీ.

లక్ష్మణ:—అందునకు సందియం బేమి! వింధ్యపర్వతంబుం దలక్రిందు సేయఁ బూనుటయు గాదే?

శివాజీ:—మేర మీఱి యున్న ధరాతలంబుం దిరిగి లెక్కకు మిక్కిలిగా నున్న జన సమూహంబునుండి తాను చెప్పిన లక్షణంబులు గలవాని నొక్కని నేర్పఱచి తేవలయు నంట. అట్టివాఁడు చిక్కుట యెట్టులు? వానిఁ జిక్కించుకొనఁ గల్గుట చుక్కలఁ లెక్కింపఁ గలుగుటయె కాదే?

లక్ష్మణ:—చుక్కల లెక్కించుట యసాధ్యమే గాని వాఁడు చిక్కుటయు నసాధ్యమేయనుట నిజ ముగు.

శివాజీ:—అటు లయినచో నీ యడవులలో నిట్టుల గుడుచుచు నడచు టేల?

లక్ష్మణ:—పట్టణంబుం జేర యాక్రూరునికి మనప్రాణంబులం గోల్పోవ నేల?

శివాజీ:—రిక్తచేతులఁబోయిన వాఁడు మనప్రాణంబులఁ దీయుట సిద్ధమే కదా.

లక్ష్మణ:—సూర్యచంద్రుల యునికి సిద్ధంబు యే నదియు నట్టిది.

శివాజీ:—అక్రూరుఁడు ప్రాణహింస యించుకైనను పాపం బని తలంపఁడు కదా?

లక్ష్మణ:—వేటకాఁడు మృగంబులపై దయ యుంచునే?

శివాజీ:—మన మిపుడు సేయం దగిన కార్యం బేమియు, దోఁపక యున్నది.

లక్ష్మణ:—మన మీ యుదయమునుండి తిరిగి తిరిగి యలసితిమి. ఈ చెట్టుక్రిందఁ గూర్చుండి యొకింత యోచింతము.

శివాజీ:—మంచిది. నాకు నదే కావలయునది. (అని యొక చెట్టుక్రిందఁ గూర్చుండెను.)

లక్ష్మణ:—ఓయీ! శివాజీ! చూచితివే? ఈ చెట్టుక్రింద నెవఁడో మానవుఁడు నిద్రించుచున్నవాఁడు.

శివాజీ:—(లేచివచ్చి చూచుచు) ఆహాహా! ఎంత సుందర పురుషుఁడోయీ!

లక్ష్మణ:—వీఁడే సుమీ మనయుగ్రసేనుండు తెలిపిన లక్షణాకారుండు.

శివాజీ:—నిజము విశదము సందియంబు లేదు. నిజము.

లక్ష్మణ:—(మెల్లఁగ) శివాజీ. వీని నిద్రించునపుడే బంధించి యెత్తికొనిపోవమా? వానికి మెలఁకువ గల్గినచో మనకును శ్రమ యగు. ఇపుడు గోటిలోఁ దీరుపని కపుడు గొడ్డలి కావలసి యుండును గాదే?

శివాజీ:—అటు లయిన నాలస్యం బేల? బంధింతము. పట్టు. (అట్లు బంధించి యెత్తికొని పోవుచున్నారు.)

శ్రీ

సునందనీపరిణయము.

పంచమాంకము—ప్రథమరంగము.

చెఱు.

(జయపాలుఁడు. చండోఁడు వెఱ్ఱోఁడు. పిచ్చోఁడు.)

చండోఁడు:— అనుబంధము 23.

పిచ్చోఁడు:—ఓయబ్బా! రెడ్డిగా! ఓరీ పిన్నిగా! నేఁడు నన్నొక మనీ. దోసము సుట్టుకొన్న దనీ.

వెఱ్ఱోఁడు:—ఏల ననీ. అటు గూసేది?

చండోఁడు:—కూసు కా దనీ. కాసు కాసపడిన దోసమూరో సిదీ.

పిచ్చోఁడు:—ఏమి దనీ యది?

చండోఁడు:—సెప్ప చే మనీ! మోసము సేసిన దోస మని జోసయ్య సెప్పలే దంట్రనీ.

వెఱ్ఱోఁడు:—మా మేమిదోసము సేసితి మనీ?

చండోఁడు:—కుత్తుకపు జెస్సేడిదోస మనీ, మామ సేసుకుంది.

పిచ్చోఁడు:— ఏం దనీ యది? సెప్పక పానము దీసెదవే మనీ.

చండోఁడు:— సెప్ప దేమనీ. ఇపుడు సెరలో రయేసిననిన్నోన్ని సూసితివి కా దం ట్రనీ.

వెఱ్ఱోఁడు:—సూసితినసీ. ఓఁడో నొరవిడ్డోణికి మగ్గింద్రోడ్రనీ ఆదూ?

చండోఁడు:—ఓఁడో దొరబిడ్డఁడు కాఁ డనీ. మేట్టుపై ఇట్టుమస్స కామయ్య రయొసలి సింగారము సూడం డ్రనీ.

వెఱ్ఱోఁడు:—అవునసీ. వీఁడు మనపత్తావయ్య బిడ్డఁడే గాబోలసీ? వాఁడు మా మెలుకల కిస్సి నోఁడే ననీ యాఁడూ!

పిచ్చో:—అవు ననీ, ఆఁడేరా. ఆడే సుమా.

చండో:—ఆబూసికోడు కగ్గ సేనుఁడు రేపొన్న సూసేవా మనగొంతు కోసేసు నానీ. యింకేది దోసము సుట్టుకొనె ననీ.

వెఱ్ఱోఁడు:—ఔరే! నా కోయుత్తి దోసిందనీ. అటు సేస్తమా?

చండో:—ఏ మనీ యది? అట్టుకు వురితాడా?

పిచ్చో:—కాదనీ. వెన్నుడు నత్రాయి కట్టుక బావిలో దుమకట కా బోల్ననీ?

శెట్టి:—అవికావనీ. అవి యుత్తులా?

చండో:—ఏమీ సేవలె వనీ మరీ?

శెట్టి:—మనపత్తాపయ్య పాపోవి గాపా టిని కాట్టేవరను తలుకును కూస్సున్నాడంట కా దనీ. ఇపు డేమాను పోయి లోని దంతయు సెప్పిన యూయుగ్గ సేనుని సంపిస్సి మనలను కాపాడు తాఁడు కాదనీ.

చండో:—ఔనావనీ! బాగా వుం దనీ నీయుత్తి. బల్యాగుందనీ. రోసన సక్క సేపితివనీ. రేమి తిని సేసిరి వనీ. మాము తినినదే తిందువుకా వనీ మాకు దోసనియుత్తి నీ కెటుదోసె నవీ. గురు నొద్ద పది తే మనీ? బలుబాగుం దనీ. అటులే సేత మనీ. ఈడ కొందరిఁ బెట్టి మా మిపుడే పోదమనీ. పరుగిడుదమనీ.

శెట్టి:—పోదము పదుఁడనీ పదపదం డ్రనీ. (అనుచు వెళ్లుచున్నారు.)

ద్వి తీ య రం గ ము—అ ర ణ్య ము.

(మంత్రి - ఉగ్రసేనుఁడు.)

ఉగ్ర—చ. కటకట యిట్టి చేతలకుఁ గట్టిడి వైతె? యెఱుఁగ వైతి నీ
తటమట; లక్కటా! తగని దారులు ద్రొక్కినవారి కీగతుల్
దిటములు గావె యెట్టియెడఁ? దీ పని ద్రోలితిఁ గాలకూటముం
బటుతరక్రూరకృత్యములఁ బాతకి! చేసితి నీదుసంగతిన్.

దుర్మదాంధుండ వై దోర్బలగర్వంబుచే ద్రోహంబు లెన్నియో నీ కొఱకుఁ జేసితి! ద్రోహీ! తుదకీ దుర్మరణంబునకు నను గురిసేసితివే?

సుమ—ఉ. ఓరిని రాధమా? వినర యోర్చితి నిన్నటిదాఁక నీదు దు
ర్వారకఠోరభీకరవరాదదురుక్తి శరాళి వ్రేట్లకుం;
గారణ మంత దీతెఁ, గడకట్టెను గార్యము లెల్ల; నింక నీ
కూరిమిమృత్యుకన్యకను గూడఁగ నిచ్చితిఁ బెండ్లియాడరా.

ఉగ్రసేనా! నీ వివాహంబునకుం గన్యకామణిని గదా నే నిచ్చెద నంటిని. ఇదిగో! మృత్యు వనితామణి యుత్తమాంగన నిచ్చితి. పెండ్లియాడుము.

ఉగ్ర:—హా! ద్రోహీ! ఆహా! దురాత్మకా! ఓరీ! పాతకీ!

మ. మరణంబు న్దగి చావఁ బోవుతటి నీచత్వంబునన్, దుర్మదా!
సర సాలాపము లాడ నా సరసకున్ సై యంచు రాఁబోలు నే?
విరసాలాపము లేల? చాలు నిఁక నీవిద్య, ల్వినం జాలఁ బో!
పరఁగన్, దోర్బల మేను నమ్మి చెడితిం, బాలైతి నీ బాధకున్,

చాలు చాలు; ద్రోహీ! ఇది నీ శైరశుద్ధికిం దటి కాదు. నాదోర్బల గర్వంబున నేఁ జెడితి.

సుమ:—క్రూరా! భుజబలంబే సర్వం బని గర్వించిన వెఱ్ఱివి నీవు కావే? బుద్ధిబలంబునకును భుజబలంబునకును గలతారతమ్యం బిప్పుడైన నెఱుంగుము.

సీ. కాలానలాభీలహాలాహలముఁ గ్రోలి
   యేలీల మనఁ గలఁ డిలను జీవి?
శూద్రాద్రిమందిరభద్రాయుధోదగ్ర
   కోద్ధృతి కెటు లోర్వ నోర్చు మరుఁడు?
సాకారిఁ బోకార్చుపాకారిశ్రీకారిఁ
   గాకారి నెదిరింపఁగలరె రిపులు?
జంభారిగంభీరదంభోళిజృంభణ సం
   రంభ మెటు సైఁచు క్ష్మాధరములు?
గీ. భూరిసాహసబుద్ధిని భువి నెదిర్చి
   బ్రతుక నెటు లగు నోర! యా బ్రహ్మకైన!
   నింక నైనను దెలియుమా శంక వదలి
   బుద్ధి కెనయగుబలిమి యీ భువిని లేదు.

ఓరీ నీచాధమా! యీ భువిని బుద్ధికి సాటి యగుబలిమి లేదని చక్కఁగా నమ్మి ప్రాణమ్ముల విడువుము. (అనుచు సుమతి వెళ్లుచున్నాడు.) (సన్యాసివేషముతో సునందని ప్రవేశించుచున్నది.)

సన్యా—సీ. అంగనానంగుఁ జక్రాంగమా! చపల
   కుళింగమా! కన్నులారంగఁ గనరె?
రంగారువాని సారంగమా! చకిత
   కురంగమా! కన్నులారంగఁ గనరె?
శృంగారయుతునిఁ బ్లవంగమా! పనిత
   పతంగమా! కన్నులారంగఁ గనరె?
అంగగువాని భుజంగమా! గరుపంపు
   భృంగమా! కన్నులారంగఁ గనరె?
గీ. తుంగవిక్రముఁ గనరె? యేకాంగులార!
   సంగరోదగ్రుఁ గనరె! నిస్సంగులార!

మంగళోత్తుంగులారవహా ! మునిగళ్ళాంగు
బలిగరుకుమారుఁ గన్నులారంగఁ గనరె !

నేటికి నాబలె ముడిగె. మరం శోకయమునేదఁ జాల! హా ! ప్రాణేశ్వరా! మిరి మీకై నను కారుణంబునం బ్రతిన సాగించితిః కాఁబోలుదు ! పరోపకారంబునకై శరీరంబుఁ దృణమ్ముగాఁ జెప్పెదిన నీపరమోపకారంబునకుం బ్రతి దుర్భరం బగునాశరీరంబుం ద్యజించుటతప్ప వేఱొకటి కాన. శివశేశ్వరా! వేలోకజన్మంబున నైన నిను గోర్చునావంటోరుమందారుఁ జగద్గోవిందునిపాదారవిందమ్ములందెందమ్మున నిల్పి శరీరమ్మువ్యజించుచున్న దాన.

ఉ. మందరధారి ! శౌరి ! శ్రుతిమౌళివిహారి ! దయాప్రచారి ! స
ద్బృందమనోజ్ఞచారి ! యరిబృందవిదారి ! త్రిలోకధారి ! మో
బంధుగదుఃఖహారి ! భవబంధవిమోచనకారి ! శ్రీహరీ !
యెందును దిక్కు గాన నిఁక నే మని నే మనుదాన నిత్రతన్.

శ్రీహరీ? జన్మాంతరమునం దైన నానుగుణోదారుని నాదునోపికారుని నాను దేవుని నావరుని నిగాఁ జేయుదు వని నిను వేఁడెద ; మఱికొనియాడెద, (అనుకొన్నుచుఁ జేరువ నొకచెట్టుక్రింద బడియున్న యుగ్రసేనుఁడు.)

ఉగ్ర:—హా ! దాహము! హా! తాపము! హా! పాపము! హా! దైవమా !

సన్యా:—ఇదియేమి? ఈఘోరారణ్యంబున "దాహము" "తాపము" అని హాహాపృమానవుం డెవఁడు? పోయి చూచెదం గాక,

ఉగ్ర:—అయ్యో ! దాహము ! నీరిచ్చి రక్షించువారీయరణ్యంబున లేరుగా? శ్రీహరీ ! అయ్యో ! తాపము !

సన్యా:—ఎవఁ డై యుండును? దాహంబుచేఁ బరితపించెడు నీ వెవఁడు? దాహంబిచ్చి యడిగెదం గాక (నీ రిచ్చుచున్నాఁడు.)

ఉగ్ర:—దైవమాయ.

క. ఎంతటి క్రూరుం జేసియు,
నెంతటినా స్తికుఁడు గాని, యేమఱక హరిన్
వంతలఁ గుందెడు వేళలఁ
జింతించిన, బాధ తొలఁగు ; సిద్ధమిది భువిన్;

యోగివరా! నా ప్రాణంబులు నను ద్రెక్కొనెను. క్షణక్షణంబునకు బలంబు తగ్గుచున్నది

సన్యా:—ఓరీ ! నీ వెవఁడవు ? నీ కిట్టిబాధ లేల కలిగె?

ఉగ్ర:—యోగివరా ! నాయుదంతం బొకచరిత్రగా నున్నది. మదువనోటం జెడి లేదు.

సన్యా:—(మనంబున) ఉగ్రసేనుఁడుగా నగపడెను. వీని కిట్టిదుస్థితిఁ బొందఁ గలిగె యుంటునట్టి ఇతఁ డెవఁడో చేసినకృత్యంబుగా నున్నది. విచారింతము (అని నీ రిట్లనుచున్నాఁడు.)

ఉగ్ర:—తాపసోత్తమా! నా కీదుష్కరబంధంబుఁ గలుగఁజేసినద్రోహి నాయింతటి దురవస్థకుఁ దెచ్చెనకటా? వాఁ డిప్పుడే పోయెను. ఇట్టి సమయంబున వాఁ డాడిన యెటువంటిమాటలు నా హృదయకమలంబున నాటి బాధించుచున్నవి. మాట లాడఁ జాలను.

సన్యా:—ఆద్రోహి యెవఁడు? వానికి నీ వేమి సేసితివి? వాఁ డేల నీ కిట్టికష్టం బొనరించెను?

ఉగ్ర:—యోగివరా! నా దుఃఖాపంబులు నోట నుడువఁ జాలను. లేఖన సామగ్రి యిచ్చిన నే నైతులయిన శ్రమపడియు సంగ్రహంబుగా వ్రాసియిచ్చెద.

సన్యా:—మంచిది. అటులే చేయుము. (అనుచు నెట్టుపట్టయును నొక కలమును నియ్యఁగా నుగ్రసేనుఁడు ప్రవహించుచున్న తన నెత్తుటిలో ముంచి వ్రాసి)

ఉగ్ర:—తాపసోత్తమా! ఈపత్త్రం బెట్టి యాద్రోహి దుర్వర్తనమును దేశ దేశంబులం దెలియునట్లు చేయుము. యోగివరా! నా దాయాద కృత్యంబునకుం జిక్కి రాకొమారు లిద్దఱు కళింగరాజధానియందుఁ గారాగృహములో నున్నవారు. శక్తిం దెచ్చటికి విచ్చేసి వారిని చెఱనుండి వెడలించు యత్నంబు సేయుఁడు. హా! దాహము! తాపము! (అనుచు హీనస్వరములో గొణుఁగుచుండఁ గన్నులు మూఁతలుపడుచున్నవి.)

సన్యా:—(కొంత మఱుఁగునకుఁ బోయి)

మ. ధర జీవుండు శరీరధారి యయి తా దారాదిసంఘంబులన్
బోరయం బొన్చినదాఁట గోలె, విషయంబుల్గోరి నం జిక్కుచు
ష్కర దుష్కర్మము నాచరింప నవి యెచ్చనగూడి దృశ్యం బగుచు
మరణాంతంబున, భీతి వల్ల నదులు న్మ్రొల్లాడు దుఃఖంబునన్.

ఏమీ? వీఁడు కళింగరాజధానియందుఁ జెఱలో నిద్దఱు రాకొమరులున్నవారని పలికెను. వా రెవరైయుండుదురు? ఒకఁడు నాముద్దుసోదరుఁ డైయుండునా? పేర్కొనకుండు వాఁ డనేమి శుండు సుదేవుఁడు కానోపునా? ఎల యీయవిచారాన? వారిని చెఱనుంచు కారణంబేమి యున్నది? అటులుండిన నాకుం దెలియకుండునా? ఈపత్త్రంబందేమో లిఖించెను. కనుంగొనెదము. (అనుచుఁ జూచుఁ జదువుచు.) హా! అయ్యయ్యో! నాముద్దుబాలా! విధి నీనొసట నిట్టి దుర్మరణము వ్రాసెనే? కాలజ్ఞులపలుకులన్నియుఁ గల్లలాయెఁగా!

గీ. తల్లిప్రక్క నుండి చల్లఁగా నిద్రించు
పిల్లవాని నిన్నుఁ బ్రీతి లేక
యుల్లసాఁడు క్రూరుఁ డామంత్రి పట్టించి
భల్లమునకు నిచ్చెనే బాలభిక్షు?

అయ్యో! ఈఘోరవార్తనీజననీజనకులు వినినతోడనే స్వర్గంబునకైన నిసుంజూచెద మని తత్క్షణంబున ప్రాణంబులు విడుతురు. నేనుండి ప్రయోజన మేమి? ఈక్రూరుండు చెఱనుండు రాకొమారులను విడిపింపు మని వేఁడెను. వారెవరో? జాబంతయుఁ జదివి చూతునా? (అనుచు మఱలఁ జదువుకొనుచు) ఏమీ! ఏమి! సుదేవుఁడా! నా సుందరుఁడా! నా మనోహరుఁడా! ఎంతటికన్ను లుండినగుడ్డి నైతిని! ఒడిలో బిడ్డ నుంచుకొని యూరెల్ల వెదకినట్లయ్యెం గదా నాబ్రతుకు! సర్వదేశంబుం జూచితిం గాని నాపట్టణంబే నేఁ జూడ నైతి! ఏమీ? ఇంత ద్రోహమా! ఇంతటిక్రౌర్యమా? దారుణకర్మంబులకుం దుదిమొదళ్లు లేవా? ఆ ఖలునకు మేము సేసినతప్పేమి? ఆ దురాత్ముకుని దుష్కృత్యంబులకుం గారణం బేమి కావలయును? పట్టణంబునకు శీఘ్రంబె పోవలయును. ఇంక నీ జాబు పూర్ణంబుగాఁ జది వెదం గాక. (చదివి చూచి) ఏకకాల రాకొమారుం డెవఁ డై యుండును? అక్రూరుం డేద్రోహంబులం దలంచి వీరిని కారాగృహంబున నుంచినవాఁడో తెలియకున్నది. కాలవిళంబము సేసిన నేప్రాణికేకీడు కలుగునో తెలియదు. ఇకనాలోచన లివు డేల??? జీవించియుండిన వారిని రక్షించిన పిదప శోకాపనలకు ప్రమ యంబున్నది. వాయువేగమనోవేగంబులకు మించినవేగంబున నేఁ బోయి పట్టణంబు సేరెదం గాక. (అనుచు వేవేగ నేగుచున్నాఁడు.)

తృతీయరంగము—అరణ్యము.

(ప్రతాపుఁడు - జయదేవి.)

ప్రతా:—(తపంబున నేకాగ్రచిత్తుండై మైమఱచి కూర్చుండియున్నవాఁడు.)

జయదేవి:—సీ. చే యిడఁ జాలెడు చెలువారు నును మేను

కఠినోపలంబులఁ గందువాఱె

పంకజంబులఁ బోలు పాదతలంబులు

కంటకంబులఁ జిక్కి గాజువాఱె

ఘటునీలిమచ్ఛాయఁ బరగిన కేశము ల్పటు

లారుణచ్ఛాయ జడలువాఱె

సుమదామశోభిత సురుచిరకంఠంబు

తులసిహారముల మెత్తులక్ష్య దాఱె

గీ. సహహా! దైవమ! యీఘను ననఘు నిటుల

నేఁచగా నేల? నక్కటా! యేను మున్ను

పాపకర్మంబు సేయ నాఫలము లిట్టు

లనుభవమునకుఁ దెచ్చితే హా! ముకుంద

మ. అకటా ! యచ్యుత ! శ్రీహరీ ! హరిహరీ ! యానందరూపావ్యయా !
యకళంకా; భవదీయమంత్ర జపనిష్ఠాధీన చేతస్కునిన్
సకలోర్వీతల రాజవంశతిలకున్ సామ్రాజ్యధౌరేయునిన్
వికటవ్యాకులవార్ధి పూరమున నిర్వీరాగ్రణిన్ ముంచితే!

ఉ. రారఘురామ ! రాక్షసవిరామ ! విశాలయశోభిరామ ! రా
రా రవివంశధామ ! మధురాక్షరపావననామ ! రావదే
రా రణరంగభీమ ! సువిరాజిత సుందరకామ ! ప్రోవఁగా
రార త్రిలోకధామ! నతరక్షణ ! నీ కిది భూరిభారమా?

సీ. రామ ! పరంధామ ! రవికులాంబుధిసోమ ! రామరామా ! రఘూరామ రార ;
నిర్వికల్పా రార ! నిర్వికారా ! రార ! నీలమేఘశ్యామ నీవురార.
సగుణనిర్గుణ రార ; సద్గుణార్ణవ రార ! రా ; భవదుఃఖవిరామ ! రార ;
సర్వలోకాధీశ ! సకలజీవోపాస్య ! రామ ! రక్షోగణభీమ ! రార ;

గీ. రార రామా త్రిలోకాభిరామ ! విజిత
రామ ! శ్రీరామ రఘురామ ! రామచంద్ర
జానకీరామ ! నృపకులసార్వభౌమ !
విభవసుత్రామ ! త్రైలోక్యవిమలనామ.

కోకిలకాకలీవృత్తము. ఘన మని నీదు నామమును గానము సేసితి నే,
మనమున నీదుమంత్రమును మానక యుంచితి నే,
ధన మని నీదురూపమును దాఁచితి నే నెద నే,
కనికర మేల రా? కనవు కావర మ్రొక్కితి నే.

రామా! పరంధామా! నీవు సర్వజ్ఞుండవు, సర్వకర్తవు, సర్వభర్తవు, సర్వహర్తవు, సర్వానందుఁడవు, సర్వసాక్షివి, నిర్వికల్పుఁడవు, నిర్వికారుఁడవు, నిరంజనుఁడవు, నిజహిమానువర్త

నలు లెక్కిడ, హిరణ్యగర్భాదులకు నలవి కాదన, దిక్కుమాలిన వాని కర్మ మిసనే? దీన రక్షణం బను కీర్తికెక్కినవాఁడవగు నీ కటాక్షయంబుగ నున్నది. ఈ భూభర్తను నా ప్రాణభర్తను వ్యసన పారావారంబునుండి రొత్తి తీరంబుఁ జేర్చెదవని దీనురాలనై వేడెద. ప్రాపరా. కరుణించి కావరా. రామా! రామా! రామా!

ప్రతా:—[కన్నులఱ దెఱచి జయదేవిదిక్కునకు మరలుచున్నాఁడు.]

* ప్రశ్నోత్తరరూప కోకనదవృత్తము*

ప్రతా—చింత వల దా చిన్నికొమరుని చేడియరో కను చేతిలో

జయ:—వింత లివి మీ రెంతఘనులరొ వేగ సుతుఁ గన వేఁడెదన్,

ప్రతా:—కాంత! యిదె శ్రీకాంతు మది నిడి కంటిఁ దనయునిఁ గన్నులన్.

జయ:—భ్రాంతి వల దాబాలుఁ గనుటలు పాతకుల కెటు లబ్బెడున్.

ప్రతా:—దేవీ! భ్రాంతిపలుకులు గా వివి నేఁ గన్నులారఁ గాంచితి.

ఉ. అన్నులమిన్న! "కన్నులకు నామెత వెట్టెడు వన్నెలాఁడు, నీ
చిన్నెలచిన్నవాఁడు బలు చెన్నుఁడు, పున్నమ తేనిఁకన్న మో
మెన్నిక గన్నవాఁడు నెఱ సన్ననొ లేకయ యున్నవాఁడు, నీ
మన్ననవాఁడు వీఁడె, కనుమా కొనుమా," యనె వెన్నుఁడిప్పుడే.

జయ:—ప్రాణనాథా? బాలునిపై నుండు మోహాధిక్యంబుచే దేవర కట్టి భ్రాంతి కలిగినది.

క. మెలఁకువ మనుజుం డెయ్యది
బలుమోహాత వలచి వలచి పలుమఱుఁ దలఁచుం,
గలలో నదిమదిఁ బెనఁగొని
వెలియవు, నిది భ్రాంతి యనఁగ వెలయును జగతిన్.

నాథా! ఇది భ్రాంతి. నిర్భాగ్యులమగు మన కేల మనుమింగనియెడు భాగ్యము కలుగు?

ప్రతా:—దేవీ! కన్నకుమారునిం గన్నులారఁ గనినది యామహానుభావు నింద్రజాల విద్యాకౌశల్య మహిమయే? చతుర్దశలోకంబులు దృశ్యా దృశ్యంబులు సేయం జాలినమహాఘనునకు నాయుట్టివాని నొకని నీరీతి భ్రాంతిలో ముంచు టేమి యసాధ్యంబు?

సీ. సర్వలోకంబులు సందృశ్యమై యుండ
సర్వశూన్యం బని సాక్షి నిలుచు ;

---

* ఇది 20 వ ఛందంబున 849371 వ వృత్తము. భ. య. న. స. స. స. వాలు 12 వ ది యతియు

సర్వశూన్యం బని సాధించువారికి
సర్వలోకంబులు చాటి చూపు;
ఇందు లేఁ డందు లేఁ డెందు లేఁడనువారి
కందందు నగపడు నద్భుతముగఁ;
చిట్టడుగులఁ పొట్టి పట్టి వీఁడనువారి
కట్టి విరాడ్రూప మట్టె చూపు!

గీ. రూపహీనుండు వీఁ డన రూపు నూపు;
నంబుచరుఁ డని చూచిన నవని నిలుచు;
నవనిచరుఁ డన నగపడు నంబరమున;
నారద! హరిమాయ తెలియఁగఁగనగునె తరుణి?

క. హరి యన హరి నరుఁ డగు ధర,
నరుఁ డన నే నరుఁడఁ గాను నరహరినె యనున్
నరహరి యనఁ గా దని, తా
నరరక్షణబిరుద మూను నాతిరో వినవే.

ఇట్టి మహేంద్రజాలంబులు కరతలామలకంబులుగాఁ గల మహానుభావునకు నొక బాలుని నాకుఁ జూపి మరలఁ జూపక మఱుఁగిడు టేమి యశక్యంబు తరుణీ! నాపుత్రుని, శుభగాత్రుని నేఁ గన్నులారఁ జూచితి. నా సుతుండు లేనిది ఈ జీవనం బేల?

ఉ. పుత్త్రడి లేనిభాగ్యమును, బుత్త్రుఁడు లేని నివాససౌఖ్యమున్
విత్తము లేనికార్యము, వివేకము మానినవాని వైద్యమున్,
జిత్తములేని నాతిరతి, చిత్తజవైరియు లేని గ్రామమున్,
రిత్తగు, లోభికల్మి బలె, రెక్కలు వోయినపక్షి కైవడిన్.

ఉ. శీతకఫాదిరోగములఁ జిక్కుచు నుండఁగ వచ్చు; శ్రీహరీ!
భీతిజరాదికష్టములఁ బెక్కుదినంబుల నోర్వవచ్చు; ఘో
రాతతనిర్ధనత్వవిపదబ్ధిని మున్గఁగ వచ్చుఁ; గేశవా!
భూతలమం దసహ్య మహా పుత్రవియోగమ్ముఁ గోర నేరికిన్.

హా! ప్రాణంబుం ద్యజించుటకై ఘోరోపవాసంబు లెన్ని యొనరించినను బొందిలో నుండిపడి ప్రాణంబు వెడల దన్నది. ఆయుఃపరిమితి ప్రాణికిఁ నూఱేండ్లయ్యెను, "దానికిరాయు"

వను వచనప్రమాణమునఁ బాటికిఁ బదినూ తెండ్లు కాఁబోలు. ఇట్టిది కదా యా బ్రహ్మసంకల్పము.

ఉ. భోగికి నిచ్చుఁ బుత్రులను బొప్పడఁగా ధని కీయఁ డొక్కనిన్;
యోగికిఁ గూర్చు సుందరిని నొప్పఁ, గురూపిని భోగి కిచ్చుఁ బో;
రాగిని రోగిఁ జేయును, విరాగికి దేహపటుత్వ మిచ్చెడుం;
త్యాగిని భోగిఁ జేయు, బెడిద మ్మగుసంపద లిచ్చు లోభికిన్.

ఈరీతి బ్రహ్మ యకటావికటములు సేయుచు జనుల కనేక బాధలం బెట్టెడు. ఏమిసేయుదు? నా కేల పుత్రసుఖంబు? వాని న్మఱచెద నన్నం బొడమునప్పుడు మఱవ రాదు హా! దైవమా! (పొంచి కాఁచికొనియుండిన చెఱగావలివాండ్రు ప్రవేశించుచున్నారు.)

చండోఁడు:—వెట్టోడా! అబ్బా యమ్మా పాపోనికై పాపాలిడి సెరఁబెట్టినీ; సూశ్లేనని. అబ్బ తాప సయ్యాఁకు దనీ. ఇత్తు దూటు తిండాఁడు పోదాం పదం డనీ.

వెట్టోఁడు:—అవునని యమ్మగూడు. సినికిసినికి గాలికి పోలా గున్నది. కన్నీరు సూడనీ కాలువలై పాఱుచున్నయి? మా మనీ యింతసేసినవాండ్లమ్ వాఁ డెఱుక లేకపోయెననీ. నేఁ దయి నను బిరాల్నా సెప్పరా మనీ. (అనుచు సందఱుబోయి జోహారు లిడుచున్నారు.)

చండోఁడు:—బాబోరూ! నీ బిడ్డలము మేము. దణ్ణం, దండం. జయమ్ జయమ్.

ప్రతా:—ఓరీ! కావడవులు నేరి యిడుములు వస నారొండ కేఁ వచ్చితిరా.

వెట్టోఁడు:—యబ్బా నీ సిన్నోఁడు నీరయూరి సెఱలో నుండోఁడు బాబయ్యా!

ప్రతా:—ఓరీ! ఏమీ! నాచిన్ని కొమారుఁడు నాపట్టణంబునఁ జెఱలో నున్నవాఁడా? నా పుత్రునిం జెఱం బెట్టినధూర్తుం డెవ్వండు?

చండో:—యబ్బా! మాలను మన్ని స్తెద నన్న సెప్పెదము బాబా.

ప్రతా:—ఓరీ! మిము మన్నించెద. యథార్థంబు పలుకుఁడు.

చండోఁడు,—యబ్బా! యుగ్గసేనప్ప యాకంనను దోపిస్సి నూకిస్సి తలసెట్లు మని సెప్పె, మీ మాసి న్నోణ్ణి సూసి తల నెట్ట సేయిరాక (వ్రేళులు చూపుచు) రెండుకల కిన్ని వాతల కిస్సి తిమి. ఆ సిన్నోడెట్టో యిప్పుడు మఱల మన సెఱలో కొసె బాబోరూ.

ప్రతా:—హా దైవమా! రాజాధిరాజకుమారుఁడగు గారాగృహవాసంబయ్యెనే? ఇది దైవమాయ. ఉగ్రసేనుం డేల యీ దారుణకర్మంబొనరించి యుండును? ఓరీ! యుగ్రసేనా! దురాత్మకా! దుర్మదాంధా! దుర్మతీ! ఇట్టి దురాచారంబులు దుర్వర్తనలు దుష్కృత్యంబులు సేయం జేయింపం జేకు రిటు లాడెరా.

గీ. ఎట్టిద్రోహంబు సేయ నీ కన్నఁ జేసి
నిట్టిద్రోహంబు నీ కెట్లు పుట్టె నకట?

పట్టి పలవులతిట్టను బట్టి శిరముఁ
గొట్టఁ దలఁ పెట్టు చుట్టిరా? క్రూరపాపి!

హా! హా! నీచాధముఁ డగువాని కిద్రోహగుణంబే నైజంబు కాఁబోలు. పామునకును పాలు పోసి పెంచినరీతి నీ కృతఘ్నునిం బోషించితి.

తరళవృత్తము:—పరఁగఁ బ్రీతినిఁ బాలు పోయుచుఁ బాముఁ బెంచినభాతిగా;
ధరణి మాంసము పెట్టి వ్యాఘ్రము దండ నుంచినరీతిగా,
నిరపరాధుని సెయ్యిఁడై కడునీచుఁ డేచుట నైజమే;
యరయ శర్కరఁ బోయ వే పెటు నందునే మధురత్వముల్!

ఆ సుకుమారబాలుం డటఁ దెలియం దినములందుచుండ నే నిట నిమిషం బైన నిలువం జనదు. దేవీ! వేగంబె పట్టణంబునకుం జని మన పుత్రుని మనము గనులారఁ గందము రమ్ము. శ్రీహరి సేతు మనపాలిటివాఁ డగును. రేపు మనము పురంబు సేరవలయును.

జయ:—ప్రాణనాథా! మనంబునకుం బెను వేగంబగు గమనసాధనం బొకటియుండిన మన మిప్పుడే త్వరిం జేరి పుత్రునిం జూచుచుందుము కదా! కాలవిళంబ మింక వలదు. ప్రయాణం బయి పోదము రండో కారాగృహపాలకులారా! మననగరంబునకుఁ త్రోవ తీయుఁడు.

చండోఁడు:—సిత్రం బాబోరూ! రైసేయుండి. ఇటు. (అందఱును వెళ్లుచున్నారు.)

చతుర్థరంగము.

మంత్రిమందిరము.

సుమతి:—ఉ. మేలగుబుద్ధి లేనియెడ మేదిని సంపద లందఁ గోరుటల్,
జాలము లేక జాలరులు సాలను మీనాలనుఁ బట్టఁ గోరుటల్;
తాలిమి లేక మోక్షమును దాపసి పొందుగ నెంచఁ గోరుటల్,
వాలెది లేక పెట్టెదపువాలముల న్వేసఁ జంపఁ గోరుటల్.

ఇంతగాఁ జెప్ప నేల? బుద్ధి లేనివాఁడు. పశుతుల్యుఁడు. రాజ్యంబునకు నే స్వతంత్రుడ నైతిని. ఇఁక నేఁ జేయుకార్యం బేమి యున్నది? రాజ్యంబులోని జను లందఱు శ్రీయుతులై ధన గర్వంబుచే విఱ్ఱవీఁగుచున్నవారు. భాండాగారంబు సిరి తఱఁగి యున్నది. ఆ పిచ్చిప్రభాపుని చేత పెట్టినపయుం డెన్నో గాని యెంతద్రవ్యము వచ్చినను ధూర్తులవాతం బెట్టుచుం డెను. బ్రాహ్మణుం డని పేరు పెట్టుకొనినం జాలును వానికి మిక్కుటం బగు హిరణ్యదానం బులను, పెక్కులగు గృహభూదానం బులను, జేయుచుండెను. వల దనినఁ గోపంబున నొగిరి పడుదు వచ్చును. రాజ్యసంపద హెచ్చింప నిఁక నాశక్తిం జూపెద.

ఉ. రాబడి యెంత ప్రస్తుతపురాజ్యములోఁ బదిపద్మము ల్గదా!
యేఁబదిపద్మముల్ గనఁగ నింతనె చేసెద, వెఱ్ఱిభూధవుం
డౌఁబసి బాపనయ్యలకు నర్పణసేసెను భూమితోడ; నిం
కేఁ బనిఁ బూని దిన్నుల ననేకముల న్గనివారిక క్ష్వాటక.

అనేకవిషమ్ము లగుచున్నలు గల్పించి జనులపెంపక లాక్కొంచి చిరితోఁ దులఁదూఁగుదుం జెడ. మఱఁదలి! అరణ్యంబు సేరినసునందని ప్రాణంబులు నడచి నుండు ప్రతాపుని ప్రాణంబులును నాహస్తగతంబులు గాలయుంగదా? మొదటిది యొకటయిన రెండవది తోడ్తోడఁ దానై యరుగుఁజని. శిక్కుట రాజ్యరాన పత్రంబున కేమి? నాచేత నుండువనియుకదా. లేపె యూవనకిం బూనెదంగాక. ప్రొద్దు చాలఁ బోయినది. నిదుర వచ్చుచున్నయది. నిద్రించెద. (అనుచు మంచము పైని నరపోతురునిట్లు కలవరించుచున్నాఁడు.) ఓరీ! యుగ్రసేనా! చూచితివె! హీనంబగు భుజబలంబు నిన్నెంతటి దుర్దశకుం దించె! అహీనం బగుబుద్ధిబలంబు నన్నెంతటి మహోదశకుం బెంచె? ఓరీ! ఈమాడితి ననిగ్రహ్డెట్టుఁజేసెన వేలరా? కత్తి రయేల యొఱఁదీసెదవురా? వలదు. వలదు నాగొంతుఁ దఱుగ వలదు. (అనుచుఁ ద్రుళ్లిపడి లేచి) ఏమియిది! ఇట్టిదుస్స్వప్నంబుఁ గంటిని. మరలఁ శయనించెద. (పండుకొని) జయపాలా! కాలగ్రహంబు మాడ్కి నీవేల వచ్చెదవు? చాలు-చాలు. అమాట లేల? నీవే బ్రతికియుండిన రాజ్యంబు నా చేతులు లభింపంగలదు? ఏమి? మ్రింగ వచ్చెదవు? వలదు. వలదు. మ్రింగవలదు (అనచు మరలఁ ద్రుళ్లిపడి లేచి) ఇది యేమి? చెడు కలలొకటిపై నొకటివాకు నిరాఘంగంబుగా వచ్చుచున్నవి? చేసినకార్యంబులు మనంబున నుండి బాహ్యేంద్రియంబులచే నామనంబునకుం బని పెట్టి సుషుప్తిసమయంబునం దామానసేంద్రియంబునకుం బని యిచ్చును. ఇట్టిదిగదా స్వప్నలక్షణంబు! పెఱవ నేల! (అనుకొని మరల నిద్రించుచు) హా! సుదేవా! అమ ద్రిపుర బాలుచక్కనిది. నిను మోహించినది. నీవుదాని వివాహంబును జేకొంటివేని నీ చెలి దక్కు. అది కాదనఁ గారాగృహమరణంబె శరణంబు. సందియంబు లేదు. విడువుమిఁక సునందనికై మోహంబు. అది మరణంబు నొందినది. ఏమిరా నఱుక నుద్యుక్తుఁడ వయ్యెదవు? వలదు. వలదు. నఱుక వలదు. (అనుచు మరల లేచి) చాలుం జాలు. ఈరాత్రి నాకు నిద్ర వలదు. కను తెఱ్ఱ గింతు. వాల్చినతోడనే చెడుకలలు వచ్చుచున్నవి. మరల నాకారాగారంబున కేగి యిసామ దుర్వ్యాపారమ్ముఁ జేనా సుదేవునిఁ ద్రోసఁ దేఁ జూచెదం గాక. (అనుచుం బడకటిల్లు విడిచి వెళ్ళిపోవుచున్నాఁడు.)

పంచమరంగము.

కళింగదేశాధీశ్వరుని సభామందిరము.

(ప్రతాపుఁడు - జయదేవి - సుమతి - మంగళాంగుడు - మణికంఠరుఁడు, సన్యాసి, జయపాలుఁడు, సుదేవుఁడు - భటులు).

ప్రతా:— సుమతీ? మనరాజ్యంబునం దెట్టియద్భుతంబులు గలిగెనో చూచితివేని?

సుమ:— అద్భుతం బేమి విషయమున?

ప్రతా:— మనజయపాలుని విషయమునసే.

సుమతి:— జయపాలుని విషయంబున బ్రహ్మలోకకర్యంతం బాలోచించినను బ్రహ్మభేద్యం బై యున్నది.

ప్రతా:— సుమతీ! నిజము. శత్రియవంశంతరయే కదా? వాఁడు మన పట్టణంబునం జెఱలో నున్న వాఁడఁట. దేశదేశంబుల నీ కెట్లు గాన్పించెనో?

సుమ:— ఏ. ఏ. ఏ. ఏ. ఏమీ? జయపాలుఁడు! మనజయపాలుఁడు! మా రాజపుత్రుఁడు! మనచెఱలో నున్నవాఁడా? ఎట్లు?

ప్రతా:— ఎటు లయినది నీ కెట్లు దెలియును? ఇంటిదొంగను బ్రహ్మయుం బట్ట నేరఁడు గాదే? ఆ కాలుండు చావుం దప్పించుకొని చెఱలోఁ బడ్డవాఁ డఁట.

ఉ. వచ్చినసేవకుండు దను నమ్మినవానికి ద్రోహ మొంచినన్,
మె చ్చగుమచ్చిక న్మగని మెచ్చులు వచ్చిక లెక్కఁ జేసి తాఁ
దచ్చన లాఁడి భార్య కభుఁ దప్పవుద్రోవలు ద్రొక్కఁ జూచినన్,
జొచ్చి తదీయచిత్తమును జ్యాడఁగ బ్రహ్మకు నైన శక్యమే!

సుమ:— (గడగడ వడఁకుచుం దనలో) అయ్యయో! దైవమా! నాద్రోహం బెవ్వఁడో తెలిసి యుండఁ గాఁబోలును? (ప్రకాశముగా) రాజేంద్రా! నే నేపాప కర్మంబు నెఱుంగ నే? నే దేవరవిషయంబున నట్టిది తల పెట్టుదునే? (ఆలోచనము నభినయించుచుఁ దనలో) నిజ మాతని వలనఁ గనుఁగొనక యీ తత్తరంబు నా కేల? ఇందువలనన దే నేఁ జేసినద్రోహం బని యీతండు విని యుండకున్న ననుమానము గల్గించినవాఁడ నగుదుం గాదే? (ప్రకాశముగా) మహాప్రభూ! అట్టి ద్రోహులు నైతము ప్రపంచంబునం గలరా? అంతటిపాపము? ఆ పాపి యెవఁడో? వాని పే రేమో?

ప్రతాపరావృత్తము.

భూపాలా! యిట్టి ద్రోహంబులు భువి నెచటం బోలునే! ఘోర మయ్యో
పాపాత్ముం డెవ్వఁ డాహా! పతి కహితముగ న్బాలునిం జంపఁ బూనెన్!
గోపాటోపంబు మీఱ న్గలిశసమమహా ఘోరశాతాసిధారన్
వాపోవం బట్టి వాని న్వడి శిరము దెగ న్వ్రైచెదం బేరుకొమ్మా.

మ. లలితాకారుని బాలు నెవ్వఁ డిట నిర్లజ్జంబుగా నట్లు గా
సిలఁజేయం బనిఁబూనె? నెట్లు తలఁచెఁ? జే యాడ నేరీతి? నా
కులవిధ్వంసిఁ గృతఘ్నుఁ గ్రూరుఁ గుజను న్గారో ధంబున న్బట్టి నేఁ
దలఁ గొట్టించెదఁ బేరుఁ జెల్పుఁ డిఁక నే దాళ న్నృపా! మోపఁగన్.

ప్రతా:—సుమతీ! ఇంతక యవ్వళమింపుము. విచారంబున విచారించి నిజంబుఁ దెలియవలయును, కోపంబునం జేసినపని పాపంబునకుం గారణం బగును.

గీ. కోపికను బాపు బుద్ధిని నూఁపు సుఖము
నాఁపు నురుపాపములఁ గూర్చు నోపు, నయము
ప్రాపుఁ జెడఁబాపు రూపును మాపు, నార!
కోప మనురోగ తాపంబు గాఁవ వలదె!

సుమతీ! యిట్టి పాపకారకం బగు కోపంబుం బూన వలదు.

సుమ:—ప్రభువర్య! దేవరవాక్యామృతధారలు వీనులారం గ్రోలి యెంతకాలంబయ్యె! ఇట్టి శాంతగుణంబు ప్రపంచంబున నెందేనియుం గలదే? భళిరే! యిట్టి మహానుభావులరు!

ప్రతా:—సుమతీ! సునందని యిచటికి రాక యున్న దేల? ఉగ్రసేనుం డేల రాక యున్నవాఁడు? నారాక వారికిం దెలియదుగాఁ బోలును. వేవేగ రప్పింపుము.

సుమ:—(ఇందుకై యోచించి) మహాప్రభూ! నే నే మని తెలుపుదు?

ప్రతా:—అట్లందు వేమి.

సుమ:—స్వామీ! ఇప్పుడు కొన్ని దినంబులుగ వారిరువురును మనపట్టణంబున లేరు.

జయ:—హా! హా! నామనంబున కేమికో భీతిగా నున్నది.

ప్రతా:—(చింతించుచు) సుమతీ! ఇది యేమి యద్భుతంబు? సునందని రాజ్యంబు విడిచి పోవుటకుం గారణం బేమి? విదియుం జెప్పక యున్నవే!

సుమ:—మహాప్రభూ! మనపట్టణంబున నుండువారల సందేహము సునందని సమాచారంబుఁ దేఁ బంపి నాఁడను. విచారంబు వలదు. వారింతలో వచ్చెదరు. దానంగూర్చి చిన్నదవియఁద మనవి చేయుదుం గాని, మనబాలుఁడు తెలియుండు నున్నవాఁడన్న నద్భుతంబుగనున్నది. చూచియిటకుం గొనివచ్చెద. సెలవుంబోయి (యనును! జయపాలునిఁ బ్రతాపుని చేరువకుం దెచ్చి యొప్పించుచున్నాఁడు.) [ప్రేమతోఁ దలిదండ్రులు జయపాలుని నామంత్రణంబు సేయు]

జయ:— సీ. రార రాజకుమార! రాజితసుకుమార!
రా సుగుణోదార! రారతండ్రి
ప్రతా:— రా రాజవంశ పారావారహిమకర!
రామంగళాకార రారతండ్రి!
జయ:— రా లాలితాకార! రా లక్షణశరీర!
రా మత్తశేఖర! రారతండ్రి
ప్రతా:— రా పటుతరశూర! రారా మనోహర!
రా మేరుసమధీర! రారతండ్రి-!

జయదే:— రారముద్దుతనయ! రారనానాయనా

ప్రతా:— రార చిన్ని చిఱుత! రారతండ్రి!

జయదే:— రార యడవి నెంత రారాపు వడితివో!

ప్రతా.— రార యంతకష్ట మేర నీకు!

క. ఎయ్యెడలనైన వదలక,
నెయ్యంబునఁ గాంచి పెంచినిను నాడడవిం
గ్రయ్యలఁ బడవైచితినే, నయ్యో!
నాయన్న యెంత యడలితివో వనిఁ.

జయదే.— సీ. మెత్తని తలిమంబు లొత్తైడుననునీకు
నెట్టులు గులకఱా లితవు లయ్యె!
నీ రెండ కాకకు నగు లొందునీ కయ్యో!
బీరెండవడి యెట్లుప్రీతి యయ్యె!
పాయసాన్నముఁ దిను పాలపాపఁడ!
యెటు లాకలములు తింట యర్హమయ్యె!
చలిగాలి దవిలిన శైత్య మయ్యెడి నీకు
వర్షధారల నెట్లు హర్షమయ్యె!

గీ. అహహ! విధివ్రాంత యెంతటియబ్బురంబొ
వంతలాడఁగూర్చు నెంతశ్రీమంతునికిని!
పుట్టునిర్భాగ్యునకు నిచ్చు భోగవితతి;
రాజరాజును బిచ్చాలరాజుఁజేయు.

హా! హా! తనయా! ఇది విధిమాయ. దీనిమీఱ నెవ్వరివశమగును!

అనుబంధము 24

జయపా:— అమ్మా! దుఃఖింపకు. జననీజనకులసుఖదమునుందగు తనయుఁడు తనయుండనం దగునే? ఈ ప్రపంచంబునం బుత్రులవలనఁ దల్లిదండ్రులకు నెల్లకాలంబెడతెగనిదుఃఖంబగాక సుఖంబు లేశమాత్రంబైనను లేదు కదా.

సీ. తనువులు తఱుఁగఁగఁ దల్లడిల్లుచు
ఘోరతరముగఁ దపములఁ దలఁచి తలఁచి,
ఆపన్న సత్వర సాధన కలుగునో
యని యహోరహముల నడలి యడలి,
బాలగ్రహాదుల బాధలు గల్గునో?
బాల్యున కని చాల బడలి బడలి
వినయంబు విద్యయు వితతవివేకంబు?
గలుగు జెప్పుమా యని కలఁగి కలఁగి

గీ. తల్లిదండ్రులు కలకాలమెల్ల నిటులె
యుల్లమున భీతి నొందుచు నుండువారు
సుతులమేలున కై యిట్లు చూచుచుండ
కన్న తలిదండ్రుల సుఖంబు లున్న కాదె.

శూర:—తలపైఁ గొట్టికొనుచు జయపాలునిఁ గౌఁగిలించుకొని

గీ. దండధరునిక్రూరదండంబు ఖండించి
చావుఁ జంపితొర! జగమెఱుంగ
వీర! శూర! ధీర! సైర! నీసరి యేరు?
రార రాకుమార రార తండ్రి!

సుకుమారా? రాకుమారా? ఏద్రోహి యనుకంపారహితుండై నీయసువులు వెస వార్పం దలంచెను? ఎంతటిముష్కరుండో గాక యిట్టి ద్రోహంబు సేయఁ బాల్పడు నే?

మేఘవిస్ఫూర్జిత వృత్తము.

ఉమాదంబుల్ హెచ్చి యురగమును దానూఁచి పై నుంచికొన్నన్,
ఉమానాథా! బాధ గలవక క్షేమం గాచునే మఱ్ఱిఁ దన్నున్!
సుకుమారా! యీరీతిన్ గుజనుఁడు నినున్ క్రూరతన్ గొంతుఁ గోయన్,
సుమంగళిన్ దాఁ బూనెన్ సుమతి బలముం జూడఁడా యింక నైనన్?

[illegible] అమాత్యవరా నావిధి కేవ చేమి సేయుదును? కోపంబు వలదు

పద్మనాభవృత్తము.

కోపంబు నీ కేల పాపాత్ముఁ డీభూమిఁ గ్రొవ్వారి దుష్కృత్యమ్ము ల్సేయ నెంతే
[illegible] నేఁ జేర [illegible] వెన్నంటి యాకర్మ ఘోరాళిగాఁ గొట్టుచుండున్;

దాపంబున న్వాఁడు దార్ఢ్యముగా వంతఁ బాలు ప్రదించుం దలంచు స్మనంబం
జేపారుజీవచ్ఛవుం జంపఁగా నేల? నెవ్వానిపాపంబు లవ్వాని గ్రమ్ముంగుర్.

మంత్రివర్యా! నాగావళి యక్కయ్య యెక్కడ? రప్పింపుము. చూడఁగోరెద.

సున:—జయపాలా! ఆ మానినికి నీపైనుండిన ప్రేమాధిక్యంబున నీ వియోగంబు సైఁపఁ జాలక చేలం బవశుల నిను దలంచుచు, నీగుణంబు లుగ్గడించుచు, నిద్రను గొన్ని దినంబులుగా రాజ్యంబు విడిచి పోయినది. నిను గనిన సంతసం బెంతగా నుండినను నాయమ పోయినందున దుఃఖం బు నా మానసంబుం బాధించుచున్నయది. ఏమిసేయుదు?

జయపా:—హా! హా, సునందనీ! హాఠాత్తుగా నీ కిన్ని యిడుమలు సంభవించెనే? నా బ్రతుకేల వ్యర్థము.

సీ. ఔదనుగుపోఁడిమి నాధిగంపుంజెలు
జ్యోడు వీడఁగ నేఁడ వాడు నెక్కొ?
కడుచిన్న గాద్పుల వడిఁదడయఁగ లేని
యొడుపాస్యసుడిగాలిఁ దడయునొక్కొ?
నడయాడ గడగడ వడఁకెడు పడలిరే
యడవుల నిడుమల నడలునొక్కొ?
అడి యలజడిఁ బడి జడజాక్షి వడి వీడి
పుడమిపైఁ బడిపడి బడలునొక్కొ?

గీ! పుడమి నేఁ బుట్టి నాతోడఁబుట్టువునకుఁ
దోష మడరఁగఁ దోడవులు దోడఁ గఁగాని,
గోడు లెన్ని యొ కుడిపితి ఘోర మకట!
పాతకుల నేల పుట్టించుఁ బాపి బ్రహ్మ?

(భటుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

భటుఁడు!—ప్రతాపమహీపాలా! దేవరకు జయమగుంగాక, జయమగుంగాక. మహాప్రభూ? అంగదేశపు రాజు మంగళాంగుఁడువచ్చి ద్వారంబునఁగాచి యున్నవాఁడు.

ప్రతా:—మంగళాంగుఁడా? నా బాల్యస్నేహితుఁడా? నేనె పోయి కొనివచ్చెద.

(అనుచు వెళ్లి మంగళాంగునిఁ గ్రుచ్చి కౌఁగిలించికొని కొనివచ్చి)

ఉ. చిన్నటినాటిమిత్రమును బ్రీతి యొలప్పఁగఁ గన్నులారఁ గ
న్గొన్న సుఖమ్ముకన్న మఱిఁ గోరఁగ నేలోక సౌఖ్యమున్నదే!

మన్నన మానినీసుఖము మానిత సూను సుఖంబు భూమిభా
గ్యోన్నత సౌఖ్యము న్సురవరోన్నతసౌఖ్యము దానిఁ బోలునే?

నెచ్చెలీ? మంగళాంగీ? ఎన్ని దినంబులకు నిన్నుఁ గంటిని? మిత్రమా? అంతయును క్షేమమా? రాజ్యంబు విడిచి వచ్చిన కారణం బేమి?

మంగళా:— మిత్రహృదయానువర్తి! ప్రతాపచక్రవర్తి? నాదు రాకకు గారణంబు దుఃఖకరం బైన, నీకుఁ గాదని యుం దెవ్వరికిఁ జెప్పుదు.

ద్విపద. వసుధేశ! నావగు - వంతలు నీవు!
విసువక వినవయ్య - విన్నవించెదను!
నాకొక పుత్రుండు - నయగుణశాలి;
లోకైకసుతుఁ డయ్యె! లోకమోహనుఁడు
అలనాఁడు వేటకై - యడవికిఁ బోయి,
నెల లేఁడు మించెను - నేఁటికిఁ దాను;
రాకున్న వాఁ డట్టి - రాకుమారుండు,
నా కేమొ భయ మయ్యె - నయవిశారదుఁడ!
చారులఁ బంపి వి - చారణ సేయ,
ధారుణీస్థలిపై న - తఁడు గానరాఁడు.
ఇటు లుండ నీవురి - యీ బరి నొకని
భటులు దెచ్చిరి పట్టి - ప్రశ్నింప వాఁడు.
ఇదె సునందని యన్ని - యెంతయుఁ ద్రుళ్లు;
అదె! సుదేవుఁ డటంచు - నార్చుచు దుముకు;
ఇందునకుం గత - మిచట నీవలన
విందురు మీరని - విశదంబుగాను,
మణికంధరుండు నా - మంత్రివరుండు,
వినయంబుగాఁ దెల్ప - వెడలివచ్చితిని,
తెలియఁగఁ బల్కుమా - తెరు వెద్ది నాకు?
నిలువఁగ లే నిల - నిమిషార్ధమైన,
తల్లడిల్లు మనమ్ము - తనయునిఁ జూడ,
తల్లిదుఃఖం బిఁకఁ - బడవంగఁ జాల,

ప్రతా:— మంగళాంగా! ఈ వృత్తాంతం బతిదుఃఖకరంబు. పుత్రవియోగంబు దుఃఖకరం బనుటకు సంశయంబు లేదు.

చ. మది పదిలంబుఁ జేసి యరిమార్గణకోటి సహింపవచ్చుఁ బో,
పద నగుసూదిమోటులకుఁ బ్రాణము గట్టిగ నిల్ప వచ్చు, నె
మ్మదిఁ గొని కీలికీలములమధ్యను నిల్చి సహింపవచ్చుఁ బో,
కుదురుగ నోపఁగావశమొకో సుతభూరి వియోగబాధలన్.

మంగళాంగా! ఇన్ని దినంబులవఱకుఁ బుత్రవియోగంబువలన నేఁ బడిన పాటు లన్నియు నీవు విని యుందువు. ఈ వియోగం బెట్టిదైనది నాకుం దెలియును. ఇంచుక యోరాఁడి యుండుము. నే నన్నియు విచారించెద. (మంత్రివంకకుఁ దిరిగి) సుమతీ! ఈ యంగదేశాధీశ్వరుఁడు నుడివిన పిచ్చివాఁడు మనపట్టణంబునం దెవఁడు?

సుమ:— [మాటలు తడఁబడ] మహాప్రభూ! వాఁడా, వాఁడా? వాఁడు, ఎవ్వఁ డయినది నాకుం దెలియదు. అట్టివాఁడు మనపట్టణంబున లేఁడు. [ప్ర. ద్వారపాలకుఁడు.]

ద్వార:— మహాప్రభూ! దేవరకు జయ మగుంగాక; జయమగుంగాక. ద్వారంబున నొకసన్యాసి వచ్చి కాచికొని యున్నవాఁడు.

ప్రతా:— సన్యాసి వచ్చి ద్వారంబున నిలుచు టేల? అతిథియతు లయిన యతు లెచ్చటికి వచ్చుటకు స్వతంత్రులు గారు? త్వరగా నేఁ బోయి పిలిచికొని వచ్చెద. [అనుచుఁ బ్రతాపరాజు పోయి సన్యాసిని వెంటబెట్టుకొని వచ్చి] మహాత్మా యీ పీఠంబున విచ్చేయుఁడు.

సన్న్యా:— "లయగ్రాహి."

నీకులవిభూషణుని నీకులయశోనిధిని నేకుజనుఁడో యకట! లేఁకువను రాత్రిన్
నీకుసుమగంధి కడ జోక విడి తా నిదురవేఁగమున నుండఁ గని, భీకరమతిన్ వే
చేకొని చన న్సుతుఁడు వ్యాకులముచే నడవి నాకు ఫలముం దిని వికాకువడి నేఁడే
సాకునను వచ్చెనఁట యాకొడుకుఁ గంటివట నీకుశలముల్వినఁగ మాకుముద మయ్యెన్.

రాజోత్తమా! ఈ ముద్దులసుకుమారుని కుమారుని నే ద్రోహి పట్టికొనిపోయెను? అది నీ కెటులఁ దెలిసెను?

ప్రతా:— "లయవిభాతి"

తపసివర! మీరువిన, నపరిమితఘోరమిది, విపినతలమందు సుతుఁ గపటభటుఁ డుగ్రుం
డపహృతునిఁ జేసి, గురుశపథమున హింసకును గృపణుఁడయి యుండఁగ నికృపనిభుఁ డెంతే
నుపకృతిఁ దలంచి, ధన మువదగను నిచ్చి సుతునపనయముఁ దీర్చి వడి నపటువును వేదా
మెపు చెటులొ వీనిమనయుపవనసధనుండు చెఱనుపహతిఁ దార్చిరనియపు డెవినికంటిన్.

యోగివరా! ఆద్రోహి యీబాలుని నేల నావిధోలువది, దేల చంపఁ బోవనది, ప్రాణం విచ్చి కాపాడినరొయిటుకు లేల మజల వీని మనపట్టణంబునఁ జెఱ నుంచినది తెలియకున్నది.

జయపా.— " లయపతి "

నను గొనుచుఁ జెఱను లటు చేసిరి తమగృహమునకు-
ననవరత మును విడని కనికరము చేతన్ ।
ఘనిచి మునమునను దమతోఁ బలె ననుఁ గనుచు-
నను దినము మమతఁ గను మన మనుగమింపం
గసరి సుఖములు బిగుల మనెమునను నొకదినము-
ఘనుల మిముఁ గనుగొనఁగఁ గను మొఱఁగి వారిన్
ఘనవిపినమునుఁ గదిసి వనపథము లెఱుఁగమిని-
దను వలయు నిలఁ బడితిఁ గన నవలి వార్తల్.

తండ్రీ! వనమధ్యంబునం బడినను జెఱ నుంచినవా రెవరో నాకుం దెలియదు.

జీవా.— ఉ. చిన్నెలు దెల్పి యెట్టిచిఱుచిన్నెలఁ వానినిఁ బట్టి యా చెఱన్
గ్రన్నన బెట్టుఁ డంచుఁ గరిశుం బగునానతి నిచ్చె నుగ్రుఁ డా
పన్నులఁ బట్టి యీశిశువుఁ జక్కఁగఁ బట్టితిఁ బెట్టితిం జెఱన్
మన్నన మాకవేంద్రు సుకుమారుఁ డితం డని నే నెఱుంగమిన్ !

మహాప్రభూ! ఈసుకుమారునిఁ జెఱ నుంచినతప్పు కరంబు వాడి. దేవరసుతుం డని తెలియక చేసితి. కావున మన్నింప వేఁడెద.

సవ్యా:— ప్రభూత్తమా! ఈయుగ్రుం డనువాఁ డెవండు ?

ప్రతా:— తాపసోత్తమా! వాఁడు నేనమ్మిన సేనానాయకుఁడు. ఉగ్రసేనుండని వానిపేరు.

సవ్యా:— వాఁ డిపు డెచ్చట నున్నవాఁడు ?

ప్రతా:— ఇప్పుడు కొన్ని దినంబులనుండి రాజ్యంబు విడిచి పోయినాఁడని నామంత్రి వచించెను.

సవ్యా:— రాజేంద్రా! నీ మంత్రి యెక్కడ?

ప్రతా:— ఇతఁడే రాజ్యతంత్రనిపుణుం డగు నామంత్రివరుండు. ఏలిక క్షేమమునం దెడ తెగని జాగరూకత గలప్రజ్ఞాశాలి. మఱియు నాకు బాల్యస్నేహితుఁడు నా ప్రాణమిత్రము.

సవ్యా:— సరిసరి. ఇట్టి తంత్రనిధి నీమంత్రిగను, సచ్ఛమిత్రముగను నుండుటం బట్టియే నీరాజ్యం బింతగ కొల్లలు దుండెడును.

(సుమతివంకఁ దిరిగి) మంత్రివరా! ఈ సుకుమారుని రాకొమారునిఁ గారాగృహంబునం దుంచిన కారణం బేమియై యుండును?

మంత్రి:—యోగివర్యా! ఆ యుగ్రసేనుని విషయమిట్లు నై యుండె.

సన్యా:—అటులయిన నీరాకొమారునిం బలె నితర రాజకుమారుల నెందఱిని వాఁడు చెఱయం దుంచి నవాఁడో నీకుం దెలియునా?

మంత్రి:—నాకుఁ దెలియదు. రాజ్యంబు క్షేమంబున నుండు కతంబునఁ గారాగృహంబులఁ జొరి చూడఁ బోయి యుండ నైతి.

సన్యా:—అటు లయిన నిప్పుడే కొందఱినిం బంపి చూచుట మేలు కాదే?

ప్రతా:—తాపసోత్తమా! నిజము నిజము. ఈ మహానుభావుండు తనప్రాగుణింగానక దేశ దేశంబులుం దిరిగెడు. ఇదె దానినిజముం గందము. జీవాజీ! చెఱయందున్నవారి నందఱ నిటకుం గొని తెమ్ము.

జీవాజీ:—బుద్ధి! బుద్ధి! దేవర యాజ్ఞాపించినట్లు చేసెద (అని కారాగృహమునకుఁ బోవుచున్నాఁడు)

సన్యా:—(మంగళాంగుని వ్రేలితోఁ జూపుచు) ప్రతాప ప్రభూ! ఈతఁడెవ్వఁడు?

ప్రతా:—తాపసోత్తమా! ఇతఁడంగదేశపురాజు. మంగళాంగుం డందురు. వేటకుం బోయిన సుదేష్ణుఁడను సుతుఁడు తిరిగి రానికతంబున వెదకుచుండె, సతినిఁ టులు కొందఱు, సునందనీయని మోహంబునను, సుదేవాయని కోపంబునను, ప్రశ్నించుచుండు వెళ్లినవాని నొక్కనిం గొనిపోయి యాతఁడు నాప్రియజనుఁడని చెప్పిరట. సునందనియనుసుందరి నానుత, కావున నాదేశంబునకు వచ్చిన సుదేష్ణునివార్త తెలియునేమో యని యిప్పుడే వచ్చినాఁడు.

సన్యా:— మంగళాంగప్రభూ! ఆవిచ్చివాఁడిచ్చట నుండిన రక్షింపఁగలవా?

మంగ:— చిత్తము. గరుత్మమా! మణికంధరా! వానిం దోడ్తెమ్ము.

మణి:— దేవర యాజ్ఞాపించినట్లు చేసెదను. (అని వెళ్లి కుబేరునిం దోడ్కొని వచ్చుచున్నాఁడు.)

కుబే:— సన్యాసినిం జూచి పట్టుకొనం బోవుచు.

“ స్రగ్విణీవృత్తము. ” భామినీ ! చాలునే, బాధ నే నోర్వనే

కామినీ ! యేలనే! కాలము న్బ్రోవునే;

రామనోహారిణీ ! రావె నారీమణీ

యే మనం జాలనే ; యే మనం జాలనే.

(భటుఁడు నివారింపం బోయినం బిచ్చివాఁడు వానిం జూచి.)

“ సమానీవృత్తము ” రార నీదు జీవ మిట్లు, జీరి వైచెదం గను నా

వీక్షణాపారశక్తి యిదే, పోరుఁ గోరి రార సరే.

(మఱియొక భటుఁడుం బోవుచుఁ బిచ్చివాఁడు వానిం గౌఁగలించికొని.)

"ఉపేంద్రవజ్రావృత్తము" సునందనీ ! భాగ్యమె? చూడ వేమే !

ఘనంబున గ్గోపము మాన వేమే
దినంబు గల్పం బగుదిక్కుఁ గానక్,
ఘనం బెటే న న్నిటు గాసిబెట్టక్?

(భటులు కుటికొందఱు వచ్చి పిచ్చివానిం బట్టి కట్టుచున్నారు.)

వ్యా:— మంత్రివరా! ఈపిచ్చివాఁ డెవ్వఁడు?

మం:— తాపసోత్తమా! వీని నే నెఱుంగ. ఆ! యెఱుంగుదు. రూపుమాత్రమున దాఁ బోలుదు. వీఁ డెవఁ డయినది తెలియ కున్నయది.

పిచ్చి:— తండ్రీ! తండ్రీ! నీవే రా? సునందనిం జెప్పి యిచ్చెద నంచివే? ఎవీ? (భటులు కొరడ నాడి చ్చిపానిని వారించిన వానికిఁ బిచ్చి దొర్లుకొని).

** "ఉన్మాదవృత్తము."* ఎలనాగా ! చలమేలే
యెలయింపక ! ఫలమేమే ?

(అనుచు నున్మాదాధిక్యంబుచేఁ గ్రిందఁ బడుచున్నాఁడు.)

వ్యా:— మంత్రీ! వీఁడు తండ్రీ యని నినుం బిలిచెనే? నీకుమారుండు కాఁడుగద? అయినచో వీని కీయున్మాదం బేల కలిగెనో తెల్పుదువా?

మం:— యోగివరా! వీఁడు నాకుమారుఁడే కాని రాజనందని యగు సునందనిం గని కాముని మోహితుం డైనకారణంబున రాజ్యంబు నుండి వెడలంగొట్టించితి.

ప్రతా:— కంటిరే? తాపసోత్తమా! రాజద్రోహంబున కోర్వక, యేకపుత్రుం డైనను యోచింపక తన తనయునిం ద్యజించినమహానీయుండీయమాత్యమణి.

వ్యా:— నిజముగా నృపోత్తమా! ధర్మతాజాం బలె ధర్మైకనిష్ఠాగరిష్ఠుండగుటం బట్టియే యితఁడు సుమతి యని పేరందినది? (భటులు సుదేవునితోఁ బ్రవేశించుచున్నారు.)

మంగ:— (కొడుకును గౌఁగలించుకొని)

క. రారా ముద్దులతనయా !
రారా నాతండ్రి ! యిన్ని రారాపులు నీ
కేరా ! సుకుమారా ! పటు,
ధీరా ! యెటు సైఁచి తీవిధిం గష్టమ్ముల్.

---

* ఇది సాల్గవ ఛందమ్మున ... వ వృత్తము.

ఘటోత్కచుఁడు:—క. గారాముగ నేఁ గోరిన
యారామామణిని నీవు నారాముసకా
క్రూరా! కోరితె సిగ్గటే?
పోరాదక ? నారి యేలకే పోరా పురికిన్.

[భటులు వచ్చి కపటీవునిం బట్టుకొని యడఁచిపెట్టుచున్నారు.]

ప్రతా:— రాకుమారా! ఈకారాగృహంబున నిన్నెవరుంచిరి?

సవ్యా:— రాజచూడామణీ! ఈరాకుమారుఁ డలసి సొలసినలాగున్నది. ఇన్ని యిడుములు పడిన యీ సుకుమారుని యుదంతము ఘోరంబుగనే యుండును దానివ్యసనకరంబుగా నిపుడె చెప్పఁ గోర నేల? ప్రతాపభూపాలా!

చ. పంచపాది. నిలువక దాఁటి వాహినుల నెట్టన గట్టులు గుట్ట లెక్కుచుం,
జలిపడి సీతు వెంచక, ప్రచండకరాతపభీతి మాని, యా
జలధరఘోరధారలకు జంకక, కొంకక యించుకేని, ని
శ్చల మగు మానసంబునను జయ్యనఁ గ్రుమ్మరుచుండి కంటి నే
నిల నొక మర్త్య, వాఁడిదిగో యిచ్చెను నా కొకకమ్మ చూడుమా,

(అని యుగ్రసేనుఁ డిచ్చినకమ్మను ప్రతాపుని కొసఁగుచున్నాఁడు.)

ప్రతా:— (కమ్మ చేత నందుకొని) సుమతీ! ఈజాబుం జదువుము.

సుమ:— మహాప్రభూ; చిత్తము (అనుచు దానిఁ నందుకొని లోలోనఁ జదువుకొన్నకొలఁదిని ముఖము వెలవెలంబోవ, టక్కుమొగముపెట్టి చేతులు గడగడ వడఁక నోటఁదడి యారి నాక మ్మనే మరలమరలఁ గ్రిందు మీఁదులు సేసియుం ద్రిప్పిత్రిప్పియుం జూచుచున్నాఁడు.)

ప్రతా:— సుమతీ! ఎట్టి చిక్కుక్కరంబు లయినను ధారాళంబుగాఁ జదువు నీ వేల నేఁ డీరీతి మతిబి భ్రమముఁ బొందుచున్నావు?

సుమ:— (చేతులు వడఁకింపుచు గ్రుడ్ల నీళ్లు గ్రుక్కుకొనుచు నోటఁ దడి యారి మాటరాక దప్పరించుచు, ప్ర... ప్ర... ప్ర... అనుచు మ్రింగుచు ముఖము తేల వైచి బిత్తఱి తూలుచున్నాఁడు)

ప్రతా:— ఏమి! మంత్రివరా! ఈయుచ్చరువు? మనసునందని క్షేమమున నేమియుం గొఱంత పడదు గదా?

మణి:—మహాప్రభూ! ఆ కమ్మయం దీమంత్రిదుష్కృత్యం బేదియో వ్రాయం బడి యుండు నని రయే నెన్నెద. కాన నే దీనిఁ జిల్లి నోరు తెఱవ నేర కున్నాఁడు. అందునకు సందియంబు లేదు.

ప్రతా:—అమాత్యవర్యా! మణికంధరా! అటు లయిన దానిఁ జదివి మీరు చదువుదురా?

మతి:—మహాప్రభూ! చిత్తము, దేవరయానతి శిరసా వహించి చేసెద (అమరు సుమతిచేత మన్న కమ్మఁ దీసికొనుచున్నాఁడు.)

సుమ:—(బిక్కమొగము వైచి మణికంధరుని కాళులమీఁదఁ బడుచు, నమస్కరించుచుఁ, జేయి త్రిప్పి చదువ వలదని సైఁగ చేయుచు, నుదురు కొట్టుకొనుచు, గ్రుడ్ల నీళ్లు గార్చుచున్నాఁడు.)

ప్రతా:—సుమతీ! ఏల నీకీభయము. మణికంధరామాత్యా! పత్రము చెత్తిమాని యీమంత్రివరుని మన స్సు చలించి యున్నట్టు కన్పట్టెడు మీరాతనిం బ్రాటింపక యాకమ్మ నిమ్మనఁ బడుచున్నాఁడు.

సుమ:—(పెడమొగము పెట్టి, తల వేలవైచి, కన్నులు చేతితో మూసికొని కూరుచున్నాఁడు.]

మతి:—[జాబు విప్పి.]

వ. పురజన్ములార ! భూరితరపుణ్య మహీసురసభ్యులార ! యో
పరవరులార ! సత్య మిది నమ్ముఁడి, పాపసమీన వారముల్
పురముఁ దొలంగి పోవ్రతల్లి, భూతము వైదము సాక్షి గాఁగ, నే
హరిహరవిశ్వసృజ్వరులయానగ వ్రాసిన నాదు కృత్యముల్.

చ. భూరియశోవిశాలుఁ డిల భూతదయ వ్యాఘ్రయుండు సద్గుణో
దారుఁడు నా కళింగుని ప్రతాపుని దండున నాయకుండ నై,
యారిపుభీము మన్ననల నందినవాఁడ, సుఖింప లే కయో !
కోరితి నేను ద్రోహములఁ గ్రొవ్వునఁ జేసితి దోషకర్మముల్.

ఉ. మాటలు తేనియ ల్మనము మానవిభీకర కాలకూటముల్
బైట మృదుత్వ, మంతరమునన్ గఠినత్వము గల్గి యుండుఁ, దా
టోటులమారి, భూరికపటుండు, సుమత్యభిధాన మంత్రి. యా
బూటకపుస్తు రాత్ముకునిపుత్రికఁ గాంచి విరాళిఁ జెందితిన్.

మ. మదనోన్మాదపరీతమానసుఁడ నై మాయాత్మ యానాసలీ
వదనం బెప్పుడు చూడ కున్న మనుట వ్యర్థం బటం, చక్కటా !
మదిలో వందురి కుంది, మందగమనా! మాటాడవే రావె! నీ
మదిఁ బ్రేమ న్ననుఁ జూడవే యనుచుఁ బల్మారాసతో వేఁడితిన్.

క. ఇవ్విధమున వాపోవుచు
నవ్వాడి నమ్మంత్రిఁ జూచి యంతఃకరణం
బివ్వాడుపున కుడివడి,యెడి,
బవ్వని నీపుత్రి నిచ్చి సాకవె యనుచున్.

ఉ. వేఁడిన, వాఁడు నల్లయిలవేణి నొసంగెదఁ నాదు సేఁతలం
దోడయి, పూఁడ దంచనక, తోడన చేయు; మటన్న, మంచిదం
చాడితిఁ బాపము ల్దెలియ, కంతట భూపతి యొక్కనాఁడు దా
వేడుక దారపుత్రులను వేఁటకుఁ గాఁ గొనిపోయి యున్నెడన్.

శా. ఆహా! క్రూరదురాత్ముఁ డౌసుమతి నన్నా చేయుటం జేసి, "యే
ద్రోహం బెన్నక రాజపుత్రు నిపుడే దోఁచించి, ఖండించి, నీ
బాహాసత్త్వము జూపు," మన్న; నపుడే బాలు న్వెసం ద్రోఁచి, యే
యూహాశ్రేయక, ఘంప హంతలకు నే నొప్పించితిం బాపినై.

అంతట నారాజదంపతులు తమ గాదిలి పుత్రునిజాడ గానక.

చ. ఘనతరపుత్రశోకమున గాసిలి, పోవఁగఁ గాళులాడ, క
వ్వనతలమందె క్రుక్కి; కడు వంతలఁ గుందుచు, రాజ్యమానునం
దని యనుపుత్రి కిచ్చిరి; పదంపడి మంత్రియు నానునందనిన్
వనస్నుషగా గ్రహించుమనుఁ దప్పనుమార్గము లెన్నొ పన్నుచున్.

గీ. ఇట్టులు గొన్నినాళ్లు తటమటంపడుచుండఁ
గుటిల దుష్టబుద్ధికూఁతు రకట!
"అంగవిభునిపుత్రు నానునందని కోరి
యనుజు నరయ వేడ్క నంపె" ననుచు.

మ. తెలియం బల్కిన ధూర్తుఁ డాసుమతి యెంతేఁ జింతఁ దానొంచి, యా
ఖలునిం దెమ్మని పల్క నే నపుడె వీఁక న్బంపితి న్భంటులన్,
వెలయ న్గుర్మ్మరి వారు తెచ్చి రెలమి న్వేవేఁయిగా నిర్వురన్;
జల మొప్పారఁగ వాఁడు ద్రోచెను జెఱ న్వారి న్గటా వంచనన్.

మత్తకోకిల. ఉన్నతోరుపదంబు లందితి, వోహహా! నీసరి యేరు లే,
రన్నికార్యము లయ్యె లగ్గుగ, నంగనామణి నిమ్ము నా
కిన్ని బాధలు గాధ లేటికి? నింక సైఁపఁగ లే, నహో
వన్నెలాఁడిని గూఁతు నీఁ గదె? వాసి నందెద నేటితోన్.

మ. అనుచు న్వేఁడిన, మంచిదంచు ననుఁ దా నారాత్రి బాధించి, నా
ననమధ్యంబున బాదము ల్త్రెటెగి, నన్నా సిల్లఁ జేసె న్ఖలుం;

దనఘా! శ్రీహరి! యేమిసేయుదును? గామార్తిం గడుం గ్రూరముల్
ఘనపాపంబులు సేసితి న్నసులకుం; గాపాడవే వారలన్.

(ఉగ్రసేనుఁడు)

సుదే:—సుమతిం జూపుచు హా! హా! వీఁడే యా ద్రోహి ఈ దుష్టుం. నా చెలు దాటి తన తనయను వరింపుమని నను గారించుచు వచ్చెను. దాని వరించినం గళింగ రాజ్యాధిపత్యం బిప్పింతు ననుచు నాశఁ గొల్పుచు వచ్చె. వరింపకున్నం గారాగృహామరణంబే శరణం బని బెదరించుచుండెను. ప్రతాపమహీపాలా! వీఁడు కట్టు బట్టలో నుండి కుట్టు లేలు సుమీ.

ఉత్సాహ. కంటిలోని నలుసు పావకంటకంబు నట్టివాఁ,
డింట నుండు భుజగమట్టిఁ, డీతె పోటుబోలును,
మ్మింటిలోని పోరు, పంట నిజీకియుండు పుర్వు; హా!
మంట లేని యనల మితఁడు! మంత్రి కాఁడు భూవరా!

ప్రతా:—"శిఖరిణి" కులధ్వంసీ! క్రూరా! కుమతి! యకటా కూర్మి నిటు నా
కీల న్బాల్యస్నేహం బిసుమడిగఁ జెల్లించితె! కటా!
బలా; రాజద్రోహీ! పడకనహివై బాధ లిడితే!
చలం బెట్టబ్బెక్! హా! చపలమతి! నే శాత్రవుఁడనే.

క. పా లిచ్చినయుపకారికి,
మే లనుచు విషాన్న మిడుదె! మేల్! మేలు! భళా
వేలకొలఁది వెల యిడి నే,
గ్రాలపుటురిత్రాడు గొంటిఁ గంఠంబునకున్.

ఓరీ కృతఘ్నా! తిన్న యిల్లె గుద్దలింపం జొచ్చితివి గాదే? మేలు చేయువానికి కీడు పట్టు వాఁత పెట్టువాఁడిం కెట్టివాఁడు?

జయదే:— క్రౌంచపద వృత్తము.

అన్నము లిచ్చె, న్వస్త్రము లిచ్చెన్, పకుసములనుఁ గని యధిపతి యెంతో
మన్నన చేసె, న్మాన్యము లిచ్చె న్మనమున: జెలి యని మమతను బెంచెన్,
సన్నుతితో నిన్నెన్నుచు మెచ్చెన్ సచివుఁడు సఖుఁడని సకలము నిచ్చెం,
జిన్నికుమారుం జెన్నఁ టివాహ్ఁ శిరముఁ దఱుగఁ దఁచితి గద! భళిరా!

సకేద్రోహీ! కృతఘ్నా! విశ్వాసఘాతుకా! నీ యట్టివాని మొగంబుం జూడం దగు నఁటరా పాపిష్టా.

జయపా:-మదరేఖావృత్తము. నా కేలా యిటు ద్రోహం బాకాంక్షించితి! హా రాకా
యే కాలంబున నేనిక్, నీ కే నేరము సేయక.

పన్యా:—ప్రతాపప్రభూ! హా! నీమం తీవ్రభావంబుం గంటివే? ఎంతటిపుణ్యంబు సేసిన నిట్టిసుగుణఖని చేకుఱం గలేదు? ఇంకను దీనిపై శాంతివహించెదవే?

చ. కుటిలఫణి న్వధింపరం టె? కుష్ఠెదువృశ్చిక మంటం జూతురే?
కుటమునం ద్రోతురే మకరిం? గుత్తుక నుంతురె, కత్తి వాదరక్!
గుటవముం జేరు బెబ్బులిని: గూరిమిం గాతురె? కుంభినీవరా!
కుటిలునిం జేరం దీయుదురె? కోరుదురే విషభోజనాళులక్!

అట్లు గాన నీకటిలుని నటవిం జేర్చి యాయుగ్రుని సరసం ద్రోయింపుమా!.

ప్రతా:—వీరభటులారా! ఈ గ్రూరుని బట్టికొని పోయి మా కాలుల వలయం బెగ నతికి యాయుగ్ర సేనుం డుండెడి యరణ్యంబున వాని ప్రక్కను ద్రోసి రండు. వేవేగం బొండు. ఇంక వీని వా రొందుట నుండ నీకుండు.

భటు:—మహాప్రభూ! చిత్తము. (అనుచు సుమతిం బట్టుకొని పోవుచున్నారు.)

పన్యా:—(కుబేరునిం జూపుచు) ప్రతాపభూమిపా! ఈ యున్మాదుని పాపఫలాలకుం బంపి, పాపము, తగినచికిత్స సేయింప వాన తెచ్చెదవే?

ప్రతా:—చిత్తము. భటులారా! వీనిం గొనిపోయి మన యున్మాదౌషధశాలలో విడిచి క్రమ మైన యౌషధసేవ సేయింపుమనుండు.

భటు:—చిత్తము. మహాప్రభూ! (అనుచుం గుబేరునిం గట్టం బోయిన.)

కుబేరుండు:- కాంతివృత్తము. భామామణీనన్నిటు బాధలకుం
రామామణి వన్నిటు రాపులకుం
హేమాంగిరో! యుంపంగ నేటికొకో
యీమాయలు చాలునె యిందుముఖీ!

(అనుచు భటుల త్రైం బోవ వారు వానిం గట్టం బోవుచుండ.)

కుబేరుండు:—క. గరగరిక లాండి కరకరి
సరి కాదింకం జరమె తరుణీ సైపంగ వలుతం
గరిగమనరో! మరుం డురువడి
నరవిరిములుకులనుగుచ్చు, నటమటి యేలే?

(అనుచుం జేలుచుండ వాని నెత్తికొని పోవుచున్నారు.)

మంగ:—సుదేవా ! వాఁడు దమయంతిఁ జేపట్టుం జని నీపరివారంబు, నైడఁ బాసితి వని విని యుంటిని. పిదప.
నీ వెట్టు లీద్రోహి దుష్టబుద్ధి వానిబడి చెంతఁ జేరితివి ?

సుదే:—తండ్రీ! నేనటు దూరస్థుండనై

మ. అడవిం జేరితిఁ, ద్రోవఁ దప్పితిఁ, బిపాసాయత్తతం జిక్కితిన్,
సుధనం జాలని వేసటం బడలితి న్దూహించితిం దైవమున్,
బుడమి న్వ్రాలితి, నటె లేచి మఱల న్బోఁ జూచితిం, బోయి నా
యడవిన్వ్రల్లిడి వీడఁ గాంచితిని నే నారామకాసారమున్.

శా. నీరుం ద్రావి సుఖంబున న్నిదురలో నే నుండ, నారామమున్
జేరన్ వచ్చిన రాజనందనిని రంజీవాత్మనిన్, లేచి, క
న్నార న్గాంచి, బల్కరించితిని, మోహంబు ల్వేసం దెల్పితిన్
రా రాజాస్య! మదీయదార వయి వేర, మ్మంచు నే వేఁడితిన్.

ఉ. నే నటు వేఁడఁ జింతిలుచు నీరజనేత్ర వచించె, నక్కటా!
మానవనాథ యే మనుచు మానితసౌఖ్యము లందుదాన; న
య్యో! నమన్మథు న్సతు మహాగ్రవనంబునఁ గోలుపోయి, యా
కానఁ గృశించుతండ్రులకుఁ గా మది వందురుచుందు నే ననన్.

క. కుటిలాలక యటు లాడినఁ
గటకటపడె నాదు మనము, "కలికీ ! యనుజాం
దటుకున దెచ్చెద, వ్యసనము
నిటు పొందకు, నన్నునమ్ము మింతీ!" యనుచున్.

గీ. గడువుపెట్టి యల్లగడ వుసరరకున్నఁ
మృతుఁడఁ గాఁ దలంపు మెలఁత నన్ను
జజనయన దీని సత్యంబుగా నమ్ము
నుడివి సేయకున్న నడరుఁ గీడు.

మ. అని పైనంబయి దేశదేశములు సర్వారణ్యము ల్గాంచి, చూ
చినవారిం "బసిపాప నిట్టి నిట మీరెవ్వం గనుంగొంటిరే?"
యని వేర్వేఱుగ వేఁడి, కాన కెచటన్, హా ! యంచుఁ జింతిల్లుచున్
వనమధ్యంబునఁ జిక్కి, చెట్టు మొదటం బన్నుండి నిద్రించితిన్.

తండ్రీ! పిమ్మటఁ గను విచ్చి కండుం గదా కొలఁది దగిలి యున్నంటి. సన్నెవరు పట్టిరని, రావరు చెలి నడిచినది, నాకుం దెలియదు. ఈమధ్యాహ్నకుండు వచ్చి జయమాలి యనుదాని వివాహంబు ఁజాడు మనినను బాధించుచుండెను, గాన నీనిదిరుకు యీకార్యంబు నిజ తో సూచించెద.

జయ:— తండ్రీ! నాకు నై సంతతసంతాపభారంబుచేఁ గ్రాఁగి, రాజ్యసుఖంబులు దూఱి, కాఱడవులఁ జేరిన నాసోదరిం గావక, నీక నొకనిమిషం బయిన నిలువం జాల. అనుజ్ఞ యిచ్చిన దాని వెతకంబోయెద.

సుదే:— ఏమి! జయపాలా! నీసోదరి మందిరంబున లేదా? రాజ్యంబు విడనాడిపోయెనా? హా! హా సునందనీ! నా కేమోధయ మయ్యెడు.

క. అతివరో! మితి మీఱితి నని
వెతఁ జెందుచు నన్ను నరయ విపినంబులకే
గితివో? యలసితివో? తలఁ
చితివో? పిలిచితివో? సతిరో! చెలిఁ బడిననను.

చ. తరుణిరో! నీదుసోదరునిఁ దప్పక తెచ్చెద నంచుఁ బల్కితిన్,
గురుతరకాననంబులును ఘోరధరాధరతీక్ష్ణభూములుం
దిరిగితిఁ, గానఁ జిక్కితిని, దిక్కులు గానక నేల వ్రాలితిన్,
హరిహరి! నాదువాంఛితము లన్నియు వ్యర్థము లయ్యె నిత్తఱిన్.

సీ. అనుచరులను వీడి, వనభూములను గూడి,
వనరుహానన వాడువాఱు నొక్కొ?
అతనునిలతకూన మతి చెడి, స్మృతి వీడి,
కాఱుఁగోనలఁ గందువాఱు నొక్కొ?
చిన్నారిపొన్నారి యున్నులమిన్న యే
బన్నములకుఁ జిక్కఁబాఱు నొక్కొ?
తనుపారు తనుభోగతను వొందిన తనవారు
తనుమధ్య తపమునఁ బాఱు నొక్కొ?

గీ. అనుగలముఁ దప్పి యనుదిన మడలునొక్కొ?
తనువు దగ దని పోనాడఁ దలఁచు నొక్కొ?
ముదిత మునుకుటలకు నేను మూల మైతి;
నరుఁగుఁగత్తియ లేనినామనుత్తురిత్తె.

పంచచామరము. ధరాధరా! పరాత్పరా! సదాసదాళిసన్నుతా!

మురారిసూదనా! సురేశ! సూరిలోకవందితా!

పురాణపుణ్యపూరుషా! యపూర్వపూర్ణసుందరా!

పురారిపూజ్య! నిన్ను వేడెంతుఁ బ్రోవరా సునందనిన్.

జయపాలా! ఆసుందరి లేనివాఁడను బ్రతుకేల? ఇఁక నే నిట నుండఁజాల; వెతకుచుం బోయి యాపెప్రాణపదంబుం గొని తెచ్చెదం గాక.

సన్యా:—రాజపుత్రా! ఏల నీ కీ వెఱ్ఱి? అబలలు సహజభీరువులు గారే? ఆ కన్యక యే బెబ్బులినిఁ గాంచి యాపులించి యుండునో? కుడిచి కూర్చుండ నేరక లేనిపోని యవిధి యేల తెచ్చి పెట్టికొందువు?

సుచే:—ఆ! ఋషివర్య! ఏమంటిరి? హా! సునందనీ! (మూర్ఛపోయి పడఁగా సన్యాసి మేను నిమురుచున్నాఁడు. అంతట స్పర్శసుఖము నభినయించుచు, దిగ్గునలేచి) చెలి! సునందనీ (నలుదిక్కులం గలయం జూచి) ఇపుడు మృత్యువుకోఱలనుండి నన్ను బ్రతికించిన ప్రాణధనం బెచ్చట? ఇంతలో నెచ్చటికిఁ బఱచినది? ఋషిశ్రేష్ఠ! తెలియఁ జెప్పరుగా?

సన్యా:—ఏమి యీకలవరము? రాజపుత్రా! ఇందఱము మే మిచటనుండ నిపుడు నీచెంత కెవ్వతె వచ్చినది? కలవరించుచుంటివా యేమి? ఆ కన్య యెంతటిధన్యయో కాని యొకకు బేరునికిఁ బిచ్చి పుట్టించి వైద్యశాలం బెట్టింప; ఇపుడు రాజరాజును నిట్లు మోహనిద్ర పుచ్చుచున్నది. రాజకుమారా! ఏల యిట్టిపట్టిభ్రమలు? కాటికిఁ బోయినవారు మఱల వత్తురటోయీ?

సుచే:—ఋషివర్య! అట్లు సెల వీకుఁడు హా! సునందనీ! (అని మూర్ఛపోయి సన్యాసి తాకఁగా మఱలఁ దిగ్గునలేచి) ప్రాణేశ్వరీ! నన్నేల పరిహాసపాత్రునిఁ జేసెదవే? కరుణింపవే! పొడ సూపవే?

సన్యా:—రాజపుత్రా! నీ వేల దుఃఖించెదవు? మీ యిరువురికిని నన్యోన్యస్నేహసూత్రంబు నట్లు గ్రుచ్చంబడి యుండ, మీకు వియోగం బేల కలుగు? ఒకతఱిఁ గల్గిన నది చక్రవియోగ సామ్యంబై యుండుం గాని బ్రాఁతి కాదు. వెఱవకుము.

సుచే:—తాపసోత్తమా! భగవానులు త్రికాలవేదులు. అఘటనఘటనాసమర్థులు. మీయట్టిమహనీయుల వాక్యములు పొల్లుపోవని కావున అటులయిన నా వియోగం బనురాత్రి యెపుడు సమాప్తి నొందును?

సన్యా:—ఇపు డది సమాప్తి నొందకున్న దన నేల?

సుచే:—ఐతే! ఋషిసత్తమా! నావీనులకు విందు సేసితిరి? నేను నా మెన్పర్శసౌఖ్యము ననుభవించి నా చెంగట నున్నట్లె నిశ్చయించితి. కాని కన్నులకఱవు దీఱ నా మెదివ్యదర్శన మెపు డబ్బునా యని నిరీక్షించుచుంటి. ఏదీ? ఎచ్చట నున్నది?

సన్యా:— రాజకన్యయు [illegible] రాజనందనా! [illegible] మహాత్మా.
పిలువంబడక రాజసభలకు వచ్చుట రాజకులులకుం గొఱంత గాదే!

ప్రతా:— తాపసోత్తమా! ఆదుష్టబుద్ధి సునందుని రాజ్యంబు విడిచిపోయె నని వచించితిరే; ఆ దుర్మార్గుని జాడ యుదయు సబద్ధంబగునా?

సన్యా:— అది యథార్థమే యగుచు నుండును. ఇప్పుడు నీ మందిరంబున నగపడునది నైజము యథార్థమే యగును. ఇవి యన్నియు దైవ [illegible]లు.

ప్రతా:— తాపసోత్తమా! ఇది తమరియొక్క మహిమ్మ [illegible] సుందరాంగన నుండునది సత్యంబే కదా?

సన్యా:— నే నిచట నుండునది సత్యంబ యీ సందు [illegible] సందియంబున్నదా?

ప్రతా:— ఆ మహానుభావుడగు [illegible] ధరియింప [illegible] గరుణించి యా నాపట్టిని, తాపసోత్తమా! రప్పించెదరే?

సన్యా:— ప్రతాపభూపాలా! ఆసుందరి యోగధారణము నున్నది [illegible] నేనిప్పుడే పంపెద. [illegible]

ప్రతా:— అంతటిభాగ్యమా తాపసోత్తమా? దేవరకు విన్నవించుకొనన వేరొక [illegible]. ననుకు బిడ్డ నాప్రాణ పదియు [illegible]

సన్యా:— రాజేంద్రా! చింతిల్లకు, నీపుత్రిక నిప్పుడే పంపెద. (అనుచు సన్యాసి [illegible] వెళ్లుచున్నాడు).

ప్రతా:— ప్రియమిత్రమా! మంగళాంగా! ఆసుందరి [illegible] దివ్య నైయ్యం బంద [illegible] తలంచు చుంటిని [illegible] దుఃఖములచే [illegible] యీమాటలు [illegible] నిల్వదన్యోన్య ప్రేమ పాశంబులచే గట్టుపడి పోయెను.

ఉ. చిత్రము! నాదుపుత్రి [illegible] గాత్రమ్ము బుణ్యచా
రిత్రిక, బయోజనేత్ర, సుఖరిత్రులు [illegible] జేకొనం
జా త్ముడు, [illegible] రాజకుల పావనుడు, [illegible]లక్షణుండు, నీ
పుత్రుడు, పూర్ణచంద్రనిభమూర్తి, పవిత్రచరిత్రు డిద్దరిన్.

మంగ:— ఉ. అంతటిభాగ్యమే! [illegible]! ధన్యమి నీదు వియ్యముం
సంతస మయ్యె నాకు, నీకు సంభవ కట్టనిమాట గాదె? యా
[illegible] నాదునందనుని యంతగ గన్నాను ఎంత భాగ్యమో
యింతలు [illegible] గన్న, వానిని జేయగ వియ్యమంచిన్నా?

(సునందుని ప్రవేశించుచున్నది.)

ప్రతా:— తల్లీ! సునందనీ! అభయకులాభినందనీ! సున్నతకీర్తిప్రాసనందనీ! ఇటురమ్మా! ఇటురా. అమ్మా! ఆ రోజాగి వచ్చెదట నే?

సునం:— తండ్రీ! నిజంబు చింతను ద్రాపనేల? నేనే యీయాద్యోగివేషంబున నడవులం దిరుగుచు దైవవశం బున మిమ్ముల నిట్లు మిమ్మిటఁ గనఁ గలిగితి. (అదివిన్నఁగనే సభికులెల్ల సత్కృతద్భుతంబుగఁ జూచుచున్నారు.)

ప్రతా:— ఎంతటియద్భుతమీ యిది! అమ్మా యింతటిసాహసము తగునటమ్మా? విధి యీవిధిపా యె! విధిమాయ.

జయదే:— క. అమ్మా! సునందనీ! రా

వమ్మా? వనతలము లేల వలచితి వమ్మా

నెమ్మోమ్ము వాడెనమ్మా

యోమ్మా! యిటు సాహసమ్మ గూడునె సతికిన్?

విజయ:— క. అక్కా! యెక్కడుపంతలఁ

జిక్కులఁ గొడపితి నీఁ కేమి సేయుదు నకటా!

యిక్కట్టికము లెక్కెక్కి నను

మక్కువ నమ్మన్నింపవమ్మ నన్నావని దయతోన్,

(అని కాళులఁ బడుచున్నాఁడు.)

సునం:— (తమ్ముని ముద్దాడుచు) తండ్రీ! నీ వేమి చేయఁగలవు? విధిమాయ మీకు నపరిహరము. ఇంతకును మీ కన్నెవరైనను లొడలు లజ్జ మొదలెల్లర బ్రతికించితి పద్దియే పదివేలు.

ప్రతా:— క. లలనా! కులభూషణ! రా,

లాంగితా! రావె, భాగ్యలక్ష్మీ! రావే,

కులభూషణ! రావే, సా

కుల పోషణ! రావె, ముద్దుగుమ్మరో! రావే.

సునందనీ! కనుగందని సుకుమార సౌందర్యం బెట్టిది గాంచిన వెన్నెలం బలె వ్యర్థంబు సేయుటకు, వనతలంబులం జేరి ముళ్లలోఁ జిక్కి నవలంచించితివే? రాజ్యపరిపాలనము సేయు చునుఁగంబున నుండక పురిత్రాణకస్వేచ్ఛ జేల కోర వలసె వచ్చెనమ్మా!

సునం:— తండ్రీ! నే నేమని పలుకుదు?

సీ. అలనాఁడు జయపాలుఁ డడవినిఁ బోయినఁ

గడుదుఃఖపడుచు మీ రడవిఁ జేరి,

పుడమి నేలు పుణ్యంబు వడిఁ బంపఁ, వచ్చి

నే వెదలుచు ఘనమున నున్న వార్త

తెలుఁగఁగఁ గోరుచు నెల్ల వేగులఁ బంప

దే శైరి శుభవార్త వారలేరు

ఇటు లుండ నొకదిన మట సువనమునఁ

గనుగొలవాలు నీ సుతునిఁ గాంచి

గీ. ఎవరొకో యంచు మదిని నూహించుచుంటి
కులముఁ దెల్పుచుఁ బెండ్లాడఁ గోరెఁ నితఁడు,
వట్టరాని దుఃఖమున మీ వ్యసనవార్త,
దెల్పఁదానేగ కాలునిఁ జెత్తుననుచు.

ఉ. పోయెను బెట్టినట్టియిలి, పోయెను, రాకొమరుండు, తానురాఁ
డాయెను, మోస మాయె, నని యాకులపాటును జెంది, దైవమా!
హాయిగ నుండువాని నిటు హా! వెతవెట్టితి వంచు నెంచి, నే
నాయతివేషము న్గొనుచు, నక్కట! కాననసీమఁ జేరితిన్.

క. చేరియరణ్యంబులు వెసఁ,
దూరుచుఁ బోడగంటి సుసుతుఁ దొలఁగెదనుగ్రుడ
గ్రూర మగువార్త వింటిని,
జేరితి నీపట్టణంబు క్షేమముఁ గంటిన్.

తండ్రీ! నీయానతి లేక రాజ్యంబు విడిచినతప్పు క్షమింప మిమువేడుచున్నాను [దండప్రణామము సేయుచున్నది.]

ప్రతా:— (కూఁతురు లేవఁదీసి యొడల దులిపి కూర్చుండఁ బెట్టుకొని ముద్దాడి) తల్లీ! సునందనీ! ఒప్పులకుప్ప! వగనీయుండుఁ దప్పకలుగునఁటే? రాజ్యభారము వహించినదానవు కావున, నట్లు ప్రచ్ఛన్న వేషంబునం బోయి రాష్ట్రపాలనంబునందలి లోపంబులం గనుపెట్టి,యాగుట్టుచైటఁబెట్టి, యంగకళింగరాష్ట్రంబుల రెండింటిని రక్షించితివి. దోషులయథాయుక్తముగ శిక్షించితివి. తమ్మునిఁ జెప్పించితివి. తలిదండ్రుల ముద్వురఁ దక్షించితివి. ఇందు మన్నింపఁ గోరుట యేమున్నది? కాని సునందనీ! వేలోకమాట. ఈసుదేవునకు నిన్నిచ్చి యాదినమునఁ బెండ్లి సేయ నిశ్చయించినారము. నీకు సమ్మతంబేకదా.
(సునందని సిగ్గుతో దిల వంచుకొని తల్లియొద్దకుఁ బోవుచున్నది.)
మంగళాంగా! ఈ సుందరి నా హృదయానందకరి నాపుత్రి నీ పుత్రుని వరించియున్నది. కంటివే?

మంగ:— ప్రతాపప్రభూ! నీ వియ్యంబు నాకు లభించుట బంగరువకుర బరిమళంబు కూర్చినవిధంబు గాదే? ఈ శుభాంగి పనివడి చేసిన యుపకారరము నే మఱతునే? ఈ పాటలాధర నాపాలిటి దైవంబు కాని లోకసామాన్య మనుకోడ లనఁ జెల్లు నెట్లు? ఈ యమ నా సంచిత సుకృతఫలము. నా దివ్యఫల పరిపాక సౌభాగ్యలక్ష్మి యిట్టిది నాకోడలై యుండుట కల్పవృక్షంబు నాయింటి ముంగిట నాటుకొనుటయే గాదె? పలుకాలవిళంబనము? ఇట్టి శుభము హెూర్తంబు మఱియొకటి దొరకదు. వైభంబ కులగురుల రప్పింపుము.

ప్రతా:— సేనకా! పెండ్లికి సర్వంబుసిద్ధంబు చేయించి మనపురోహితుండగు వామనాచార్యులను, బట్టణంబునకుండు భూసురులను, సకుటుంబ పరివారంబుగా వచ్చునటుల వేడి రమ్ము.

సేవకు:— మహాప్రభూ చిత్తము (అని వెళ్లుచున్నాఁడు.)

భటు:— ప్రతాపమహాప్రభూ! ఆ దురాత్ముఁడు మంత్రి మార్గమధ్యంబున నొకచో నీ పత్రిక వ్రాసి, ఇది రాజసన్నిధానంబునకుం గొనిపోయి దీనిని గాజ్యంబున వెల్లడిసేయునట్లు వేఁడుకొంటె నని మనవిచేయు మని నాచేతికి నిచ్చిన న్నతివే ముగఁ బ్రతిమాలెను. ఇదిగో పత్రిక ప్రభువర్య! (అని చూపుచున్నాఁడు.)

ప్రతా:— మంగళాంగరాజూత్తమా! ఈ పత్రిక యేమో చదువుదురా?

హరిశ్చంద్ర:— చిత్రము. మహాత్మ్యము! (అనుచు నిట్లు పదములు పాడును)

" ద్రుపద పురవరులార! ఓయీ - పుణ్యాత్ములార!
ధర ఘాతిగీతమునకు - దప్పించు లేదు,
దయగని ధైర్యంబు - దయ చేసికట్టి
నరుని మగుపదవిని - నరునకు జూడ లేక,
యున్నతపదవి దూ - సుఖైశ్వర్యంగోరి,
మిన్నుముట్టిన అహంకారమితివిపరులు
నీతియే బూనిన, ఆడు - సత్య నిజము;
న్యాయముం దప్పిన - నరుని ధర్మము;
తానొక్కటి తలంప - దైవంబు వేరొకటి
పూర్విక కర్మ బూను - భోగజనులార!
ఇందుల తాత్కాలిక - బుద్ధిలోనం జూడ
నెందును లేదని - యెన్న నేనిటకే!
సంపద నాపద నెల్ల - సద్గుణులార!
యందుకు నమ్ముం గని వాస్తవం మనుడి.
ఇలపైన బ్రతికి - నీ దగునట్టి
బలమిద్ది లేదని - బలుగరువించి,
తేలపోయు లేనైతి - దైవబలంబు,
భళిభళీ! విధి బలు - బలవంత మిలను
(సకలకళాప్రజ్ఞుడ - సరివారిలోన
నకళంకుండ నటంచు - నలరెడు నేను
నున్నంత పదవిలో - నుండక యుక్కట!
యున్నతిచే శాధి - పోన్నతమువి
గోనినందున గాడా - దుకుటి ఘోర
కారణంబులు నాకు - గలిగెను దుదకు;
కూరిమి గలిగిన - కూతురు గొడుకు,
భూరిగణోదారకే - భూసుత దార,
ధనధాన్యవస్తువా - ధనములు కలిమి,
తనరార నుండియు - దనవారల నాదు
మట్టుమీఱుదురాశ - మతి నాదగొలిపె;
రట్టుపాలాయెగా - రామ! నా బ్రతుకు;
రాజ్యంబు నెటులైన - రాజు జూచికొన్నను,
బూజ్యంబు నయ్యెద - భువిలోన నమము,

కన్న విచ్చినదాత - యనునది మఱచి,
కన్నులు గానక - గర్వించి మిగులఁ,
జిన్నవానిని ముద్దు - చిన్నెలవానిఁ,
జెన్నలరారెడు - చెలువులవానిఁ,
గన్నవారికిఁ గంటి - కలిమియై వెలఁగి,
యున్న వానినిఁ గటా! - యుండఁగ నీక,
జననికిఁ దప్పించి - సన్యాసఁ దెచ్చి,
ఘనతరం బగుఘోర - కాంతారసీమ,
కటికవాఁడును బోలెఁ - గంఠంబు ద్రుంపఁ,
గటకటా! యాజ్ఞ న - క్కటికము లేక
యొసఁగితి నాకన్న - నుర్వినిఁ గటిక
కసిపొమ్మనా? దీనిఁ - గన్న హేయ మయ్యో!
ఇంతట నిలువక - యింతంత గాని
వంతలఁ గుందెడు - వసుధేశ్వరునకు,
మచ్చువేదాంతము - లాడి నాఁటఁ బలికి,
తెచ్చుకోల్మిత్రములు - దెలిపి కలంచి,
సచ్చరిత్రునిఁ గటా! - సన్న్యాసిరీతి,
మెచ్చుతపంబులఁ - జలయించి, వాని
సుతకుఁ బట్టముఁ గట్టి - చూపోపు లేక,
మతకరిమతములు, మఱికొన్ని పన్ని,
దాని నేఁ గూడంగఁ - దలఁచి తలంచి,
కాని దీపని యని - కామిని నాఁడు,
కోడలిఁ జేయంగఁ - గోరితి నయ్యో,
యాఁడికలను విడ - నాడితి నయ్యో!
ఎబ్బెరికము లేక - యేలమిఁ బుత్రునకు,
నెబ్బరశాస్త్రముల్ - సెప్పితి నయ్యో!
భూమిసుతనయను - భువనమోహినినిఁ,
గామించి కాంతఁ గాఁ - గైకొమ్ము తనయ!
యని పల్కి వాని నే - నవివేకిఁ జేసి,
ఘన మగువ్యసనాగ్నిఁ - గ్రాఁగితి నయ్యో!
వనవిహారంబున - వనితలఁ గూడి,
మన మలరారంగ - మహిమోహపయుతుఁ,
వలరాజుఁ దెగ డెందు - వలపులవాని,

[illegible] దేవునిఁ గని - యతనికి నమూ
లరూపులును దన - కలఁతలు దెలిపి;
కలికి సునందని - గడు విచ్చి పంచె"
నని, బయమూలినా ? యనుఁగులతనయ
వినిపించ నపుడె నే - వీరులఁ బంపి.
యాలగుదేవునిఁ బట్టి - యావిలంఘ్య మగుచు,
నిలజాను శౌర్యరు - నెఱుఁగంగ లేని
చెఱ నుంచి "జయమాలి - చెలిమిఁ జేకొనుచు,
నటులేక జయపాలుఁ - డని నామ మొంది
మెలఁగిన మేదిని - మేలుగ నేలఁ.
గలిగింతు" నని వానిఁ - గష్టపెట్టితిని,
రాజ్యము నా దని - రాజ నే ననుచు,
పూజ్యుఁడ నే నని - పుణ్యుండ ననుచు,
హెచ్చుగు సంపద - హెచ్చితి ననుచు,
మెచ్చుచు నను నేన - మెచ్చితి; నకట!
గురుభీకరుండను మహా - క్రూరకర్ముండు,
ఉరుతర పాతకి - యుగ్రసేనుండు.
తలఁపక నా ముద్దు - తనయుఁ గావింప,
శిలబ్రముఁగాఁ బెంచిలి - వెసఁ జేయఁ బల్క,
యాసలు గల్పించి - యన రానియట్టి.
బాసలు సేసితి - బలుకరానటుగ
బిసరుహాక్షికిఁ బజే , బిడ్డకు నేను,
వ్యసనకరం బగు - వర్తనఁ దెలిపి,
మోసపుమాటమాన - మోదముఁ గలిపి,
భామరాంగిని వెల - భామఁగాఁ జేసి;
యారయుగ్రసేనుని - యాంకెలోఁ గొనుచుఁ,
జేయించితిని బేదు - నీతలు మీగులఁ,
గార్యాలు లన్నియుఁ - గడచె నీమాట
మర్యాద నూపరా - మామ నై లెచె
రామా రామ ని" మ్మని - యడుగ నేఁ గినుక,
నా ధామమును జేర్చి - యడుగులు దలఁచి,
కొడు లేరు బిరుగని - నగమునఁ ద్రోచి,
హారుసించితిని మొన్న - నక్కటా! నేను.

ఇంతఁ జేసినవారు - నేమి ఫలింపెఁ?
జింత యొక్కటి తక్క - శివశివా! నేడు?
పుత్రశోకముఁ గంటిఁ - బుణ్యంబు సెడితి
ధాత్రిని నాపేరు - దలఁచి సంతసుడనై,
కుటిలుఁడు, కష్టి బలి - క్రూరకర్ముండు,
కటికి చండము వాఁడ, - కల్మషుఁ, డమచ్చు,
నేడించి కందురు - కీడును బోలె.
బోధిమి బోయెను - బోదు ప్రాణంబు.
ఏమి సేయుదు నయో - యెవ్వరు దిక్కు!
ఏమి పాపములు నే - నెన్ని చేసితిని!
చేలరేంగి నేను చే - సినపని యేమి!
ఇల వైపవశమున - నెటు లాయె దుదకు.
ఇన్ని కష్టంబుల, కిన్ని క్రౌర్యముల,
కిన్ని పాతకముల కిన్ని రోతలకును
గారణం బేమని - కనుఁగొన వలెనె,
వారు వీరన నేల - వారునుదీని,
సంపదయె పాపకారణమయ్యె - సజ్జనులార!
ఇందుల కారణం - బిది యె దురాశ,
పాపకూపము గదా - పాడు దురాశ,
యోపికఁ బోకార్ప - నోపు దురాశ,
చెడుగులలోఁ జెడు - చెడుగు దురాశ,
బిడ్డలకును బుట్టి - నిల్లు దురాశ,
మిత్రుల నెడఁబాపు - మిత్తి దురాశ,
పుత్రులఁ జంపించుఁ - బుడమి దురాశ,
తల్లిదండ్రులఁ ద్రెంచుఁ - దగని దురాశ,
కల్లలు పలికించుఁ - గఠిన దురాశ,
మానవ సుఖముల - మారి దురాశ,
హీనతఁ గావించు, నిబిడ దురాశ,
న్యాయము లమ్మించు, నదిర దురాశ
కాయము లమ్మించుఁ - గదర దురాశ,
మానము నమ్మించు మహిని దురాశ,
ప్రాణము నమ్మించు - భళిర దురాశ,
శాపము నొప్పించుఁ - గదర దురాశ,

సేవకుంజెప్పింప - నేర్చుదు రాశ,
[illegible]కులకలికములు - నెల్లగొట్టుల్చు దురాశ
[illegible]కలసుఖములు నెల్ల - గాల్చు దురాశ,
దుష్కర్మఖని యగు దుష్ట దురాశ,
దుర్యోధనుని కులమ్ము - ధ్వంసము జేసి,
[illegible] ఆతతమానిద - యగునీదురాశ,
ఆతతాయిగఁ జేసె - నానహుషేంద్రుఁ,
పాతక పాథోధి - పాదు దురాశ,
సీతాసుఁ జేసెఁ బో - వీరు రావణుని,
గలుపాళ్ళ పాల మీ - కటికి దురాశ;
బలశాలి బలిని బో - ల్పాధలఁ బెట్టె,
కులకుఠారం బగు - కుటిల దురాశ,
తలవంపుఁ దెచ్చు నెం - తటివాని కైన,
వినరయ్య జనులార - విడుఁడి దురాశ,
అనుభవసిద్ధాంత - మైనదురాశ,
వినిపించితిని మీకు - విడుఁడి దురాశ.
మనుఁడి మాన్యము గాను - మాని దురాశ,
తలలు మార్పించును - దగదు దురాశ,
వలదు మీ కెన్నఁడు - వలదు దురాశ.

" సురుటి "

మనం:— తండ్రీ! పాపము! నీనిపరితాపమ్ముం గన్న జాలి యగుచున్నది, చేసిన దోసమ్ములకు మోసమ్ములకును బశ్చాత్తాపమ్ము నొందుచున్న వాఁడు. వీని బ్రాణంబుఁ దీసిన మన కేమి లాభంబు లభించెడిని; మన దేశమ్మునుండి వెడల నడచినం జాలదే? మంత్రియొక్క చిన్నచిన్న పంచాలకింప నవధరింపుము. వీని నాయంగ్రి నేనునొద్దికిం గొనిపోయి, వాని బతికియుం జేరి వానికి వీనిం దాపి, యాభంగరయం దెలిపి వదలింప నాం దిమ్ము. ఈ ద్రోహి తన పాపఫలంబుం దాన యనుభవించుంగాక.

ప్రతా:— తల్లీ! ఎంతటిదయావతివే నీవు! నీ కోరిక నీయిచ్ఛయె జరుగుంగాక.

[ప్ర. సేవకుఁడు.]

సేవ:— మహాప్రభూ! వివాహాంబునకు సర్వంబును సన్నాహంబయ్యె. ఆచార్యులాదిగాఁ గలభూసురులు విచ్చేసి దేవరరాకకై కాచియున్నవారు. తమ కీయుదంతంబుం దెల్పుమన్న నేనిట వచ్చితి.

ప్రతా:— అటులయినఁ బ్రియమిత్రమా! మంగళాంగా, మము వేవేగ శుభమహూర్తంబుం జరిపింతము. విచ్చేయుఁడు. (అందఱును వెడలుచున్నారు.)

అగు ఐదం[illegible]

(APPENDIX – అనుబంధము.)

అ ను బ ం ధ ము 1.

రాగము — తాళము.

నటి:— భాసురంబులు మధువాసరంబులు జలుమాపురంబులు సిరులమీసరంబులు కాదు ||పల్లవి||

విషమశరాగ్నిచె విరహానిశాఘము కుసుమరసంబులఁ గూడెను వర్షము ||౧||

సతతహాసనవద్మ సంపదశరదాయె విరహిణికంపము వింతశిశిరమాయె ||౨||

మరునేళి క్రమభిందు మహిమహిమమాయె తరుణులయలకల తటులన్ని వెనుకాయె ||3||

అ ను బ ం ధ ము 2.

రాగము — తాళము.

ప్రతాప:— ఏమాయెనో బాలుఁడు కానరాడు ఏమాయెనో వాఁడు బామారుణిబలు వ్యామోహ
మున, భూమిపైదిగబడె నేమిసేయుదు నేడు ||పల్లవి||

నందనందనుపయను బొందిననందనుఁడు వాఁడు అందునిందు నానందము నందిదు నందనుఁడవి
యానందమునొంచితి. ||౧||

ఘోరాటవులకు వేటలకు బోరాదనైదునీతి మీరియారీతి ఘోరవ్యసనవారధిలోనే, దూరి
తిరిగెరి ||౨||

కన్న కైవములను, గనుగొని కన్నవాకొడుకుని సన్నుతరూపుని చిన్నినాయన్నను కన్నుల
పండువుగానక కానలో ||3||

అ ను బ ం ధ ము 3.

రాగము — తాళము.

ఆర్యదేవి:— భూపతినన్నెడబాయ నోపకమనము పొదుముభోయినతాపముఘనము ||పల్లవి||

అడవిలోనీవిటులడలుచునుండ ఋడవివనేసటబడుసుఖమేమి ||౧||

పతిసుఖమేలుకాద సతికిసుఖముయు పతిదుఃఖములు సూవెపతిదుఃఖములు ||౨||

సతికిదైవము పతిసహాయముగాదె సతికిబతిసేవసంపదగాదే ||3||

అ ను బ ం ధ ము 4.

రాగము — తాళము

సునందని:— జనకాపోవగజాల జనయింత్రినినివదలి ||పల్లవి||

కనిపెంచికనికరమునననవరతము ననుజాచిన జననీజనకుల మిముల మనసొప్పదు నేవదల ||౧||

ఘనవ్యసనమునఁగాచు పనసీమల వనరెడు నా జననీజనకుల మనసొప్పదు నేవదల ||౨||

కులవర్ధముని కొమరుని నలసద్గుణచారిత్రుని నిలగానకచింతిలువా తలిదండ్రుల నేవదల ||3||

అ ను బం ధ ము 5.

రాగము—తాళము

ప్రతాప:— వలదమ్మనంతనివన నీకులుబీకఘునవిూయావదగలిగెనుమనవ ॥పల్లవి॥

తల్లీవ్యసనములెల్లడునీకిటు తొల్లిటిఫలమెల్లనొల్లక తీరదు ॥౧॥

జననీజనకుల ఘనవ్యసనమ్ములం తనయానీకేలతగదమ్మ తల్లీ ॥౨॥

భూపాలుడులేని భువిగలిశ్రేపణ పాపంబులుహెచ్చి పాతకివాడు ॥౩॥

అ ను బం ధ ము 6.

రాగము—తాళము.

జయదేవి:— ననుగన్నతల్లివినవే జనకునియానగొనవే అవుబావ్యమెల్లను నమభవించవలెను ॥పల్లవి॥

రాజబింబాననరాజ్యము నేలుమ రాజ్యము జనులచె పూజ్యురాలవుగమ్ము ॥౧॥

మందభాగ్యలేల కందురునందనీ బంధురవివాహ నందముతుదమున ॥౨॥

నందవిభునురాణి నందనిధర్మము పొందుగవరునిలకా బొందవరించెనగును. ॥౩॥

పతియిష్టదైవమనుచు పతికన్న దైవము క్షితిలోనలేదని సతియె చదివినమ్మ ॥౪॥

పతినామస్మరణ లతికిదైవస్మరణ పతినామమంత్రము సతిసద్గతికిహితము ॥౫॥

మానినివినవమ్మ మాననిమహిమల మానిత వ్రతమమ్మ పూనిసపతిపూజలు ॥౬॥

పతిదుష్టుడైనగాని పతికష్టియైనగాని పతిరొట్టిరూపిగాని సతికిదైవంబువాడే

అ ను బం ధ ము 7.

రాగము - తాళము,

సునందని:—క్షోణీనేలిన క్షీణించునెనా మాననివ్యసనము మనమునకుండ ॥ పల్లవి ॥

జననీజనకులువనములనుండ ఘనమునిధర వేషముని నే నేలుదు

కడువృద్ధులుబలు బడలుచునడలుదు నిడుములగుడెందుచు నడవులనుండ

అంతము లేని వంతలజెంతలు మంతనముననెటు సంతసమగునిక ॥

అ ను బం ధ ము 8.

రాగము - తాళము.

కుచే:—చిన్నదర మెఱయాయన్నువమిన్నను చిన్నెలంగలయావన్నెలకన్నెను ॥ పల్లవి ॥

రాజబింబముబింబరాజమునగువారి రాజితముఖశీవి రంజిల్లు కెంమోవి ॥ ౧ ॥

మదమృగమనుమృగపుదమునునిరసింరు మదనలికనుకీవిమంజులతనుతావి ॥ ౨ ॥

గంధనాగమువాగగంధమునగువార మందయానముతీరుసుందరినూగారు ॥ ౩ ॥

అ ను బం ధ ము 9.

మోహానరాగము - ఆదితాళము.

ఎఱుకలు:—కడనీవప్పిలిమి జడియుకుడిమీరు తడయుదాముయూవ కడమవారుగూడ ॥ పల్లవి ॥

దోసకారివాని మోసగించిమనము మూసికాసియున్న కాసుదోసితివి ॥ ౧ ॥

వడ్డికొడ్డిగట్టి సెడ్డలన్ని జేసి దుష్టుగూర్చువాని గిట్టుగదగనె ॥ ౨ ॥
కుడువఁగట్టకుండి కడుపుఁగట్టువాని గొడ్డలి మొదలన్ని పడలిన్ని మెమేము ॥ ౩ ॥
పుడమిలోపల దుడుకువాఁడెవ్వాఁడో గుణకువానిధనము గుడుచువాఁడెవ్వాఁడో ॥ ౪
పుట్టినప్పుడెవ్వఁడు కట్టుకొనిరాఁడు గిట్టువేళ వెంటఁ బెట్టుకొనిపోఁడు ॥ ౫ ॥

అనుబంధము 10.

రాగము—తాళము

బాలుడు:—అయ్యలార రేమి అన్యోన్యచేసితి నయ్యా నేమీకు చయ్యన నాతలగొయ్య వచ్చె నచ్చి
అన్యోన్యత దయయుడీ ॥పల్లవి॥
అయ్యాకడు ధర్మము రాఁడు వేగమా అయ్యను జూపుడీ జెయ్యారు వరకాలు
అయ్యనడిగి నే నియ్యనేతక యుడీ ॥౧॥
పిల్లవానిని నేను చల్లని నామ తల్లిని చూపుడి తల్లికి జెప్పి నేనొల్లగ మీకును చల్ల ॥౨॥
జేయుదును మిక్కుటమయిన మక్కువగల అక్కయ్యను చూపుడీ తెక్కుతీమీకును
రొక్కములిచ్చెద నిక్కము నమ్ముడీ ॥౩॥

అనుబంధము 11

రాగము—తాళము,

ఉగ్ర:—తాళజాలఁ జాలమేలా నోలబాలా యేలువేళ ॥పల్లవి॥
జయ:—చాలుచార మేలత్వరియము తాళమింతలో గాలమున్నది ॥౧॥
ఉగ్ర:—గురుతరమగు మరుని ఘోర శరధారలు గురియునాపై ॥౨॥
జయ:—ధీరవరకడు, శూరుడవు నీవు ధీరులోలుటె, తీరుగాదుర ॥౩॥
ఉగ్ర:—అరివంతల బలశాలినై నిలువనగునే వలరేనికి ॥౪॥
జయ—ఇలలో నీసరి జలశాలులు పలుకరిట్టి పలుకు లెందును ॥౫॥
[ఉ]గ్ర—వనజాననసెనరూనిన కనుగొనలను కనుగొనునను ॥ ౬ ॥

అనుబంధము 12.

రాగము—తాళము

[నం]దని:— ఇటులబోయెనో బాలుండెంతయడలునో ॥పల్లవి॥
కాననంబులో వానిఁగానమైతినె ॥౧॥
కనుగందనీ పనిగాలుఁడువాఁడు ॥౨॥
చియునగవుల చిఱుతప్రాయపువాఁడు ॥౩॥

అనుబంధము 13.

[నం]దని:— ఔరా రయెంతటి పలుకులబల్కితివి సైసైనీసరి సాహసులు లేరు ॥పల్లవి॥
అనుజన్ముడవు నీవనుచు నేనెంచితి ఘనము గనీవంచనలు తెలియనైతి ॥౧॥
ధరణినేతను నేను ధరణీపాలునికు నేను అరమరలేకను మొఱగితివి బల ॥౨॥
ఆవనీపాలులకైన యవమానమ పనావు అవివేకినీటులాడఁగదగునె నేర ॥౩॥

అనుబంధము 14.

కేదారగౌళ రాగము—రూపక తాళము.

సుదే:— [illegible] యాలేటి ॥పల్లవి॥

[illegible] గన [illegible] ॥౧॥

[illegible] ॥౨॥

[illegible] ॥౩॥

[illegible] ॥౪॥

[illegible] గను ॥౫॥

అనుబంధము 15.

రాగము— తాళము.

[illegible] యావనము – [illegible] ॥పల్లవి॥

సుదే:— కమనీయ కల్హార కలహంస కలితము విమల [illegible] సారము [illegible] ॥౧॥

[illegible] ॥౨॥

[illegible] మాలముసుల [illegible] మించుచు

[illegible]॥

అనుబంధము 16.

రాగము—తాళము.

సునందినీ:— [illegible]

[illegible] పరిసరీ ఖేలా పర సై సరిసరసి [illegible]

[illegible] బలుగిరగిర [illegible] మెరుగారు [illegible]

[illegible] సరిసరి [illegible] మరి

[illegible]

[illegible] శ్రీహరీ! [illegible] ॥౧॥

[illegible] కలకలము

[illegible] వసతలంబులకు [illegible]

మారు [illegible] గాలి [illegible]

[illegible] చాలనలసట [illegible]

[illegible] గాలి [illegible] చిలుకలు [illegible]

[illegible] ॥౨॥

అనుబంధము 17.

రాగము—తాళము.

సునందినీ:— [illegible] ॥పల్లవి॥

[illegible] వారలు లేరు [illegible]

[illegible] ॥౧॥

[illegible]

శౌరాలెఘుడు శౌరానిక్కు శౌరాసొక్కు ఎందును నేగాన దగాన గానవింతటిదూర్శనీ ||౨||
అలనీ పౌలనీ యిలపై వ్రాలిన చెలికాని పైయల పటదీర నిచెనాదువయ్యేద
విసరెడి ముదముచ మూదమంచ సుందరుఁడు డెందములో నమితానంద ము లెంద ||3||

అ ను బ ం ధ ము 18.

రాగము—తాళము.

లలనామణి రమణి ||పల్లవి||
వలపులగవి జవ్వని యులజవ్వని విలచెనివ్వని శౌరి హేలలీల లోల
శౌలా హేలా లీలా లోలా ||౧||
లోలమించులఁ దోలగించెను తెలిమించులజలు మించెడు
అంచయాన నెంచనౌన అంచ యానా నెంచనౌనా ||౨||
అయ్యారె బైయారి సయ్యాటలకీసరి మీరు సౌరు అరు తీరు
మీరు సౌరు అరు తీరు ||3||
అన్నులతలమిన్నా యిది యెన్నఁదరమన్నా దీని నున్ను మేను సన్నగౌను
నున్ను మేను సన్న గౌను ||౪||
నీలాలకజాలా గుణజాలా మృగలోల నయన దీని కెన్న జాన గాన
దీని కెన్న జాన గాన ||౫||

అ ను బ ం ధ ము 19.

రాగము—తాళము.

సన్యాసి:— ఇటులాయెనె తుదకు అకటా ఏటుఁ యెను బ్రతుకు ||పల్లవి||
కటకట కటకము పుటభేదనంబులఁ నటవులు తిరిగి నేనెటు గాన నైరి ||౧||
కన్నులెదుట నేగన్న వారి నెల్లసన్నుతుని బాదలన్నీ నడగి ||౨||
శ్రీపులమానిర్భయులను సుదేవుని కై ప్రశ్న చేసితినకటా ||3||
మీకెసుమితియని భారతిఁ దప్పెను భారిమకటనాశరీరము వలదిక ||౪||

అ ను బ ం ధ ము 20.

రాగము—తాళము.

సుదేష్ణుఁడు:— కరుణాకర శ్రీకర నరహరిశౌరి ||పల్లవి|| కరివరదాతతోకలుష
విపాదో దురితవిదూరా మొరవినరారా ||౧||
మురహర గిరిధర సురవర శ్రీధర పురహర సఖనిన్ను నెరనమ్మితిరా
అరునెలల పైనారుదినంబుల వెదకితి మీగెను శ్రీహరి ||౨||
గడువుమీరినదూవి యుడలు సూయుదలుచు బదరాన్న దొమానొక
దుఃఖయ్యము య్యెను అకటకటయెటుపోదు.

అ ను బ ం ధ ము 21.

శంకరాభరణ రాగము—ఆదితాళము.

సు జే:—సువదయానా కంపకనరా యుండురావే సుదరారవిందనయనా యిందురావే ||పల్ల||
కోపమేలనాపై బాల పాపినే నేట పిపాసకేమున్నా మోమూ జూప వేదనికి ||౧||

నీలీలానననఘోరా టలిజేగతి నేమీలెయుత్నము తారెదేహము సారసాక్షీ రోదాలిగాసక తారెదేహము॥
దీనావనా ! మూపరక్షక ! నీపాఖము నేపూజితం బలి-పూని వేడెద-గావగావరా॥

అ ను బం ధ ము 22.

రాగము—తాళము.

సునందని:— ఘరహారపకసభ మురహార నేనిక పరి పరి చింతల పాశై
తకటా దురితాలిదూరా కరుణ బ్రోవరా ॥పల్లవి॥
ఎంతటి పాపిని యెంతటి ద్రోహిని శంభునిసకురూపవంతుని నేను
నెంతటి వంతల నిడితీ చెడితీ శివతీ ॥౧॥
ఆరునెలలపై నారుదినంబుల నాకసాక్షిగా నిలు బేలకస
నేమ కోరెనుసమ్మతిగోరెను మీరెను మతిమీరెను ॥౨॥
అడవిన బోయిన కడుబాలుసినా కడుపుదెచ్చెదనని
కడుబడిజనెను గడువుగడిచెను వాడేలనో రాడాయెనుగా ॥౩॥

అ ను బం ధ ము 23.

ధన్యాసిరాగము---ఏకతాళము.

జయమాలి:— ఆనకాదునముస బాధలు పెనగొనెదినమొక ప్రళయమాయె ॥పల్లవి॥
ఏలాకాలవిళంబము నే తాళజాలను బాళితడయునికెలోకో ॥౧॥
తలచిన కార్యములన్ని తలచినటులాయె తాళనికేలా ॥౨॥
సుందరుని చూచినంతనె సంతసముగా నాకుడెందములో ॥౩॥

అ ను బం ధ ము 24.

రాగము---తాళము.

జయదేవి:— విధిమాయు బలమయరో ముద్దులతనయా ॥పల్లవి॥
అకలంకమహిమునిసకలది గ్రాజుని సుకుమార తనయుని సకలబాధలుబెట్టి ॥౧॥
లోకైకసన్నుతురాకొమరానీకు జేకూరెనెటులో రయాసుజనులపొందు ॥౨॥
చెరసాల వాసము సైచితెటునీవు యుపదార విధిమాయు నిరుగనైవ్వరితరము ॥౩॥

అ ను బం ధ ము 25.

మం గ ళ ము.

ఝంఝూటిరాగము—రూపకతాళము.

శ్రీపరా ముదా సురా హరా కరుణా భరణా
నిజభక్తభరణ చారుతరుణా లోకకారణ ॥శ్రీ॥
నీకోమల పదసారస భక్తిదానము నీ
కైవల్యపదసౌఖ్యము ప్రాకటముగను
నాకునొసంగము కరుణా జొచ్చితిశరణా నాకీ
వినుతా కరిపోష్యకృతా సూచితతా దీనహితా వెనుతా ॥శ్రీ॥

స మా ప్త ము.